Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 200 Issue No : 200 | ఆదివారం Sunday | జూలై 5, 2026 5 JULY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ

జయపుర : పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు.

- మిగతా 2లో..

## అడిషనల్ డైరెక్టర్‌గా

# ఓ మధు..?



### చిగురించిన మధు ఆశలు..

- పరిగణలోకి2016 నుంచి సీనియారిటీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఏడేళ్ల నిరీక్షణ కు ముగింపు పలుకుతూ
- ఎన్నో సవాళ్లు.. మరెన్నో అడ్డంకులు అధిగమించి..
- నిజమైన స్నేహానికి చిహ్నం గా ఆర్ ఐ ఈ కృష్ణారెడ్డి నిలిచి
- పీఆర్ వింగ్ పై పై చేయి సాధించుటలో సఫలీకృతం చెంది
- ఇంజినీరింగ్ విభాగం అగ్రస్థానంలో నిలిపేలా..
- తమ ఉనికిని చాటుకున్న ఓ మధుసూదన్..
- ఇక అడిషనల్ డైరెక్టర్ ఉత్తర్వులే ఆలస్యం..
- సోమవారం తుది ఉత్తర్వులు జారీ చేసే అవకాశం..!
- ఇంచార్జ్ సంప్రదాయం కు తెర దింపుతూ..
- రెగులర్ అడిషనల్ డైరెక్టర్ గా బాధ్యతలు..
- నైరాశ్యంలో పీఆర్ వింగ్.. » సంబరాల్లో ఇంజినీరింగ్ వింగ్..
- అంపసయ్యపై పీఆర్ వింగ్ .. » ఆశల పల్లకీలో ఇంజినీరింగ్ వింగ్..
- మధు జీవితంలో సరికొత్త అధ్యాయం..
- సమాచార శాఖలో సరికొత్త ఒరవడి సాధ్యమేనా..

(రామమోహన్ రెడ్డి)

"కృషితో నాస్తి దుర్భిక్షం, జపతో నాస్తి పాతకమ్। మౌనేన కలహో నాస్తి, నాస్తి జాగరతో భయమ్ ॥"

ఈ సూక్తి యొక్క ముఖ్య ఉద్దేశం: మనిషి తన జీవితంలో ఎదురయ్యే సమస్యలను, పేదరికాన్ని అధిగమించడానికి కఠోర శ్రమయే మార్గం అని తెలియజేయడం.ఇక్కడ ఎందుకిలా చెప్పాల్సి వస్తుందయ్యా అంటే ఏడేళ్ళ నిరీక్షణ, ఎన్నో పోరాటాలు మరెన్నో చిక్కులు,ఆ చిక్కులతో సమస్యలు, ఆ సమస్యలతో సతమతమవవడం చివరికి న్యాయస్థానం మెట్లెక్కడం ఆ తరువాత అనేక సంవత్సరాలు అడ్డంకులు ఆపై అలుపెరగని పోరాటం ఆ పోరాటం లో ఆరాట పడి ఆవేదనను గురికావడం ఇలా అనితర సాధ్యం అనుకున్న దానిని సునితర సాధ్యం చేసుకుని ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతికి పట్టాలి అన్న సూక్తి కి నిదర్శనం గా నిలిచాడు సమాచార శాఖ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఓ మధుసూదన.

2 లో

సమాచార శాఖలో నిత్యం ప్రజా బాహుళ్యం లో కనిపించి ప్రజలతో ప్రింట్ మీడియాతో నేరుగా సత్సంబంధాలు కలిగి ఉండే శాఖనే మెజార్టీ జర్నలిస్టులు పీఆర్ వింగ్ ఒకటే సమాచార శాఖ అని భావిస్తున్న తరుణంలో ఇంజినీరింగ్ అనేది కూడా కీలకమైనదేనని దానికి ప్రాధాన్యత కూడా ఎంతో ఉంది ప్రాచుర్యం పొందడం లో కాస్త వెనుక బడ్డ నేటి ప్రభుత్వ ఉత్తర్వులతో ఈ ఇంజినీరింగ్ కి సముచిత స్థానం కల్పించిందనే భావనలో ఇంజినీరింగ్ విభాగం వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కారణం పైన చెప్పిన సూక్తి లో మాదిరిగా సమాచార శాఖ లో పీఆర్ వింగ్ వారు పరిపాలన యంత్రాంగాన్ని



## ఇరాన్ నేతల హత్యకు కుట్ర అన్న
## కథనం అవాస్తవం

- ఇజ్రాయెల్ ఖండన

ఇజ్రాయెల్ : శాంతి చర్చల్లో పాల్గొన్న ఇరాన్ కీలక ప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యం హత్యాయత్నానికి ప్రణాళిక రూపొందించిందంటూ అమెరికా మీడియా ప్రచురించిన

- మిగతా 2లో..

## రౌడీలు రాజకీయాల్లోకి వచ్చే
# వివేకా హత్య

- ప్రజలు అమరావతి అంటే.. గొడ్డలి పార్టీ మావిగన్ అంటోంది
- గత పాలకులు కుప్పంపై కక్షగట్టి... సినిమా సెట్టింగులతో డ్రామాలు ఆడారు
- 'సీమలో ఫ్యాక్షన్ యుగం ముగిసింది... ఇప్పుడు అభివృద్ధే అజెండా
- బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం: స్వర్ణ కుప్పం లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కుప్పంలో రూ.118 కోట్లతో నిర్మించనున్న ఆధునిక ఆర్టీసీ బస్ స్టేషన్, డిపోకు శంకుస్థాపన చేసిన అనంతరం... అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. అభివృద్ధి అంశాలతో పాటు గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వివేకానందరెడ్డి హత్య నుంచి కోడికత్తి ఘటన, డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, అమరావతి రాజధాని, కుప్పం అభివృద్ధి వరకు గత ప్రభుత్వంలో జరిగిన విధానాలను ముఖ్యమంత్రి ఎండగట్టారు.

2 పేజీలో..

**ఉద్యోగాల కోసం కుప్పమే రావాలి :** ఎన్టీఆర్ హయాంలో కుప్పంలో బస్ స్టేషన్‌కు శంకుస్థాపన జరిగిందని, ఇప్పుడు అత్యాధునిక మోడల్ బస్ స్టేషన్, డిపో నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని చంద్రబాబు తెలిపారు. డిపోలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. కుప్పాన్ని స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దే దిశగా పరిశ్రమలు తీసుకొస్తున్నామని, ఉద్యోగాల కోసం కుప్పం ప్రజలు బయటకు వెళ్లాల్సిన

## అమెరికా 250
# స్వాతంత్ర్య దినోత్సవం



### అబ్రహం లింకన్‌తోపాటు పలువురికి ట్రంప్ నివాళి

సౌత్ డకోటా : అమెరికా 250వ వార్షికోత్సవానికి (జూలై 4) ఒక రోజు ముందు శుక్రవారం (స్థానిక కాలమానం ప్రకారం) మౌంట్ రష్మోర్‌లోని బ్లాక్ హిల్స్‌పై చెక్కబడిన అమెరికన్ దిగ్గజాలకు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ నివాళులర్పించారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన దేశ పితామహుడైన జార్జ్ వాషింగ్టన్‌కు, స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన థామస్ జెఫర్సన్‌కు, మన ఐక్యతకు రక్షకుడైన అబ్రహం లింకన్‌కు, అమెరికాను ప్రపంచ అగ్రరాజ్యంగా నిర్మించిన థియోడర్ రూజ్‌వెల్ట్‌కు మేము సెల్యూట్ చేస్తున్నాము అని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. అలాగే అలాంటి మహనీయుల నాయకత్వం ఒక గొప్ప ప్రమాణాన్ని నెలకొల్పిందని, అది అమెరికన్ వ్యక్తిత్వాన్ని ఇప్పటికీ నడిపిస్తోందని ట్రంప్ చెప్పారు.

- మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా
# భారీ వర్షాలు

### పలు రాష్ట్రాలకు హెచ్చరికలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :బలమైన అల్పపీడనం ప్రభావంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. 7-20 సెం.మీ నుండి ప్రారంభమై అక్కడక్కడ 20 సెం.మీ పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ తరహా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

2 పేజీలో..

## వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక
# నిర్ణయం..

### ఇక ఆఫీసుల చుట్టూ తిరగనక్కర్లేదు!

- వారసత్వ భూములకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు
- రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లు
- మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు చెక్
- రూ.10 లక్షల లోపు విలువైన భూమికి స్టాంప్ డ్యూటీ కేవలం రూ.100
- వీలునామా లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో ఎఫ్‌ఎంసీ తప్పనిసరి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇప్పటికే నామమాత్రపు స్టాంప్ డ్యూటీతో రిజిస్ట్రేషన్లకు అనుమతించిన సర్కార్, తాజాగా మరో కీలక ముందడుగు వేసింది. వారసత్వ ఆస్తుల పంపకాల దస్తావేజు రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే, ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ (రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్పిడి) జరిగేలా కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ నిర్ణయంతో భూ యజమానులు మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు తప్పనున్నాయి.

**పాత పద్ధతికి స్వస్తి..**

**కొత్త విధానం ఇలా**

ఇంతకుముందు, కుటుంబ పెద్ద మరణానంతరం వారసులు

2 పేజీలో..

## రాష్ట్రానికి ఆదర్శంగా నలగంపల్లి
# నెట్‌జీరో విధానం

- కుప్పం అంతటా అమలుకు సీఎం ఆదేశం
- నెట్‌జీరో విధానాన్ని అమలు చేస్తోన్న ఇళ్లను సీఎం పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం: నెట్‌జీరో విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న నలగంపల్లి గ్రామాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కుప్పం పర్యటన రెండో రోజు శనివారం నలగంపల్లిలోని నెట్ జీరో విధానాన్ని అమలు చేస్తోన్న ఇళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి.... సోలార్ రూఫ్‌టాప్ సోలార్, ఇండక్షన్ కుక్‌టాప్‌లు, వర్షపు నీటి సంరక్షణ, కిచెన్ కంపోస్టింగ్, టెర్రస్ గార్డెనింగ్ వంటి విధానాలను పరిశీలించారు.



వివరాలు 2లో..

**సర్క్యులర్ ఎకానమీని గ్రామస్థాయిలో అమలు**

నలగంపల్లి నమూనాను కేస్ స్టడీగా తీసుకుని కుప్పం వ్యాప్తంగా నెట్‌జీరో విధానాన్ని విస్తరించాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలోని ఓ ఇంటిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సోలార్ ప్యానెళ్ల సంఖ్య, విద్యుత్ ఉత్పత్తి, ఇంటి అవసరాలకు సరిపోతుందా

# అడిషనల్ డైరెక్టర్‌గా ఓ మధు..?

మొదటి పేజీ తరువాయి

నడిపిస్తూ ఉంటూ ఇంజినీరింగ్ విభాగం అందులో భాగమైన కేవలం పీఆర్ వింగ్ కె అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇంజినీరింగ్ విభాగం వారిపై సవతి తల్లి ప్రేమ చూపడం కారణంగా ఇంత కాలం తరువాత తమ విభాగం నుంచి ఒకరు ఉన్నత స్థాయి పదవికి అర్హత సాధించారనే వాదం వినిపిస్తోంది.

ఈ నేపథ్యంలో చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ గా ఉన్నా ఓ మధుసూదన సర్వీస్ ను సీనియారిటీ ప్రాతిపదికన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు ఆధారంగా నవంబర్ పదకొండవ తేదీ 2017 నుంచి ఉద్యోగ క్రమ బద్ధీకరణ (ప్రొబేషన్) చేస్తూ 2016 సీనియారిటీ ని రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఆదేశాలతో గత కొన్ని సంవత్సరాలుగా ఇంచార్జ్ కే పరిమితమయిన అడిషనల్ డైరెక్టర్ పోస్ట్ శాశ్విత అంటే రెగులర్ అడిషనల్ డైరెక్టర్ గా నియామకం చేసేందుకు సమాచార శాఖ ఉన్నతాధికారులు చిక్కుముడి వీడి నట్లయింది.ఇప్పటి వరకు సమాచార శాఖలో చక్రం తిప్పిన పీఆర్ వింగ్ వారికి ఈ ఉత్తర్వులు చేదు అనుభవం ఎదురైందని చెప్పక తప్పడం లేదు.ఉమ్మడి రాష్ట్రంలో పీఆర్ వింగ్ వారేదే ఆధిపత్యం నడిచిందనేది సమాచార శాఖ లో ఉన్న రెండు విభాగాల్లో ఉన్న రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ సమాచార శాఖ డైరెక్టర్ గా ఇంజినీరింగ్ విభాగం నుంచి కిషోర్ బాబు కుర్చీ ఎక్కగా నవ్యాంధ్రప్రదేశ్ లో కూడా 2026 సంవత్సరం లో ఇంజినీరింగ్ విభాగం నుండి అడిషనల్ డైరెక్టర్ కుర్చీ సొంతం చేసుకోవడానికి సిద్ధం అయ్యారని చెప్పాలి.

"స్నేహమే నా జీవితం.. స్నేహమేరా శాశ్వతం
స్నేహమేరా నాకున్నదీ... స్నేహమేరా పెన్నిదీ..
స్నేహమే..హెుయ్ స్నేహమే నా జీవితం..
స్నేహమేరా శాశ్వతం..."

అనే ఈ సూక్తికి అక్షర సత్యాలుగా నిలిచాయి ఇంజినీరింగ్ విభాగం లో సీనియర్లు గా ఉన్న ఓ మధుసూదన,కృష్ణారెడ్డి ల స్నేహం.ఎందుకిలా గొప్పగా వర్ణన చేయాల్సి వచ్చిందంటే పీఆర్ వింగ్ లో దాదాపు మొత్తం సిబ్బంది పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు దాదాపు 400వందల మంది వరకు ఉన్నా పీఆర్ వింగ్ లో 800 వందల మంది ఉన్నా ఇప్పుడు ఉన్న సంఖ్యా బలం ప్రకారం ఇంజినీరింగ్ విభాగం తక్కువ సంఖ్య కలిగి ఉన్నా ఇంజినీరింగ్ విభాగం నుంచి కేవలం చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ గా ఉన్న ఓ మధుసూదనకు వెన్ను దన్నుగా నించింది మెజార్టీ శాతం రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి మాత్రమే నన్న చర్చ జరుగుతోంది. మధు కృష్ణారెడ్డి లు సీనియర్ లు ఉన్నా ఇద్దరు కూడా మంచి స్నేహితులు కూడా అవ్వడంతో పీఆర్ వింగ్ పై పోరాటం చేసి తమ ఉనికిని కాపాడుకొని తాము కూడా తక్కువ కాదని చేసి చూపించారనేది ఇంజినీరింగ్ విభాగం నుండి వినిపిస్తోంది.

అయితే పీఆర్ వింగ్ లో మేధావి వర్గం ,పలుకుబడి ఉన్నా అన్ని ఉన్నా అల్లడి నోట్లో శని అన్న చందాన వారిలో వారికి ఉన్న అంతర్గత కలహాల కారణంగా రేగులర్ అడిషనల్ డైరెక్టర్ గా కాక పోయిన ఇంచార్జ్ అడిషనల్ డైరెక్టర్ గా ఖచ్చితంగా వారే ఉండాల్సింది పోయి ఇంజినీరింగ్ విభాగంకు బంగారు పళ్లెం లో పెట్టి ఇచ్చారనే వాదన లేకపోలేదు. ఇందుకు గల కారణాలు లేక పోలేదు.సీనియారిటీ ప్రాతిపదికన అప్పటికే జాయింట్ డైరెక్టర్లర్ గా ఉన్నా పి కిరణ్ కుమార్ ను కాదని నాటి కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి పరిపాలన అనుభవం,కార్య దక్షత లేని జోన్ 2 ఆర్జేడీ గా ఉన్న స్వర్ణలత ను అడిషనల్ డైరెక్టర్ గా ప్రకటన ల విభాగం జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు అప్పగించారు.అప్పగించిన తరువాత అయ్యో ఎంత తప్పు జరిగిపోయిందని అనుకోని లెంపకాయ వేసుకోబోగా చీర కొంగులో కొన్ని నోట్ల కట్టలు అందించబోగా తుమ్మా తూ తూ అన్నాడనే విమర్శలు నాటి నుంచి వినిపిస్తున్నాయి. ఇలా స్వర్ణలత జీవితాన్ని స్వర్ణమయం చేసుకుని శాలువా కప్పుకుని పోయే సరికి పీఆర్ వింగ్ లో ఉన్న ఐక్యత లోపించి కేవలం పదవి విరమణ కు మూడు రోజుల ముందు ఇంచార్జ్ అడిషనల్ డైరెక్టర్ గా బాధ్యతలు అప్పగించారు.అయితే ఆయన తరువాత సీనియారిటీ గా ఉండి జోన్3 ఆర్జేడిగా ఉన్న తేళ్ల కస్తూరికి ప్రెస్ అకాడమీ సెక్రెటరీ, ఢిల్లీలోని ఏపీ ఐసీ ప్రత్యేక అధికారిగా నియమించి డైరెక్టర్ రేట్ పరిపాలన లో ఎలాంటి సంబంధం లేకుండా పోస్టింగ్ ఇచ్చారు. జయింట్ డైరెక్టర్ అడ్మిన్ గా జోన్ 4 ఆర్జెడీ గా ఉన్న మహబూబ్ భాషకు ఇంచార్జ్ గా నియమించారు. అదే తేళ్ల కస్తూరి జాయింట్ డైరెక్టర్ అడ్మిన్ గా అర్హత ఉన్నా ఆమెకు మొండి చేయి చూపినట్లు గా చర్చ నడుస్తోంది. రెగులర్ జెడిగా ప్రమోషన్ పొందిన వెంకటేస్వర ప్రసాద్ ఓడి మీద జోన్ 4 అరేజెడి గా వెళ్లడం జరిగింది.ఇలా పీఆర్ వింగ్ లో వ్యక్తుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలతో ఇన్ని సంవత్సరాలు కోర్టు ఆర్డర్ ఉన్నా రెగులర్ అడిషనల్ డైరెక్టర్ అవకాశం ఉన్నా ఇంజినీరింగ్ విభాగం వారిని ఆ కుర్చీ లో కూర్చో నివ్వకుండా చేసిన ప్రయత్నాలు నేటితో అన్ని ముగిసినట్లే అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎట్టకేలకు ఒక ఉద్యోగి తన ఉద్యోగ ప్రస్థానం లో తాను అడిరోహించాలని అనుకున్న స్థానంలో ఓ మధుసూదన కూర్చోవడానికి పరిపాలన పరమైన ,శాఖాపరమైన అడ్డంకులు పూర్తిగా తొలగించుకుని కార్య సాధకుడికి గా కొత్త రథసారథి గా అడిషనల్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడమే తరువాయి గా నిలవడం పట్ల ఇంజినీరింగ్ విభాగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రానికి ఆదర్శంగా నలగంపల్లి నెట్‌జీరో విధానం

అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. సోలార్ విద్యుత్‌తో ఇండక్షన్ స్టవ్‌లను ఉపయోగిస్తూ నెలకు సుమారు రూ.400 వరకు ఆదా చేస్తున్నామని లబ్ధిదారులు వివరించారు. వర్షపు నీటి సంరక్షణ, కిచెన్ కంపోస్ట్ ద్వారా వ్యర్థాల నిర్వహణ, కిచెన్ గార్డెన్, టెర్రస్ గార్డెన్ నిర్వహణను కూడా సీఎం పరిశీలించారు. నెట్‌జీరో విధానంలో భాగంగా ఈవీ వాహనాల వినియోగాన్ని కూడా చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. సర్క్యులర్ ఎకానమీని గ్రామస్థాయిలో అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నలగంపల్లి అనుసరిస్తున్న విధానం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

**ఇండక్షన్‌తో భద్రత**

ఇండక్షన్ స్టవ్‌లతో ప్రస్తుతం అన్ని రకాల వంటలు చేసుకునే సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గ్యాస్ లీకేజీ ప్రమాదాలు తగ్గడంతో పాటు భద్రత పెరుగుతుందని గ్రామస్థులు సీఎంకు వివరించారు. కుప్పంలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ విస్తరణ ద్వారా 7,489 మంది ఎస్సీ, ఎస్టీలు, 39,215 మంది బీసీలు, 7,381 మంది ఓసీ కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపడుతున్నట్లు సీఎంకు అధికారులు వివరించారు. ఈ విధానాన్ని కుప్పం అంతటా విస్తరించి ప్రజల విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## అమెరికా 250 స్వాతంత్ర్య దినోత్సవం



ఇటువంటి వ్యక్తులు కేవలం అమెరికాలో మాత్రమే ఉండగలరు అని ఆయన కొనియాడారు. వారు చేసిన పనుల వల్ల మాత్రమే కాదు, మనం ఎవరన్న విషయాన్ని మనకు ఎప్పటికీ గుర్తుచేయడానికి వారి ముఖాలు ఈ కొండరాళ్లపై చెక్కబడి ఉన్నాయి. ఈ వీరులు అమెరికన్ వ్యక్తిత్వంలోని కాలాతీతమైన, చిరస్థాయిగా శాశ్వతమైన లక్షణాలకు నిదర్శనంగా నిలుస్తారు. మానవ చరిత్రలో మరే ఇతర సమాజం సాధించని దానికంటే ఎక్కువ ప్రగతిని ఈ 250 ఏళ్లలో సాధించిన ఒక గణతంత్ర రాజ్యానికి వీరిని రూపకర్తలుగా ట్రంప్ అభివర్ణించారు. వీరే స్వేచ్ఛను ప్రకటించారు, స్వేచ్ఛను సాధించారు, స్వేచ్ఛను కాపాడారు, స్వేచ్ఛకు భరోసా కల్పించారు అని ఆయన అన్నారు.

## ఇరాన్ నేతల హత్యకు కుట్ర అన్న కథనం అవాస్తవం

కథనాన్ని ఇజ్రాయెల్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఆ కథనంలో ఎలాంటి వాస్తవం లేదని, అది పూర్తిగా నిరాధారమని ప్రధాని బెంజామిన్ నెతన్యాహు కార్యాలయం స్పష్టం చేసింది.

అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం ... ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ గాలిబాఫ్‌లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యం ప్రణాళిక రూపొందించిందని పేర్కొంది. ఈ విషయం ముందుగానే గుర్తించిన అమెరికా ప్రభుత్వం ఇరాన్‌కు సమాచారం అందించినట్లు కూడా ఆ కథనం వెల్లడించింది. అయితే ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ పూర్తిగా తోసిపుచ్చింది. "ఇరాన్ చర్చల ప్రతినిధులను లక్ష్యంగా చేసుకున్నట్లు న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన తాజా కథనం పూర్తిగా కల్పితం. అందులో వాస్తవాలకు ఏమాత్రం తావు లేదు" అని ఇజ్రాయెల్ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఏప్రిల్‌లో ప్రారంభమైన శాంతి చర్చల సమయంలో ఇరాన్ ప్రతినిధులపై దాడి జరిగితే చర్చలు పూర్తిగా విఫలమయ్యే ప్రమాదం ఉందని అమెరికా భావించినట్లు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల బహిరంగంగా విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈ కథనం వెలుగులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో దీనిపై ఇజ్రాయెల్ అధికారికంగా స్పందించింది.



# యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25-26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసరమైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని రిఫైనరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూలంగా ఉపయోగించాం. అందుకే భారత్ ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించిందని చెప్పారు. ఇర పచ్‌పద్రా రిఫైనరీతో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా మరింత బలోపేతమవుతోందని ప్రధాని తెలిపారు. ఈ సమగ్ర రిఫైనరీకి ఏడాదికి 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

## వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..

తమ పేర్ల మీదకు భూమిని మార్చుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారు. ముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్ఎంసీ) కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత రెవెన్యూ అధికారులను ఆశ్రయించి మ్యుటేషన్ చేయించుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ ఆలస్యం కావడంతో పాటు, రైతులకు శ్రమ, ఖర్చుతో కూడుకున్నదిగా ఉండేది. తాజా విధానం ప్రకారం, కుటుంబ సభ్యులు తమ మధ్య ఆస్తులను పంచుకుంటూ రాసుకున్న పంపకాల దస్తావేజును సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన వెంటనే, ఆ సమాచారం ఆన్‌లైన్‌లో రెవెన్యూ శాఖకు చేరుతుంది. దీని ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లను నమోదు చేసే 'ఆటో-మ్యుటేషన్' ప్రక్రియ పూర్తవుతుంది. దీంతో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఏకకాలంలో జరిగిపోతాయి.

**వీలునామా లేకపోతే ఎఫ్ఎంసీ తప్పనిసరి :** అయితే, ఈ ప్రక్రియలో ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. కుటుంబ పెద్ద (తాత, తండ్రి లేదా తల్లి) ఎలాంటి వీలునామా రాయకుండా మరణిస్తే, వారసులు ఆస్తి పంపకాల దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసే సమయంలో తప్పనిసరిగా ఎఫ్ఎంసీ సమర్పించాల్సి ఉంటుంది. వీలునామా ఉంటే ఈ నిబంధన వర్తించదు.




**రైతులకు భారీ ఊరట :** గతంలో ఏపీ ప్రభుత్వం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రూ. 10 లక్షల లోపు విలువైన వ్యవసాయ భూమికి కేవలం రూ. 100 స్టాంప్ డ్యూటీగా, రూ. 10 లక్షలు దాటితే రూ. 1,000గా నిర్ణయించింది. ఇప్పుడు రిజిస్ట్రేషన్‌ను మ్యుటేషన్‌తో అనుసంధానించడం వల్ల రైతులకు పూర్తిస్థాయిలో హక్కులు వేగంగా లభిస్తాయి. పట్టాదారు పాస్‌పుస్తకాలు సకాలంలో చేతికి అందడంతో పాటు ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు పొందడం కూడా సులభతరం అవుతుంది. ఈ సమీకృత విధానం పరిపాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు, రైతులకు భరోసా కల్పిస్తుందని అధికారులు చెబుతున్నారు.

## దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

**భారీ నుంచి అతి భారీ వర్షాలు..** తీర కర్నాటక, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, తెలంగాణ, విదర్భలలో అక్కడక్కడ ఈ వర్షాలు కురుస్తాయని అంచనా వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్, నికోబార్ దీవులు, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, కోస్తా ఆంధ్రప్రదేశ్, గంగా పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, అంతర్గత కర్నాటక, కేరళ, మాహె, మరాఠ్వాడా, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తమిళనాడు-పుదుచ్చేరి, కరైకల్, ఉత్తరాఖండ్, పశ్చిమ రాజస్థాన్‌లలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని తెలిపింది.

**బలమైన ఉపరితల గాలులు..** కర్నాటక, లక్షద్వీప్, రాయలసీమలలో అక్కడక్కడ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అనవసర ప్రయాణాల నివారించాలని, నదులు, వాగుల సమీపంలో నివసించే వారు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## రౌడీలు రాజకీయాల్లోకి వచ్చే వివేకా హత్య

అవసరం లేకుండా... ఇతర ప్రాంతాల వారు కుప్పానికి వచ్చే పరిస్థితి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఒక్క రోజులోనే రూ.9,322 కోట్ల పెట్టుబడులతో 30 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఎంఓయూలు జరిగాయని, వాటి ద్వారా సుమారు 80 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని వివరించారు. అడిడాస్ ఫుట్‌వేర్ సంస్థ కోసం అనేక రాష్ట్రాలు పోటీ పడినా అది కుప్పాన్నే ఎంచుకుందని చెప్పారు. టూ సీటర్ ట్రైనీ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ పరిశ్రమతో పాటు డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్, పౌల్ట్రీ పరిశ్రమలు కూడా కుప్పానికి వచ్చాయని వెల్లడించారు

**కుప్పంలోనూ బంగారు గనులు :**

కర్నూలు జిల్లా జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్స్ ప్రారంభించినట్లే కుప్పంలోనూ బంగారు గనులు ఉన్నాయని చెబుతున్నారని, సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని అందుబాటులోకి తీసుకొచ్చి స్వర్ణ కుప్పానికి నాంది పలుకుతామని ప్రకటించారు. మైక్రో ఇరిగేషన్‌లో కుప్పం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్న సీఎం... రాష్ట్రానికి అది శ్రీరామరక్షగా మారిందన్నారు. హంద్రీ-నీవా కాలువ ద్వారా కుప్పానికి నీరు తీసుకొచ్చి 110 చెరువులు నింపామని చెప్పారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉద్యాన పంటలను ప్రోత్సహించి రాయలసీమను అభివృద్ధి చేస్తామని, వచ్చే నెలలో మదనపల్లెలో దానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. కుప్పంలో రోజుకు 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా డెయిరీ రంగాన్ని విస్తరిస్తామని, వాణిజ్య పంటలకు పెద్దపీట వేస్తామని చెప్పారు.

**కాలుష్య రహిత కుప్పం నిర్మిద్దాం :** ఎస్సీ, ఎస్టీలకు సోలార్ రూఫ్‌టాప్ ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, బీసీలు, ఓసీల ఇళ్లపైనా రూ.552 కోట్లతో సోలార్ విద్యుత్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. నెట్ జీరో విధానంలో భాగంగా ఇంటి మిద్దెలపైనే కూరగాయలు పండించే విధానాన్ని ప్రోత్సహించాలని, ఈ-సైకిళ్ల వినియోగం పెంచి కాలుష్యరహిత కుప్పాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించి సౌర విద్యుత్ ఆధారిత జీవన విధానం వైపు వెళ్లాలని సూచించారు. కుప్పంలోని బ్లూ గ్రానైట్‌కు ప్రపంచ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, అందుకే హెరిటేజ్ గ్రానైట్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గమంతా మొబైల్ కనెక్టివిటీ కల్పిస్తామని, తిరుమల తర్వాత అత్యధిక గ్రీన్ కవర్ ఉన్న ప్రాంతం కుప్పమేనని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో సీటీ స్కాన్, డయాలసిస్ సదుపాయాలు విస్తరించామని, ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

**రూ.34 కోట్లతో దేవాలయాల అభివృద్ధి :** కుప్పానికి వస్తున్న పరిశ్రమల్లో మంచి ఉద్యోగాలు పొందాలంటే యువత నైపుణ్య శిక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ప్రజల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించిన చంద్రబాబు... వివాదాస్పద భూములను పరిష్కరిస్తున్నామని, శెట్టిపల్లి, వట్టిచెరుకూరు భూముల సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. టీటీడీ నిధులతో రూ.34 కోట్లతో కుప్పంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తిరుమలలో గత పాలకమండలి కల్తీ నెయ్యి వినియోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, కూటమి ప్రభుత్వం దాన్ని అరికట్టిందని పేర్కొన్నారు. కుప్పంపై గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందని, నీళ్లు తెచ్చామని సినిమా సెట్టింగులు వేసి డ్రామాలు ఆడిందని విమర్శించారు. 2019-24 మధ్య తనను కుప్పంలో పర్యటించ నీయకుండా అడ్డుకున్నారని, తనకు సహకరించిన స్థానికులను వేధించారని ఆరోపించారు.

**ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లింది :** సీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ఇప్పుడు అభివృద్ధే అజెండాగా మారిందన్నారు. ప్రజల విషయంలో తాను సౌమ్యుడినేనని, కానీ సంఘ విద్రోహ శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. మరో రెండేళ్లలో తన రాజకీయ జీవితం 50 ఏళ్లు పూర్తవుతుందని, ఇలాంటి సమయంలో కూడా రౌడీలు, మాఫియాలతో రాజకీయాలు చేయాల్సి రావడం బాధాకరమన్నారు. రౌడీలు రాజకీయాల్లోకి వచ్చినందువల్లే వివేకానందరెడ్డి హత్య జరిగిందని, కోడికత్తి డ్రామా వచ్చిందని, వాటికి తనను బాధ్యుడిని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్క్ అడిగిన డాక్టర్‌ను చనిపోయేలా చేశారని, డ్రైవర్‌ను కారు డిక్కీలో పెట్టి డోర్ డెలివరీ చేశారని వ్యాఖ్యానించారు.

**రాజధానిపై రోజుకో కొత్తమాట :**

రాజధానిపై ప్రతిరోజూ కొత్త మాటలు మాట్లాడుతున్నారని, కేంద్రం చట్టం చేసిన తర్వాత రాజధానిని మార్చడం సాధ్యం కాదన్నారు. అమరావతి రాజధానిని తాము కోరుకుంటుంటే, వాటికన్ తరహాలో 'మావిగన్' కావాలని గొడ్డలి పార్టీ మాట్లాడుతోందని విమర్శించారు. గొడ్డలి పార్టీ అని తాము చెప్పడం కాదని, వారే అంగీకరిస్తున్నారని వ్యాఖ్యానించారు. కుప్పాన్ని ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని, ఎలిఫెంట్ సఫారీ, రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్ వంటి పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సుర్బానా జురాంగ్, ఐఐటీ కాన్పూర్ సహకారంతో కుప్పం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సీఎస్సార్, పీ4 విధానాల ద్వారా పేదలను ఆదుకుంటూ కుప్పాన్ని దేశానికి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
ఆదివారం, జులై 05, 2026




ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

## రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి, కూటమి నాయకులు డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, బుల్లెట్ ధర్మారావు

### మచిలీపట్నంలో వైభవంగా జరిగిన కార్యక్రమాలు; పోటెత్తిన అభిమానులు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. వంగవీటి మోహన రంగా జయంతిని పురస్కరించుకుని శనివారం మచిలీపట్నం లోని పలు ప్రాంతాలలో రంగా జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నగరంలోని వివిధ కూడళ్లలో ఉన్న వంగవీటి రంగా విగ్రహాలకు మంత్రి కొల్లు రవీంద్ర పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.రంగా ఆశయాలే మనకు మార్గదర్శకం:మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వంగవీటి

# వంగవీటి రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మంత్రి కొల్లు రవీంద్ర

రంగా చేసిన పోరాటాలు ఎప్పటికీ స్మరణీయ మని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.తరలివచ్చిన కూటమి నాయకులు, అభిమానులు:ఈ నివాళు లర్పించిన వారిలో మంత్రి రవీంద్రతో పాటు జనసేన సీనియర్ నాయకులు, డీసీఎంఎస్ (DCMS) ఛైర్మన్ బండి రామకృష్ణ కూడా పాల్గొని రంగాకు ఘన నివాళులు అర్పించారు. రంగా చూపిన బాటలో నడవాల్సిన అవసరం నేటి సమాజానికి ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ జయంతి కార్యక్రమాల్లో తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులతో పాటు వంగవీటి రంగా అభిమా నులు, అనుచరులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రంగా స్మరణతో మచిలీపట్నంలోని పలు ప్రాంతాలు మార్మోగాయి.

# వాహన తనిఖీల్లో 110 మద్యం సీసాలు స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

మచిలీపట్నం క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం నుండి గిలకలదిండి వెళ్లే రహదారిపై శనివారం ఉదయం నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్ ఫోర్స్ (ఈ ఎస్ టి ఎఫ్) పోలీసులు అరెస్ట్ చేశారు.సుమారు 10 గంటల సమయంలో ఈ ఎస్ టి ఎఫ్ మచిలీపట్నం సీఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస స్తుండగా, రామాని అశోక్ కుమార్ అనే వ్యక్తి అక్రమంగా 110 మద్యం సీసాలను తరలిస్తుండగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న 110 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలా గే మద్యం తరలింపునకు ఉపయోగించిన AP16 DE 5981 నంబర్ గల హీరో గ్లామర్ మోటార్ సైకిల్‌ను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ తనిఖీల్లో సీఐ లక్ష్మణరావుతో పాటు హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుళ్లు అనిల్, వేణు పాల్గొన్నారు.



# ఏపీపీఎస్సీ డిపార్ట్‌మెంట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జూలై 6 నుంచి 11 వరకు జిల్లాలో పరీక్షల నిర్వహణ
- మొత్తం 3,824 మంది అభ్యర్థులు హాజరు
- జిల్లా రెవిన్యూ అధికారి పి పోతురాజు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న డిపార్ట్‌మెంట్ పరీక్షలు (మే–2026 సెషన్) విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పి పోతురాజు తెలిపారు.శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో ఏపీపీఎస్సీ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఏపీపీఎస్సీ డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జూలై 6 నుంచి జూలై 11, 2026 వరకు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఈ పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, మొత్తం 3,824 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఆన్‌లైన్ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), ఆఫ్‌లైన్ (కన్వెన్షనల్ టైప్) విధానాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఆబ్జెక్టివ్ విధానంలోని పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయని అదేవిధంగా, కన్వెన్షనల్ విధానంలోని పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అయితే పీసీ నెం.005 పరీక్ష మాత్రం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణ కోసం లైజన్ అధికారిని, చీఫ్ సూపరింటెండెంట్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అంతరాయాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ ద్వారా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా పరీక్షా కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అభ్యర్థులకు సూచనలుపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు బయోమెట్రిక్ నమోదు కోసం ఉదయం సెషన్‌కు ఉదయం 8 గంటల నుంచి 8.45 గంటల మధ్య పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ప్రత్యేక పరిస్థితుల్లో ఉదయం 9 గంటల వరకు మాత్రమే గ్రేస్ పీరియడ్ ఉంటుంది. మధ్యాహ్నం సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 2.15 గంటల మధ్య కేంద్రానికి చేరుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే గ్రేస్ పీరియడ్ ఉంటుంది. గ్రేస్ పీరియడ్ ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.అభ్యర్థులు తప్పనిసరిగా అసలైన ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్)తో పాటు హాల్ టికెట్ తీసుకురావాలని సూచించారు.మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, హ్యాండ్‌బ్యాగులు, పుస్తకాలు, నోట్స్, రైటింగ్ ప్యాడ్లు తదితర నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. రఫ్ షీట్లు, పెన్నులు పరీక్షా కేంద్రంలోనే అందజేయబడతాయని పేర్కొన్నారు.పరీక్షల సందర్భంగా మాల్ ప్రాక్టీస్ లేదా ఇతర అక్రమాలకు పాల్పడినట్లయితే ఏపీపీఎస్సీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు శంకర్రావు, దేవసహాయం, సీఐ షేక్ అబ్దుల్ నబీ, డిప్యూటీ తహసిల్దార్లు నారాయణ, భవాని, విద్యుత్ శాఖ ఏఈ వంశీ, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి ఒక 'గుదిబండ'.. కూటమిపై పేర్ని నాని నిప్పులు

అమరావతి/ప్రజాభూమి ప్రతినిధి



అమరావతి పేరుతో సాగుతున్న అంతులేని అప్పులు, దోపిడీ 5 కోట్ల ఆంధ్రులకు మోయలేని భారంగా మారాయని వైయ స్సార్సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మండి పడ్డారు. శనివారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.1. అమరావతి vs మావిగన్: అసలు అభివృద్ధి ఎక్కడ?అమరావతిని వరల్డ్ క్లాస్ రాజధాని అని చెప్పి, చివరికి ఒక చిన్న మున్సిపాలిటీగా, కేవలం ఏడు బిల్డింగుల రాజధానిగా మిగిల్చారని నాని ఎద్దేవా చేశారు. "కలియుగం పూర్తయ్యే సరికైనా అమరావతి నిర్మాణం పూర్తవుతుందా?" అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.'మావిగన్' ఏజెండా: మచిలీ పట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి 'మావిగన్' పేరుతో అభివృద్ధి చేయడమే సరైన మార్గమని వైయస్ జగన్ స్పష్టం చేశారన్నారు. ఇప్పటికే రెండు నగరాలు, పోర్టు, రైల్వే, జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉన్న ఈ ప్రాంతమే సరైన రాజధాని అని, దీనిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.నిర్మాణాల్లో అవినీతి: 30 వేల ఎకరాలను రూ.15 వేల కోట్లతో కొనుగోలు చేసే అవకాశం ఉన్నా.. చదరపు అడుగుకు రూ.20 వేలు ఖర్చు చేయడం అవినీతి కాదా అని ప్రశ్నించారు. ఆఫీసులకే రూ.50 వేల కోట్లు పెడితే, ఇక మౌలిక సదుపాయాలకు నిధులేవని నిలదీశారు.

2. సోషల్ మీడియాపై ఉక్కుపాదం.. అక్రమ కేసులురాజధాని అవినీతి కథనాలు, రైతుల కష్టాలపై సోషల్ మీడియాలో వచ్చే వీడియోలను ప్రభుత్వం అక్రమంగా తొలగిస్తోందని నాని ఆరోపించారు. "దేశ రక్షణ కారణాలను చూపుతూ మెటా (ఫేస్‌బుక్/ఇన్‌స్టాగ్రామ్) సంస్థకు నోటీసులు ఇచ్చి మరీ సాక్ష్యాలు లేకుండా వీడి యోలు డిలిట్ చేయిస్తున్నారు. సోషల్ మీడియాపై ప్రభుత్వం సాగిస్తున్న ఈ ఉక్కుపాదం ఎల్లకాలం సాగదు."రాజధానిలో రైతుల గోడు వినడానికి వెళ్లిన తమపై దాడులు చేయడమే కాకుండా, కులం పేరుతో దూషించినట్టు అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

3. జగన్ లెక్కలకు సమాధానం లేక బూతులు!అమరావతి ఎప్పటికి పూర్తవుతుంది? ఎంత అప్పు అవుతుంది? అని వైయస్ జగన్ అడిగిన ఒక్క ప్రశ్నకైనా చంద్రబాబు కానీ, మంత్రులు కానీ సమాధానం చెప్పలేకపోయారన్నారు. జగన్ చూపిన లెక్కలు తప్పైతే నిరూపించకుండా, కేవలం బూతులతో కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు.మంత్రి సత్యకుమార్ వైఖరి: ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తన శాఖను గాలికొదిలేశారని విమర్శించారు. ఆసుపత్రుల్లో మందుల బడ్జెట్ తగ్గినా, గిరిజనులు డోలీలు కట్టి రోగులను మోస్తున్నా పట్టించుకోని మంత్రి.. జగన్‌ను తిట్టడానికి మాత్రం పరిగెత్తుకొస్తారన్నారు. సత్యకుమార్ అసలు బీజేపీలో ఉన్నారా లేక టీడీపీలో కలిసిపోయారా అని ప్రశ్నించారు.

4. కాపులను బకరాలను చేస్తున్న పవన్ కళ్యాణ్‌కూటమి ప్రభుత్వం మీద కాపు సామాజికవర్గానికి పూర్తిగా విసుగెత్తిపోయిందని పేర్ని నాని పేర్కొన్నారు. జనసేన బలహీనపడి కాపులంతా పక్కకు వెళ్తుంటే.. మళ్లీ వారిని జనసేన దగ్గరకు చేర్చడానికి 'ప్రశ్న రావణ్' అనే వ్యక్తిని అడ్డం పెట్టుకుని వైయస్సార్సీపీ, జనసేన మధ్య గొడవలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు."పవన్ కళ్యాణ్‌కు మోటివేటెడ్ డిజార్డర్స్ ఉన్నాయి. అప్పటికప్పుడు కావాలని వేషాలు మారుస్తుంటాడు. కాపులను పవన్ కేవలం బకరాలను చేసి వాడుకుంటున్నారు."

5. రాష్ట్రంలో పడగెత్తిన అరాచకం.. పోలీస్ స్టేషన్లపై దాడులు!రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని నాని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ల మీదకే రౌడీషీటర్లు వచ్చి దాడులు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇద్దరిని చంపేసిన ఒక సీఐ (నాగరాజు) తనకు ప్రాణహాని ఉందని భయపడుతున్నాడంటే.. రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

# ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

## కానూరు పంచాయతీలో నివాళులర్పించిన టీడీపీ నేత గోపు సత్యనారాయణ

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్ ప్రతినిధి



కానూరు పంచాయతీ పరిధిలోని జి. కానూరు గ్రామంలో వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామంలోని వంగవీటి మోహన రం గా విగ్ర హానికి పూలమాలలు వేసి నాయ కులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రం గా జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.రంగా ఒక కులానికో, ప్రాంతానికో పరిమితమైన వ్యక్తి కాదు: గోపు సత్యనారాయణఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపు సత్యనారాయణ మాట్లాడుతూ రంగా సేవలను కొనియాడారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:ఆశాజ్యోతి: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, వారి అభ్యు న్నతి కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు వంగవీటి రంగా.యువతకు ఆదర్శం: నేటి యువత రంగా ఆశయాలను, ఆయన పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి.ప్రజా శక్తి: వంగవీటి మోహన రంగా కేవలం ఒక కులానికో లేదా ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదు; ఆయనొక ప్రజా శక్తి.శాశ్వత స్థానం: ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలిచే తత్వమే ఆయనను ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిపింది.పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలుఈ జయంతి వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ముఖ్యులు:దివి మహేష్, పీత రాము, గోపు వెంకటరమణ, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, గణపాబత్తుల చూడమనిరావు, గణపాబత్తుల నాగపాము, కనకయ్య, మోపిదేవి కృష్ణామూర్తి, బొమ్మిడి ఏడుకొండలు, మరీదు రాఘవరావు, ఆముదాలపల్లి భాస్కరరావు, దివి మురళీ కృష్ణ, పుప్పాల నాగేశ్వరరావు, జొన్నల యువరాజు, గమ్మిడి సిద్దయ్య, కాశీ, ఒడుగు శ్రీనివాసరావు, గమ్మిడి శ్రీనివాసరావు, వీరస్వామి, విజయ్, సందీప్.

# ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు

## ఘన నివాళులర్పించిన వంగవీటి రాధాకృష్ణ, ఎమ్మెల్యే సుజనా చౌదరి

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేదల హృదయాలలో శాశ్వత స్థానాన్ని పొందారని ఆయన తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ అన్నారు. శనివారం విద్యాధరపురం వి.ఎం. రంగా జంక్షన్ సొరంగం డౌన్ వద్ద స్వర్గీయ వంగ వీటి మోహనరంగా విగ్రహ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో రంగా 79వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కాపు నాయకులు మైలవరపు దుర్గారావు, మైలవరపు కృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాధా కృష్ణ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయ కులతో కలిసి భారీ కేక్ కోసి స్వర్గీయ మోహన రంగా జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాల్లో భాగంగా పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగవీ టి రాధాకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రంగా అని కొనియాడారు. ఆ మహనీయుడికి కుమారుడిగా పుట్టడం తన అదృష్టమని భావోద్వేగానికి లోనయ్యారు. రంగా ఆశయాల సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన రంగా జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మైలవరపు దుర్గారావు మాట్లా డుతూ వి ఎం రంగా చౌక్ లో వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతి, వర్ధంతులను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

ఇందులో భాగంగా ఆయ న జయంతి సందర్భంగా ఆయన తనయుడు వంగవీటి రాధాకృష్ణ హాజరయ్యి పేదలకు దుప్పట్లు పం డ్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ వేడు కల్లో ఏపీ పొల్యూషన్ బోర్డ్ మెంబ ర్ పంచకర్ల సందీప్, నూర్ భాషా కార్పొ రేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, కృష్ణా జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్, జనసేన రాష్ట్ర నాయకు లు అమ్మిశెట్టి వాసు తదిత రులు రంగా విగ్రహా నికి నివాళుల ర్పించారు. కార్యక్ర మంలో







ప్రముఖ పారిశ్రామికవేత గునుకుల పుల్లయ్య, మిరియాల వెంకటేశ్వరరావు, సుంకర కృష్ణ, మాజీ కార్పొరే టర్లు మైలవరపు రత్నకుమారి, మహదేవు అప్పా జీ రావు, మరుపిళ్ల రాజేష్, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), గుడివాడ నరేంద్ర రాఘవ, జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జనసేన రాష్ట్ర నాయకులు పెనుగొండ సుబ్బారా యుడు, జనసేన నాయకులు లింగం శివప్రసాద్, కె.యస్.ఎన్, మూర్తి,బాడిత శంకర్,అక్కల గాంధీ, సంభన బాబురావుతో పాటు పెద్ద సంఖ్యలో రంగా అభిమానులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి 'రంగా' అమర్ రహే నివాళులర్పించిన పేర్ని కిట్టు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

పేదల పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల గుండె చప్పుడు వంగవీటి మోహన రంగా 79 వ జయంతి వేడుకలు మచిలీపట్నంలో ఘనంగా జరిగాయి. మచిలీపట్నంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం రంగా జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఘన నివాళి.. కేక్ కట్టింగ్ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మచిలీపట్నం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్‌ఛార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు).. వంగవీటి మోహన రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో రంగా 79 వ జయంతి కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.హైలైట్స్:జన హృదయ విజేత: వంగవీటి రంగా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన కీర్తి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటుందని పేర్ని కిట్టు కొనియాడారు.కార్యకర్తల కోలాహలం: ఈ వేడుకల్లో వైయస్సార్సీపీ మున్సిపల్ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నేతలు, పట్టణ మరియు మండల పరిధిలోని వైసిపి నాయకులు, రంగా అభిమానులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. 'రంగా అమర్ రహే' అంటూ చేసిన నినాదాలతో పార్టీ కార్యాలయం మార్మోగింది.



ప్రజాభూమి



## ఏలూరులో ఘనంగా వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలు

-పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహణ.. నివాళులర్పించిన రెడ్డి అప్పలనాయుడు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరులో కాపు-బలిజ సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సి.ఆర్.రెడ్డి కళాశాల సమీపంలోని రంగా విగ్రహానికి ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి, డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రంగా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కాపు-బలిజ సంక్షేమ సేన ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగా చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

## అల్లూరి ఆశయాలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ స్ఫూర్తిని నింపిన మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు చిరస్మరణీయుడని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరులోని ఏఎస్ఆర్ స్టేడియంలో అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జల్లా వీరభద్రరావును సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి త్యాగం, ధైర్యం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఏఎస్ఆర్ స్టేడియంలో మెస్ ఏర్పాటు ప్రతిపాదనకు అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-మంత్రి నారాయణకు ఐఎఫ్‌టీయూ వినతి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

మున్సిపల్ ఆప్కాస్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు పురపాలక శాఖ మంత్రి పి. నారాయణకు ఏలూరు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆప్కాస్ కార్మికులను హైకోర్టు తీర్పు, పంజాబ్ రాష్ట్ర నమూనా మేరకు పర్మినెంట్ చేయడం, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు 12వ పీఆర్సీ ప్రకటించడం, మధ్యంతర భృతి (ఐఆర్) మంజూరు చేయడం, రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడం వంటి డిమాండ్లను వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యలు రాష్ట్రవ్యాప్తమైనవని, రాష్ట్రస్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. సోమయ్యతో పాటు ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణను, మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లాకు ఒక్కరోజు పర్యటనకు శనివారం వచ్చిన రాష్ట్ర మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి పూలమొక్కను అందజేశారు. జిల్లా కలెక్టరుతో పాటు ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నగర మేయరు షేక్ నూర్జహాన్, జిల్లా జాయింటు కలెక్టరు యం. జె.అభిషేక్ గౌడ లు పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మి ప్రసన్న, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, ఏలూ రు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణిశివప్రసాదు, ఏయంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారథి, కో-ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, చోడే వెంకటరత్నం, వివిధ కార్పొరేటర్లు, మెప్మా పిడి యం.రాజబాబు, నగర పాలక సంస్థ ఇంజనీరింగు అధికారులు, తహశీల్దారు కె.గాయ త్రీదేవి, జీవనోపాధి జిల్లా కో-ఆర్డినేటరు సి.హెచ్.మహాలక్ష్మి, నాగసాయి స్వయం సహాయక సంఘం సభ్యురాలు కొనే క్రాంతి, తదితరులు మంత్రికి ఘనస్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు యొక్క జయంతిని పురస్కరించుకుని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాలపై ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ అడ్మిన్ వై ప్రసాద్ రావు,స్వర్గీయ అల్లూరి సీతారామరాజు యొక్క చిత్రపటానికి పూలమాలను వేసి ఘనముగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆదనపు ఎస్పీ అడ్మిన్ వై ప్రసాదరావు, మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ప్రస్తుత పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సమీపం లోని పాండ్రవకలో జన్మించారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడంతో ఆయన విద్యాభ్యాసం వివిధ ప్రాంతాల్లో (తుని, కాకినాడ, రాజమండ్రి) సాగింది. యుక్తవయస్సులో ఉత్తర భారతదేశ యాత్రలు చేసి, ఆయుర్వేదం, జ్యోతిష్యం, గుర్రపు స్వారీ, యుద్ధ విద్యల్లో ప్రావీణ్యం సంపాదించారు. మన్యం విప్లవం 1922-1924బ్రిటీష్ అధికారుల అణచివేతకు, అటవీ చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనుల పక్షాన నిలిచారు. వారి హక్కుల కోసం 1922, ఆగస్టు 22న మన్యం తిరుగుబాటు ప్రారంభించారు. పోలీస్ స్టేషన్లపై దాడులు చింతపల్లి, అడ్డతీగల, రంప చోడవరం పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి బ్రిటీష్ వారి ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గొల్లప్రోలు, మల్కన్ గిరి బ్రిటీష్ సైన్యానికి ముచ్చె మటలు పట్టించారన్నారు. గెరిల్లా యుద్ధ పద్ధతిలో పోరాడుతూ మన్యంలో



అజేయుడిగా నిలిచిన వ్యక్తి అల్లూరిగా కొనియాడారు. అల్లూరిని పట్టు కోవడానికి బ్రిటీష్ ప్రభుత్వం రూథర్ ఫర్డ్ నేతృత్వంలో పెద్ద ఎత్తున బలగాలను మోహరించింది. చివరకు, 1924 మే 7న అల్లూరి సీతారామ రాజును మోసపూరితంగా పట్టుకుని, ఎలాంటి విచారణ లేకుండానే కృష్ణదేవిపేట సమీపంలో కాల్చి చంపారు. అల్లూరి వీరమరణంతో మన్యం తిరుగుబాటు ముగిసినప్పటికీ, ఆయన చూపిన తెగువ, దేశభక్తి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఆయన చేసిన త్యాగానికి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన్యం ప్రాంతానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా అని పేరు పెట్టి గౌరవించింది ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ జి.ముని రాజా, ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం ఏ ఓ షేక్ మస్తాన్, సూపరింటెండెంట్ నాగేశ్వర రావు, సువర్చల, ఆర్ ఐ పవన్ కుమార్, డి టి ఆర్ బి ఎస్ఐ రాంబాబు, ఆర్ ఎస్ ఐ లు భాస్కర రావు, వెంకటేష్ గారు ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్ లు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు మార్జిన్‌పైనే చెత్త కుప్పలు.

## ప్రగడవరంలో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు.

ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ పరిధిలో నిత్యం ప్రయాణించే వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ సిబ్బంది గ్రామంలో సేకరిస్తున్న తడి, పొడి చెత్తను రోడ్డు మార్జిన్‌పైనే గుట్టలుగా వేస్తుండటమే ఇందుకు ప్రధాన కారణం. రోడ్డు పక్కనే చెత్తను పేరుస్తుండటంతో రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు ఈ చెత్త వల్ల రోడ్డు మార్గం ఇరుకుగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండగా, మరోవైపు రోజుల తరబడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోం



దని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలు పెరిగిపోయి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. "గ్రామాన్ని శుభ్రం చేయాల్సిన పంచాయతీ వారే.. ఇలా ప్రధాన రహదారి మార్జిన్‌పై చెత్త వేయడం ఏంటో అర్థం కావడం లేదు. రాత్రి వేళల్లో ఇక్కడ ప్రయాణించాలంటే భయంగా ఉంటోంది"



అని పలువురు వాహనదారులు వాపోతున్నారు. చెత్తను రోడ్డు మార్జిన్‌పై కాకుండా ఊరికి దూరంగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి తరలించాలని, తక్షణమే రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించి వాహనదారుల ఇబ్బందులను తీర్చాలని ప్రగడవరం గ్రామ ప్రజలు, ప్రయాణికులు పంచాయతీ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## దేశ స్వాతంత్ర్య సమరంలో అల్లూరి చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకం.

అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు, జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో శనివారం విప్లవ వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి, అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య సమరంలో అల్లూరి చేసిన త్యాగాలు, గిరిజనులు హక్కులు కోసం చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్య సమరంలో చూపిన అసమాన ధైర్యసాహసాలు, త్యాగనిరతి భావం భావితరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్చి జిల్లా రెవిన్యూ అధికారి యల్.దేవకీదేవి, జిల్లా టూరిజం మేనేజరు యస్.పట్టాభిరామన్న, జిల్లా కలెక్టరేటు అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతకు తృప్తి క్యాంటీన్లు: మంత్రి నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించేందుకు కూటమి ప్రభుత్వం తృప్తి క్యాంటీన్ల ఏర్పాటు కార్యక్రమాన్ని విస్తరిస్తోందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం ఏలూరులో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తున్న తృప్తి క్యాంటీన్‌ను ఆయన సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడి ఆదాయ, వ్యయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అల్పాహారం చేసి వంటకాల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించి స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పించామని, త్వరలో మరిన్ని ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని తెలిపారు. ఏలూరులో నిర్వహణ ఆదర్శవంతంగా ఉందని ప్రశంసిస్తూ, నగరంలో మరో తృప్తి క్యాంటీన్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రూ.11 లక్షల రుణంతో నలుగురు డ్వాక్రా మహిళల ద్వారా ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ విజయవంతంగా కొనసాగుతోందని, త్వరలో మరో క్యాంటీన్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పునరావాస కాలనీల పురోగతిపై సమాచారం ఏది? ప్రశ్నిస్తున్న నిర్వాసితులు

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే ప్రజలకు ప్రభుత్వం పునరావాస ప్రాంతాలలో నిర్మిస్తున్న కాలనీ గృహాలకు సంబంధించిన సమాచారం అందటం లేదని నిర్వాసితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటివరకు తమకు చెల్లించాల్సిన ఆరండార్ పరిహారాలు, గృహ నష్ట పరిహారాలు అందించినప్పటికీ పునరావాస ప్రాంతాలలో గృహ నిర్మాణాలపై సరైన సమాచారం అందటం లేదన్న ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల వారీగా పునరావాస గృహాలకు సంబంధించిన గృహ కేటాయింపులు ఎక్కడ చేశారు. ఏ దశలో ఉన్నాయి, ఎప్పుడు తమకు అప్పగిస్తారు. అనే విష



యాలను త్వరితగతిన తెలపాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గోదావరి వరద వచ్చే సమయం ఆసన్నం కావడంతో ప్రజల్లో పునరావాస గృహాలపై ఆలోచన మళ్ళింది. ఇప్పటివరకు వర్షాలు లేక గోదావరిలో కొత్తనీరు చేరకపోవడంతో ఈ ఏడాది వరదలు రానట్లే కథలాల్చిన అవసరం లేదు అన్నా ధీమాలో ఉన్నారు. ఆలస్యంగా వర్షాలు ఒక్కసా



రిగా పడితే పరిస్థితి తారుమారు అయ్యే అవకాశాలు లేకపోలేదు అన్న సందేహాలను వ్యక్తం చేయటం కొసమెరుపు. ఏది ఏమైనాప్పటికీ వరద ముంచేత్తే నాటికి గృహోపకరణ సామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించటం తప్పనిసరిగా మారింది" వరద రాకడ ప్రాణం పోకడ " దేవుడేరుగు ముందు ఎవరి జాగ్రత్త లో వారు ఉండాలన్న ముందు చూపుతో ముంపు గ్రామాల ప్రజలంతా తమ తమ సామాగ్రిని ఇప్పటికీ సురక్షిత ప్రాంతాలకు తరలింపులు చేపట్టారు. ఇదే సమయంలో తమకు ప్రభుత్వం నిర్మించే పునరావాస గృహాలను అప్పగిస్తే అద్దె గృహాలలో సామాగ్రిని భద్రపరచాల్సిన దుస్థితి ఉండదు కదా అంటున్నారు. వాస్తవానికి పునరావాస గృహ నిర్మాణాలు అనుకున్న దానికంటే వేగంగానే జరుగుతున్నప్పటికీ ఏ ఒక్క గ్రామానికి జూలై నెల వచ్చిన చూపక పోవడంతో నిర్వాసిత ప్రజల్లో ఎదురుచూపులు మొదలయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పునరావాస గృహాల నిర్మాణాలపై తగు సమాచారాలను సంబంధిత గ్రామాలకు చేరవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జిల్లా పరిషత్ చైర్పర్సన్‌తో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి సమీక్ష సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖాధికారి జి.వి.కె. మల్లికార్జున రావు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ని కలిసి జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి వనరులలో క్లోరినేషన్ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధానాలపై సమీక్షించారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు



ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "స్వచ్ఛ పంచాయతీ" కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన కార్యాచరణపై చర్చించారు. గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మ శ్రీ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ మరియు ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాల కల్పనకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు.

స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా

## ఘనంగా నివాళులర్పించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలోని స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఆయన 79వ జయంతి సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా వంగవీటి మోహన రంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల పట్ల అంకితభావం, ధైర్యసాహసాలు, సేవా తత్పరత నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజాసేవనే పరమావధిగా భావించి పనిచేయడం ద్వారానే మహనీయులకు నిజమైన నివాళి అర్పించినవారము వుతామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం వంగవీటి మోహన రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బందారు అనిల్, రూపా సత్యనారాయణ, శేఖముడి సాయి, బాసిన రాజబాబు, కక్కిరాల ఉపేంద్ర, నాళి శ్రీనివాస్, కూరం వెంకటేష్, దేవుడు శ్రీను, నేలటూరి మోహన్, యడ్లపల్లి శేషగిరి, కోర్ల సత్యనారాయణ, కోలా ధర్మరాజు, కొత్తూరు రాజేష్, సిరిబత్తుల స్వామి, సంకుల రామకృష్ణ, కుంజా రమేష్, చిర్రి నాగరాజు ,రాయి సుబ్బారావు,గుడేల్లి లక్ష్మీ నారాయణ,తోట బాలు, మద్దాల రమేష్, సొడెం రమేష్, కక్కిరాల శ్రీను, జగదీష్, కొట్టే శాంతికుమార్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటినుండి ఒక్కరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

- మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.
- రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.
ఏలూరు జ్యూట్ మిల్లు సెంటరు వద్ద స్వయం సహాయక సంఘాలు సభ్యులుచే నిర్వహించబడుతున్న 'తృప్తి క్యాంటిన్'ను శనివారం రాష్ట్ర మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సందర్శించారు. క్యాంటీన్లో అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ విధానాలను పరిశీలించడంతో పాటు స్వయం సహాయక సంఘాలు సభ్యులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. తృప్తి క్యాంటీన్లో మంత్రి, జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే, జిల్లా జాయింటు కలెక్టరు అల్పాహారాన్ని స్వీకరించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రతి ఇంటినుండి ఒక్కరిని పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ముఖ్యముగా మహిళలు మొదటిప్రాధాన్యత ఇస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ రోజు తృప్తి క్యాంటీన్లో అందరం కలిసి అల్పాహారం తీసుకున్నామని, చాలా చాలా రుచిగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో తొలి తృప్తి క్యాంటీన్ నెల్లూరు జిల్లాలో శ్రీకారం చుట్టామని, విజయవాడ, విశాఖపట్నం ఇప్పటికి 8 ప్రారంభించామని, త్వరలో మరో 8 ప్రారంభిస్తామని, దశలువారీగా రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళా సాధికారతకు, డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. మహిళా అభివృద్ధికి, ఆర్థికంగా బలపేతం కావాలని కూటమిప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి, అందుకు అనుగుణంగా ఎన్నో కార్యక్రమాలు డిజైన్ చేసి అమలు చేస్తున్నామని అన్నారు. అనుభవం ఉన్న స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ్ జి) మహిళలు భాగస్వామ్యంతో కంటెయినర్లలో ఈ క్యాంటీన్లు నడుపబడతాయని అన్నారు. ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు దాదాపు రూ 12.30 లక్షలు నుండి రూ 14.50 లక్షలు వరకు ఖర్చవుతుందని, మెప్మా, ఏజెన్సీ ద్వారా సమకూరుస్తారని అన్నారు. ఈ క్యాంటీన్ల ద్వారా మహిళలకు నెలకు రూ 2.50 లక్షలు వరకు ఆదాయం, రోజుకు రూ 10 వేలు నుండి రూ 15,000 వరకు వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని, కాని రోజుకు రూ 30 వేలు నుండి రూ 35 వేలు మంచి ఆభాలు వస్తున్నాయని మహిళలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ తృప్తి క్యాంటీన్లు నిర్వహణ మహిళలకు అప్పగించుట శుభపరిణామం అన్నారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంట విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, వ్యాపారానికి నాణ్యత, నమ్మకం పెట్టుబడి అని అన్నారు. తక్కువ ధరకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, క్యాంటీన్లో పరిశుభ్రత ప్రమాణాలను ఎల్లప్పుడూ పాటించాలని అన్నారు. ఏలూరు జిల్లాలో తొలి తృప్తి క్యాంటీన్ విజయవంతం అయిందని, రెండవ తృప్తి క్యాంటీన్ కు ఏర్పాటుకు స్థలసేకరణ చెయ్యాలని, సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలు సాధికారతకు, ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. జిల్లాలో తృప్తి క్యాంటీన్ విజయవంతం అయిందని, రెండవ తృప్తి క్యాంటీన్ కు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక సంఘాలు ప్రతినిధులు అనుభవం ఉన్న వారికి అప్పగించి క్యాంటిన్లు ఏర్పాటు శ్రీకారం చుట్టి, మరో నాలుగుమంది స్వయం సహాయక మహిళలను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. తక్కువ ధరకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని ప్రజలకు అందించడం అభినందనీయమని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వంట పదార్థాలు రుచిగా, పరిశుభ్రత, ఆహార నాణ్యత ప్రమాణాలను పాటించాలని వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివప్రసాదు, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, మెప్మా పిడి యం.రాజ బాబు, తహశీల్దారు కె.గాయత్రీదేవి, ఏయంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, కో–ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, చోడే వెంకట రత్నం, వివిధ కార్పొరేటర్లు, జీవనోపాధి జిల్లా కోఆర్డినేటరు సి.హెచ్.మహాలక్ష్మి, నాగసాయి స్వయం సహాయక సంఘం సభ్యురాలు కొనే క్రాంతి, సభ్యులు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.

## అల్లూరి స్ఫూర్తి యువతకు ఆదర్శం: పాలూరి సత్యానందం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట
అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వాడపాలెం వంతెన సెంటర్లో బీజేపీ మండల నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పాలాటి మాధవస్వామి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఆయన చరిత్రను ప్రతి భారతీయుడికి చేరేలా చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ బౌద్ధ ప్రముఖ్ తోగరు ఆంజనేయులు అల్లూరి జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో పెదపూడి బాపిరాజు, పాలూరి జయప్రకాశ్ నారాయణ, గొలకోటి వెంకటేశ్వరరావు, మద్దేంశెట్టి శ్రీనివాసరావు, ఉద్దరాజు ప్రసాద్‌రాజు, కోటిపల్లి దామోదర్, వలపశెట్టి కిరణ్, అజ్జరపు సత్యనారాయణ, కోటిపల్లి రఘురామ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పునః ప్రారంభమైన పాపికొండల పర్యాటకం





ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.
రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాలలో ఒకటి పాపికొండల పర్యాటకం ఒకటి, ఇటీవల పర్యాటకంను సంబంధిత అధికారులు నిలిపి వేయగా, అట్టి పాపికొండల పర్యాటకంకు అధికారులు అనుమతి ఇవ్వటంతో శనివారం బోటు యజమానులు పునః ప్రారంభించారు. ఈ పాపికొండల పర్యాటకంను భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తున్న నేపథ్యంలో పర్యాటకుల భద్రత దృష్ట్యా చింతూరు డివిజన్లోని వి.ఆర్.పురం మండలం పోచవరం నుండి పాపికొండల ప్రాంతానికి నడిచే పర్యాటక బోట్ల సేవలను తాత్కాలికంగా ఇటీవల రెవెన్యూ అధికారులు నిలిపి వేశారు. మళ్ళీ ఈ పాపికొండల విహార యాత్రకు బోట్లను నడుపుకోవటానికి అనుమతించటంతో సాయి హనుమ, కీర్తన, మయూరి, బోట్లలో దాదాపు 170 మంది విహారా యాత్రికులను పాపికొండల పర్యాటకం కు పంపించారు. విహార యాత్రకు వచ్చే వారి సౌకర్యార్థం బోట్ల యూనియన్ వారు విఆర్ పురం నుంచి పోచవరం బోట్ పాయింట్ వరకు ప్రోక్లెంతో రహదారి ప్రక్కన ఉన్న తుప్పులను, రాత్రి గాలివానకు రహదారి పై పడిన చెట్లను తొలగించి రూట్ క్లియర్ చేశారు.

## 11న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ శ్రీదేవి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.
రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఈ నెల 11వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి, శనివారం జిల్లా కోర్టు భవనం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నేటి వరకు 10003 రాజీ యోగ్యమైన కేసులుగా గుర్తించడం జరిగిందని, ఈ కేసులలో మధ్యవర్తిత్వం నిర్వహించి కేసులు పరిష్కారానికి కృషిచేస్తున్నామని అన్నారు. నోటీసులు అందని కక్షిదారులు తమ పరిధిలోని కోర్టులను సంప్రదించి కేసులు పరిష్కారానికి కృషిచేయాలని, ప్రస్తుతం కోర్టులలో కేసులు పేరుకుపోయాయని వాటిని పరిష్కరించ టానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. కావున కక్షి దారులు సానుకూల, స్నేహపూర్వక వాతావరణంలో కేసులు పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. తద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. కావున కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం కేసులు నుండి విముక్తి పొందాలని సూచించారు. మార్చి నెలలో నిర్వహించిన లోక్ అదాలత్ నందు 9530 కేసులను రాజీ చేసినట్లుగా తెలియజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి మాట్లాడుతూ కేసులు పరిష్కారానికి ప్రత్యక్షంగా పాల్గొనటానికి అవకాశం లేనివారు ఆన్లైన్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని, కేసులు పరిష్కారంలో సమస్యలు ఉన్నను 08812 224555 లేదా 15100 ద్వారా సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్మినెంటు లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఎ.మేరీ గ్రేస్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగానికి కీలకమైనవి పట్టాదారు పాసు పుస్తకాలు

- రాజముద్రతో, క్యూఆర్ కోడ్ తో కూడిన పాసు పుస్తకాలు అందిస్తున్నాం.
- జొన్నాడలో పాసు పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.
కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో కూడిన, తప్పులు లేని పాసు పుస్తకాలు రైతులకు అందజేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. జొన్నాడలో జరిగిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ లకు గానీ, లోన్లకు గానీ పట్టాదారు పాసుపుస్తకాలు రైతాంగానికి కీలకమైనవన్నారు. వైసీపీ హయంలో రైతులు అనేక ఇక్కట్లకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్ల అంశంలో, ఎరువుల విషయంలో అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. అప్పట్లో రకరకాల తప్పులతో, జగన్ తన సొంత ఫోటోలతో పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవి ఎందుకు పనికి వచ్చేవి కాదన్నారు. ఎన్డీఏ కూటమి ఈ అంశాన్ని గమనించి, రైతుల ఆందోళనను అర్థం చేసుకొని పాత వాటిని రద్దు చేసి రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలను అందిస్తుందన్నారు. తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన, తమ సొంత కష్టార్జితంతో కొనుగోలు చేసుకున్న ఆస్తులపై సొంతదారులకు మాత్రమే హక్కు ఉంటుందనే విధంగా పట్టాదారు పాసుపుస్తకాలను తీర్చిదిద్ది అందిస్తుందన్నారు. ఈ పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్ కూడా ముద్రించడం జరిగిందన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే తమ భూమి ఎక్కడ ఉన్నది అనేది రైతులకు వివరాలు తెలుస్తాయన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసుకుని జిపిఎస్ తో భూమి ఎక్కడ ఉందో అక్కడికి నేరుగా వెళ్ళిపోవచ్చన్నారు. అంతటి టెక్నాలజీని ఈ పాస్ పుస్తకాలతో ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. తప్పులన్నీ సరిదిద్దడం జరిగిందన్నారు. జొన్నాడ లో 3028 ఎకరాల భూమి ఉందన్నారు. భూమి హక్కుదారులు (ఎల్పీఎంలు) 2036 మంది ఉన్నారన్నారు. 1628 మందికి పాసు పుస్తకాలు ప్రింట్ చేసి అప్పగిస్తున్నామన్నారు. ఈ 1628 రికార్డులు పూర్తిగా ఎటువంటి తప్పులు లేకుండా, సరిచేసి అందించడం జరిగిందన్నారు. గతంలో దొర్లిన తప్పులు అన్నీ సరిచేసి రైతుల దగ్గర ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఈ పాస్ పుస్తకాలు అందించడం జరిగిందన్నారు. రీ సర్వే పేరుతో జరిగిన తప్పులే కాకుండా అప్పట్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి రైతులను ఇబ్బందులు పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. గతంలో పాస్ పుస్తకాల్లో దొరికిన తప్పులను ఎక్కడ సరి చేసుకోవాలో తెలిసేది కాదని, ఇప్పుడు ఆర్డీవోలకు, తాసిల్దార్లకు అధికారాన్ని కట్టబెట్టి ప్రభుత్వం రైతులకు మేలు చేసిందని ఎమ్మెల్యే తెలియజేశారు.

## గాలివాన బీభత్సం దెబ్బతిన్న ఐదు ఇళ్లు



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.
శనివారం తెల్లవారు జామున దాదాపు మూడు గంటల సమయంలో తీవ్రమైన గాలివాన బీభత్సం సృష్టించడంతో ఐదు ఇళ్లు దెబ్బతిన్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామం వద్ద శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వచ్చిన తీవ్ర గాలివానకు నల్లారపు కృష్ణ, నాళ్లారావు సీతారాములు, వనం శ్రీహరి, ఎడ్ల సత్యనారాయణ నకు చెందిన ఇంటి పైరేకులు ధ్వంసమయ్యాయి, అదేవిధంగా అకస్మాత్తుగా వచ్చిన గాలివానకు వల్లి సుందరం (ఆంధ్ర ప్రభ రిపోర్టర్) కు చెందిన ఇంటి పక్కన వున్న పెద్ద చింత చెట్టు కొమ్మలు విరిగి ఇంటి పై పడటంతో సిమెంటు రేకులు పగిపోయి పాక్షికంగా దెబ్బతిన్నాయి. అంతే కాకుండా ఇంటి పక్కన వున్న చింత చెట్టు పెద్ద కొమ్మలు విరిగి వేలాడుతూ ఇంటి పై పడేటట్లు ఉన్నాయి, అవికాని ఇంటిపైన పడితే ఇల్లు



పూర్తిగా ధ్వంసం అయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ఇరిగి పడేందుకు సిద్ధంగా ఉన్న చింత చెట్టు కొమ్మలు అధికారులు స్పందించి వాటిని తొలగించాలని బాధితుడు కోరుతున్నాడు. అలాగే ఈ గాలి దుమారం వల్ల నాలారపు కృష్ణ కు చెందిన ఇంటి పైకప్పు సిమెంటు రేకులు లేచిపోయి ఇంట్లోని సామానులు అన్ని తడిసి ముద్దయ్యాయి. మొత్తంమీద శ్రీరామగిరి గ్రామం వద్ద గాలివాన బీభత్సం సృష్టించి పాక్షికంగా యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తీవ్ర గాలివాన బీభత్సం సృష్టించిన విషయం తెలుసుకున్న స్థానిక సెక్రటరీ రవితేజ, స్థానిక విఆర్ఓ రామకృష్ణ దెబ్బతిన్న ఇళ్లను సందర్శించి బాధితులను పరామర్శించారు. అదేవిధంగా ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు మసకపల్లి సత్తిబాబు, డివిజన్ ఉపాధ్యక్షుడు దన్నాన రామారావు, సీనియర్ పాత్రికేయుడు ఎక్కెల నాగేంద్రబాబు ఆంధ్రప్రభ రిపోర్టర్ కు చెందిన, నల్లారపు కృష్ణ, నాళ్లారావు సీతారాములకు చెందిన దెబ్బతిన్న ఇళ్లను సందర్శించి బాధితులను పరామర్శించారు.

## గ్రామీణ పేదరిక నిర్మూలనలో సహకార సంఘాల పాత్రపై వ్యాసరచన పోటీలు




ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు
భారత సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సహకార వారోత్సవాలు జూన్ 29 నుండి జూలై 6 వరకు కొనసాగుతున్నాయి. ఏలూరు జిల్లా సహకార అధికారి శ్రీ ఏ. శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు, గౌరవ నూజివీడు విభాగ సహకార అధికారి శ్రీ మరీదు రవికుమార్ గారి సూచనలతో, నూజివీడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు నూజివీడులోని శ్రీ రాజా రంగయ్య అప్పారావు బహదూర్ వారి జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు "గ్రామీణ పేదరిక నిర్మూలనలో సహకార సంఘాల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సీఈవో నీలం నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి "విద్యార్థులకు సహకార ఉద్యమం ప్రాముఖ్యత, గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల సేవలు, స్వయం సమృద్ధి సాధనలో సహకార వ్యవస్థ పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సహకార వారోత్సవాల లక్ష్యాలను విద్యార్థులకు వివరించి, సహకార భావనతో సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. సహకార వారోత్సవాల లక్ష్యాలను విద్యార్థులకు వివరించి, సహకార భావనతో సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వి.ఎస్. పుష్పలత, ఉపాధ్యాయులు వి. పద్మావతి, టి. మురళీమోహన్, నూజివీడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక చేయూత

### ఆలమూరు మండలానికి చెందిన 76మందికి రూ.33,37,777ల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.
సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన రోగులకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో సొసైటీ కార్యాలయం వద్ద ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు అండగా నిలుస్తున్నారని, పేద, మధ్యతరగతి వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. తమకు కావలసినవారికి మాత్రమే రిలీఫ్ ఫండ్ అందజేసేవారని, కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలానికి చెందిన 76మందికి రూ.33,37,777ల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

## వంగవీటి రంగా, అల్లూరి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన చిర్ల జగ్గిరెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, రావులపాలెంలో వంగవీటి మోహన్ రంగా, అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వారి విగ్రహాలు, చిత్రపటాలకు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన వంగవీటి మోహన్ రంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన అల్లూరి సీతారామరాజు త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలు, త్యాగస్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకాలని, వారి చూపిన బాటలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సామాజిక వర్గాల ప్రముఖులు పాల్గొని మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు.

## పేద ప్రజల గుండెల్లో వంగవీటి మోహన రంగా స్థానం పదిలం

### వాడపాలెంలో నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.



పేద ప్రజల గుండెల్లో దివంగత వంగవీటి మోహనరంగా స్థానం శాశ్వతంగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరా వు పేర్కొన్నారు. శనివారం ఆయన జయంతి సందర్భంగా వాడపాలెం సెంటర్లో ఉన్న వంగ వీటి మోహన రంగా విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ధైర్యాన్ని ఇచ్చిన నాయ కుడు రంగా అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన స్థానం సుస్థిరంగా నమోదు చేసుకు న్నారని కొనియాడారు. ఆయన ఆశయ సాధ నకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

## అనంతపురము జిల్లా కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము

మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, వివిధ గిరిజన సంఘాల నాయకులు, సిబ్బంది హాజరయ్యారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అల్లూరి సీతారామరాజు సాగించిన పోరాటం అజరామరం. గిరిజనుల హక్కుల కోసం, తెల్లదొరల గుండెల్లో నిద్రపోయిన విప్లవ వీరుడు అని కొనియాడారు. అల్లూరి ఆశయాలను, ఆయన పోరాట పటిమను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలి. జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, " తాను అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం ప్రాంతాల్లో పని చేసిన సమయంలో వారి స్థితిగతులను తెలుసుకుని, వారి అభ్యున్నతికి తాను కృషి చేసానని పేర్కొన్నారు. ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, గిరిజన వసతి గృహాలు, గురుకుల పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశం అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, క్రమం తప్పకుండా జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ నూతన కమిటీ ఏర్పాటుతో తొలి సమావేశం నిర్వహించామని, గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ "గిరిజనుల హక్కుల రక్షణకు ఎస్టీ కమిషన్ ఎల్లప్పుడూ ముందుంటుందనీ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషకరం అని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోలా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, పర్యాటక శాఖ ఆర్డీ ఓబులమ్మ, వివిధ గిరిజన సంఘాల నాయకులు వారి ప్రతినిధులు,గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి క్యాంపు కార్యాలయంలో మూడవ రోజు ప్రజా దర్బార్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కౌకుంట్ల గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం మూడవ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది..ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మూడవ రోజు కూడా ప్రజా దర్బార్ కార్యక్రమం కొనసాగింది. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లా నలుమూలలతో పాటు ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీదారుతో స్వయంగా మాట్లాడిన మంత్రి, సమస్యల స్వరూపాన్ని తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.. అమరయ్య నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులు శ్రీ పేపల్ల అమరయ్య నాయుడు మాట్లాడుతో గూడూరు పట్టణం రాజా వీధిలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 24 బుధవారం నుంచి జూలై 4వ తేదీ శనివారం వరకు పది రోజులు పాటు అత్యంత వైభవంగా జరిగినాయి, ఈ బ్రహ్మోత్సవాలకు గూడూరు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పాశం సునీల్ కుమార్ పూర్తి సహాయ సహకారాలతో దేవస్థానం ,చైర్మన్ మరియు పాలకమండలి ఆధ్వర్యంలో దేవదాయశాఖ, సహకారంతో, అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలలో చివరి రోజు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ దేవస్థానానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా సంతోషదాయకం, ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన గూడూరు పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులకు ముఖ్యంగా వాలంటరీలకు,, దేవస్థానంలో ప్రముఖ వేద పండితులైనటువంటి వాసు స్వామి, భార్గవస్వామి ,ఆధ్వర్యంలో,10 రోజులు పాటు బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేసిన మరియు వీటికి సహకరించిన , ప్రింట్‌డ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు అన్ని శాఖల అధికారులకు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన ,,పేపల్ల అమరయ్య నాయుడు.

# మినీ గురుకుల క్రీడామైదానం శుభ్రత



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

మినీ గురుకులంలో శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో క్రీడా మైదానం శుభ్రత చేశారు. నెల్లూరు



జిల్లా గూడూరు 4-7-26 శనివారం తేదీన రెండో పట్టణంలోని ఏపీ టీ డబ్ల్యూ ఆర్ మినీ గురుకులం నందు క్రీడా ప్రాంగణం గడ్డి , ముళ్ళకంపలు పెరిగి విద్యార్థునులు క్రీడలకు ఆడేందుకు ఇబ్బందిగా ఉన్నదని మినీ గురుకులం హెడ్ మాస్టర్ కె వి రజిని కుమారి తెలపగా శ్రీకృష్ణ సేవాసమితి ఫౌండర్ చైర్మన్ మరియు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యామసుందర్ రావు(మయూరి శ్యామ్ యాదవ్) క్రీడా మైదానాన్ని శుభ్రపరచడం జరిగింది. మినీ గురుకులం హెడ్మాస్టర్ రజనీకుమారి, పి ఈ టి నాగూరమ్మ పర్యవేక్షించారు .....

# "సర్ "డిజిటలైజేషన్ లో అలసత్వం ప్రదర్శించవద్దు

## -అన్ని రాజకీయ పార్టీ శ్రేణులు సహకరించాలి...జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)ను గడువులోగా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని , అన్ని పార్టీల ప్రతినిధులు ఈ ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న సర్ ప్రక్రియ పై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బి ఎల్ ఓ లు తమ పనితీరును మెరుగు పరుచుకొని ఓటర్ల జాబితా సవరణలో ఎటువంటి లోపాలు అవకతవకలు లేకుండా చూడాలని అన్ని రాజకీయ పార్టీలను సమానంగా పరిగణించి చట్టాలు నిబంధనలకు లోబడి పని చేయాలని స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా అప్పగించిన విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి అక్రమాలకు పాల్పడిన అనధికారికంగా ఓట్లను తొలగించిన ఎన్నికల



కమిషన్ నిబంధనల మేరకు కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేయడంతో పాటు పాత ఓటర్ల జాబితాలో నమోదైన చిరునామాలో ఓటరు లేకపోతే వారి కొత్త చిరునామా వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు. ప్రజలు కూడా ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలని ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని అలాగే ఆయా వార్డుల బిఎల్ ఏలు ఇన్చార్జిలు బిఎల్ఓకు కలిసి ఈ ప్రక్రియ పూర్తి చేసే విధంగా సహకరించాలని కోరారు. సర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసి మరింతగా అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు అయ్యేలా చూడాలని ఎవరు కూడా ఓటు కోల్పోకుండా జాగ్రత్త చర్యలు తీసుకొని సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సేకరించిన ప్రతిఫరాన్ని వెంటనే డిజిటలైజేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ బిఎల్ఓ లను ఆదేశించారు. గడువు సమీపిస్తున్నందున రోజువారీగా లక్ష్యాలను పెంచుకొని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎనిమరేషన్ ఫారాలను పెండింగ్లో ఉంచకుండా ఓటర్ వద్ద డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మిగిలి ఉన్న ఫారాలను రాజకీయ పార్టీల బిఎల్ఎ లతో సమన్వయం చేసుకొని వెంటనే పంపిణీ చేయాలన్నారు వెనుకబడిన కేంద్రాలపై సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం 20,38,527 మంది ఓటర్లకు గాను నేటికీ 8,16,981 దాకా డిజిటల్ జరిగిందన్నారు. రేపటి రోజున ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేసే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొన్నిచోట్ల ఆయా పార్టీలు బిఎల్ఏ లోను ఇంతవరకు నియమించలేదని వెంటనే ఆయా కేంద్రాల్లో బిఎల్ఏ లను నియమించాలని తెలిపారు. అనంతరం పలువురు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కొంతమంది బి ఎల్ ఓ లు సక్రమంగా పనిచేయడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెలుపగా దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అలాంటి వారి వివరాలు ఇస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలోల ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు, ఎస్.ఏ. శామ్యూల్ బెంజిమెన్, టిడిపి పార్టీ తరఫున నారాయణస్వామి, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, ఈశ్వర ప్రసాద్, వైయస్సార్సీపి సోమశేఖర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ ఇమామ్, ఆవ్ మసూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో వేగం -40.68 శాతం డిజిటలైజేషన్ పూర్తి

- 99.53 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ
- జూలై 14లోగా ఫారాలు సమర్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- మండల తహసిల్దార్, సహాయ ఎన్నికల అధికారి వెంకటేశు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని మండల తహసిల్దార్, సహాయ ఎన్నికల అధికారి వెంకటేశు తెలిపారు. ఇప్పటి వరకు గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన వెల్లడించారు. ఓటరు జాబితాను సంపూర్ణంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,53,239 మంది ఓటర్లు ఉండగా, అంతే సంఖ్యలో ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్‌లు) ముద్రించినట్లు తెలిపారు. వీటిలో 2,52,044 ఫారాలను ఓటర్లకు పంపిణీ చేయడం ద్వారా 99.53 శాతం పంపిణీ పూర్తయిందన్నారు. అలాగే ఇప్పటివరకు 1,03,010 ఫారాలు డిజిటలైజేషన్ చేయగా, మొత్తం 40.68 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వివరించారు. నియోజకవర్గంలోని 253 మంది బూత్ లెవల్



అధికారులు (బీఎల్‌ఓలు) ప్రత్యేక శిక్షణ పొంది క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్, పత్రాల ధృవీకరణ, డిజిటలైజేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల శాఖ ప్రతిరోజూ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు. బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, ఇతర అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు జాబితా ఖచ్చితత్వాన్ని నిర్ధారించే ప్రక్రియను నాణ్యతతో కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఓటరు జూలై 14లోపు తమ ఎన్యూమరేషన్ ఫారం (ఈఎఫ్)ను పూర్తిగా నింపి, అవసరమైన ఆధార పత్రాలను జతచేసి తమ పరిధిలోని బీఎల్‌ఓకు తప్పనిసరిగా అందజేయాలని వెంకటేశు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఓటరు ఎన్నికల శాఖకు సహకరించి గడువులోగా ఫారాలు సమర్పించడం ద్వారా ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు,శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో "ఎస్ ఐ ఆర్" అంటే "ప్రత్యేక సమగ్ర సవరణ" ప్రక్రియ గురించి మరియు బి ఎల్ ఓ, బి ఎల్ ఎ2 ల గురించి నాయకులకు, కార్యకర్తలకు తెలియచేయడం జరిగినది. బి ఎల్ ఓ బూత్ లో ఉన్నా ప్రతి ఇంటికి ఇమ్మిగ్రేషన్ ఫామ్ పంచడం దాన్ని బి ఎల్ ఎ 2 గమనించడం,వారికి ఫామ్ ఎలా నింపలో తెలియచేయడం చేయాలి. భారత ఎన్నికల కమిషన్ ఈ ఫామ్‌లు 6, 7, 8 ఓటరు జాబితా కు సంబంధించిన అధికారిక దరఖాస్తు పత్రాలు. ఇవి కొత్తగా ఓటు హక్కు పొందడం, అభ్యంతరాలు తెలపడం, వివరాల్లో మార్పులు



చేయడం వంటి పనులకు ఉపయోగపడతాయి.

ఫామ్ 6: కొత్త ఓటరు నమోదు చేయడానికి ఉపయోగపడుతుంది.

మీ పేరు ఓటరు జాబితాలో లేకుంటే, ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేయాలి.

కొత్త ఓటర్లు 18 సంవత్సరాలు నిండిన లేదా నిండబోయే భారత పౌరులు. పేరు లేనివారు ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని ఓటర్లు, ఫామ్ 6ని ఆన్లైన్ లో నింపి, సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారికి సమర్పించాలి. ఆన్లైన్ దరఖాస్తుకు ఆధార్ ధృవీకరణ తప్పనిసరి. పరిశీలన తర్వాత మీ పేరు ఓటర్ల జాబితాలో చేర్చబడుతుంది.

ఫామ్ 7: యొక్క పని అభ్యంతరం లేదా పేరు తొలగింపు చేయడము.

ఓటరు జాబితాలో ఎవరైనా పేరు చేర్చడాన్ని గానీ, ఇప్పటికే ఉన్న పేరును తొలగించడాన్ని గానీ వ్యతిరేకిస్తూ ఫామ్ 7 వాడతారు.

జాబితాలో అర్హత లేని వ్యక్తి , ఎవరైనా చనిపోయిన వ్యక్తి ఓటును తొలగించడం, వయసు తక్కువగా ఉన్నవారు, పౌరసత్వం లేనివారు, శాశ్వతంగా అడ్రస్సు మార్చిన, లేదా నకిలీ గా నమోదైన పేర్లను తొలగించడానికి. ఫామ్ 7 ఉపయోగించాలి.

ఫామ్ 8 ఓటరు జాబితాలో ఉన్న వివరాలను సవరించడం లేదా చిరునామా మార్పు ఇప్పటికే పేరు ఉన్న, కొత్త చిరునామాకు మారిన ఫామ్8 ఉపయోగించాలి.

ఈ మూడు ఫామ్లు భారత ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాను సరైనదిగా మరియు నవీకరించబడినదిగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్థాయి. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు శ్రీనాథ్ యాదవ్,రామ్మోహన్,భాస్కర రెడ్డి,చెన్నారెడ్డి,ఉత్తమ రెడ్డి,మధుసూదన్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చారు....! -కంకర వేసి చేతులు దులుపుకున్న ఆర్అండ్‌బి

## -తారు జాడే లేదు... -దుమ్ముతో నరకయాతన -ద్విచక్ర వాహనదారుల అగచాట్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజల ఆగ్రహం, వరుస కథనాల ఒత్తిడితో ఎట్టకేలకు హిందూపురం బైపాస్ రహదారిపై ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. అయితే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన చోట, గుంతల్లో కంకర వేసి చేతులు దులుపుకున్నారు. రోజులు గడుస్తున్నా తారు పరచకపోవడంతో ఇప్పుడు గుంతల సమస్య దుమ్ము సమస్యగా మారి వాహనదారులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. గాలికి ఎగిసిపడుతున్న ధూళి ద్విచక్ర వాహనదారుల కళ్లలోకి దూసుకెళ్తుండటంతో రహదారి ప్రమాదాలకు వేదికగా మారుతోంది. పట్టుగూళ్ల మార్కెట్ కూడలి, ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట, మున్సిపల్ కార్యాలయం ముందు, రహమత్‌పురం సర్కిల్‌తో పాటు బైపాస్‌లోని పలు ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై విమర్శలు వెల్లువెత్తడంతో అధికారులు



హడావుడిగా కంకర వేసి గుంతలను పూడ్చారు. అయితే ఆ పనులు అక్కడితోనే ఆగిపోయాయి. కంకరపై తారు వేయకపోవడంతో రోడ్డంతా ధూళిమయంగా మారింది. వాహనాలు వెళ్లే ప్రతిసారి కంకర దుమ్ముగా మారి గాలిలో ఎగిరిపడుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, వృద్ధులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాల వల్ల ఎగిరే దుమ్ము కళ్లలోకి చేరి చూపు మందగించే పరిస్థితి నెలకొంది. కొన్ని క్షణాల పాటు ఏమీ కనిపించక వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని చెబుతున్నారు. అసంపూర్తి మరమ్మతుల కారణంగా కంకర రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోవడంతో ద్విచక్ర వాహనాలు జారిపడే ప్రమాదం కూడా పెరిగింది. శాశ్వత మరమ్మతుల స్థానంలో తాత్కాలిక ప్యాచ్‌వర్క్‌లతో కాలం వెళ్లదీస్తున్న ఆర్అండ్‌బి శాఖ నిర్లక్ష్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది ఇదే తంతు కొనసాగుతుండగా, కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చవుతున్నా నాణ్యమైన రహదారి మాత్రం అందుబాటులోకి రావడం లేదని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ప్రముఖ నాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలోని ప్రధాన బైపాస్ రహదారినే సరిచేయలేకపోవడం విమర్శలకు తావిస్తోంది. నాయకుల పర్యటనలు, అధికారుల సందర్శనలు ఉన్నప్పుడే హడావుడిగా కంకర వేసి తాత్కాలికంగా సమస్యను కప్పిపుచ్చడం తప్ప, శాశ్వత పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బి శాఖ కంకరతో సరిపెట్టే తాత్కాలిక చర్యలకు స్వస్తి పలికి, వెంటనే తారు పరచి మొత్తం బైపాస్ రహదారిని నాణ్యమైన విధంగా పునర్నిర్మించాలని వాహనదారులు, వ్యాపారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే నిత్యం ఎగిసిపడుతున్న దుమ్ము, చెల్లాచెదురైన కంకర, అసంపూర్తి మరమ్మతులు ఎప్పుడైనా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది.

# సత్సంబంధాలు, క్రమశిక్షణే విజయానికి పునాది

## -ఉన్నత ఫలితాలు సాధించాలి -ఫ్రెషర్స్ డేలో ప్రిన్సిపాల్ డాక్టర్ బ్రహ్మాచారి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమైనదని, సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య సత్సంబంధాలు, క్రమశిక్షణ ఉంటే విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని ఎల్ఆర్‌జీ నాయుడు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బ్రహ్మాచారి అన్నారు. పట్టణంలోని ఎల్ఆర్‌జీ నాయుడు జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తగా కళాశాలలో చేరిన జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ దేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మాచారి మాట్లాడుతూ, జూనియర్ విద్యార్థులు చదువులో ఎదురయ్యే సందేహాలను అధ్యాపకులతో పాటు సీనియర్ విద్యార్థుల సహకారంతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. మంచి మార్కులు సాధించడంతో పాటు సంస్కారం, విలువలు, క్రమశిక్షణను అలవర్చుకోవాలని చెప్పారు. సీనియర్ విద్యార్థులు తమ ప్రవర్తనతో జూనియర్‌లకు ఆదర్శంగా నిలవాలని, ఇంటర్మీడియట్‌లోని రెండేళ్లను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుని ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు.




ఎల్ఆర్‌జీ అకాడమీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య భవిష్యత్ ఉన్నత విద్యకు బలమైన పునాదన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, సమయపాలన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్, జూనియర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, వినోదాత్మక ప్రదర్శనలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలు తుగ్లక్ పాలనను గుర్తు చేస్తున్నాయి: కొమరా వెంకట నరసయ్య

## - రాజంపేట టీడీపీలో అంతర్గత విభేదాలపై అధిష్ఠానం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్ర రాజధానిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న మారుమూల ప్రకటనలు ప్రజల్లో అయోమయాన్ని సృష్టిస్తూ తుగ్లక్ పాలనను గుర్తు చేస్తున్నాయని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం మాజీ డైరెక్టర్, రాజంపేట నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య విమర్శించారు. మండలంలోని మాధవరం-1 గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు, ఎన్నారై చలపాటి చంద్ర నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకో



కుండా అవినీతి, అక్రమాలకు పాల్పడటంతో ప్రజలు వైఎస్సార్సీపీని 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పరిమితం చేశారని అన్నారు. మూడు రాజధానుల నుంచి విజయవాడే రాజధానిగా ఉండాలని భిన్నమైన ప్రకటనలు చేయడం ప్రజల్లో నవ్వులపాలవుతోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలపై పార్టీ నాయకులను బెదిరించే స్థాయికి జగన్ దిగజారారని ఆరోపించారు. రాజ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీ నాయకులను సమన్వయం చేయడంలో ఇన్‌చార్జి జగన్ మోహన్ రాజు విఫలమయ్యారని నరసయ్య పేర్కొన్నారు. సుండుపల్లె, నందలూరు, సిద్ధవటం, ఒంటిమిట్ట తదితర మండలాల్లో నాయకులు విడివిడిగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని అన్నారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతోనే విజయం సాధ్యమైందని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజంపేట నియోజకవర్గంలో అందరినీ కలుపుకుని వెళ్లగల సమర్థ నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తక్షణం జోక్యం చేసుకుని విభేదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, చలపాటి చంద్ర, పసుపులేటి బ్రహ్మయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి మురళీమోహన్, నూకల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

## -మున్సిపల్ కమిషనర్ ముని కుమార్

ప్రజాభూమి,పులివెందుల



18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి అని మున్సిప ల్ కమిషనర్ ముని కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లా కలెక్టరు, ఎన్నికల అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆదేశముల మేరకు ఎస్ ఐ ఆర్ లో భాగంగా పులివెందుల పురపాలక సంఘ పరిధిలో ని అన్ని స్వర్ణ వార్డు కార్యాలయములలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడానికి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, బిఎల్ఓ లు, ఆర్పీ లకు, అంగన్వాడీ టీచర్లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈనెల 4వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఉదయము 08.00 గం. నుండి సాయంత్రము 05.30 గం. వరకు నిర్వహిం చాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపా రు.కావున పులివెందుల పట్టణములో 18 సంవత్స రాల వయసు నిండిన వారు, ఓటు లేని వారు అందరూ ఓటరుగా నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 50 శాతం సబ్సిడీతో కంది విత్తనాలు

ప్రజాభూమి,పులివెందుల

మండలంలో కంది పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో కంది విత్తనాలు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి తెలిపారు. మండలంలోని రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో కంది విత్తనాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పులివెందుల మండలానికి 30 క్వింటాళ్ల కందులు మంజూరైనట్టు ఆయన తెలిపారు. నాలుగు కేజీల ప్యాకెట్లు పూర్తి ధర రూ 492 , ప్రభుత్వ సబ్సిడీ రూ 240 కాగా రైతు వాటా ఒక్కో ప్యాకెట్(4కేజీ ) కు రూ 252 చెల్లించవలెనని తెలిపారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి రైతుకు గరిష్టంగా 3 కంది విత్తన ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు. కంది సాగు చేయాలనుకునే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు .

# మతిస్థిమితం లేనిది నీకు, మీ అన్నకే అవినాష్ రెడ్డి

## -వైఎస్సార్ కు రాజకీయ భిక్ష పెట్టిందే ఆదినారాయణ రెడ్డి కుటుంబమే

## -పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నది సీఎం చంద్రబాబు ,ఆదినారాయణ రెడ్డి కాదు.అవినాష్ రెడ్డి నీకు, మీ అన్నకే మతిస్థిమితం లేదు. ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా పిచ్చి ప్రగల్భాలు పలుకుతున్నది మీరు, మీ అన్ననే అని రాష్ట్ర ప్రజలందరికీ అర్థం అవుతోంది. మీ వైఫల్యాలను, మీ భయాలను కప్పిపుచ్చుకోవడానికి ఆదినారా యణ రెడ్డి మీద చౌకబారు విమర్శలు చేయడం మానుకోండి.జమ్మలమడుగు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి వైఎస్ కుటుంబం రాజకీయ భిక్ష పెట్టిందని మాట్లాడే ముందు ఒక్కసారి గతం గుర్తుచేసుకో.. చరిత్ర పుటలు తిరగేసి చూసుకో అవినాష్ రెడ్డి. ఎవరికి ఎవరు భిక్ష పెట్టారో, ఎవరి అండతో ఎవరు పైకి వచ్చారో అసలు వాస్తవాలు అప్పుడు తెలుస్తాయి. ఆనాడు ఆదినారాయణ రెడ్డి కుటుంబం వేసిన రాజకీయ భిక్షతోనే, వారి మద్దతుతోనే వైఎస్సార్ ఎంపీగా గెలిచి రాజకీయాల్లో నిలబడగలిగాడన్న పచ్చి నిజం మర్చిపోకండి.ఈ వాస్తవం కడప జిల్లా ప్రజలందరికీ తెలుసు.అధికారం ఉంటే ఒకలా, లేకపోతే మరోలా ఉండేది మీరు.నిక్కర్ నారాయణ అంటూ మీరు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలు మీ దిగజారుడు రాజకీయాలకే నిదర్శనం. చరిత్ర ఏమాత్రం తెలియకుండా, కనీస అవగాహన లేకుండా మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతు న్నది నువ్వే. మీ అన్నకు ఎలాగూ మతిస్థిమితం లేదు, ఇప్పుడు నీకు కూడా అది సోకినట్లుంది. ఇప్పటికైనా చరిత్ర తెలుసుకుని, మాట్లాడు అవినాష్ రెడ్డి. ఆదినారాయణ రెడ్డి కుటుంబం గురించి, వారి స్థాయిని తగ్గించేలా మాట్లాడే అర్హత నీకు, మీ కుటుంబానికి లేదు అన్నారు.

# దేవస్థానంలో నాయిబ్రాహ్మణుల నియామకంలో జాప్యం తగదు

## - ఈవోకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో నాయిబ్రాహ్మణులు (భజంత్రీలు) నియామకంలో జాప్యం తగదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సుభాష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, దేవస్థానానికి వంద కోట్ల రూపాయలకుపైగా విలువైన ఆస్తులు, ఏటా గణనీయమైన ఆదాయం ఉన్నప్పటికీ గతంలో తొలగించిన నాయిబ్రాహ్మణులను ఇప్పటికీ నియమించకపోవడం సరికాదన్నారు. గత ఆరు నెలలుగా నియామకాలు చేపట్టాలని కోరుతున్నా అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. స్వామివారి నిత్య పూజా కైంకర్యాల్లో భజంత్రీలు తప్పనిసరిగా ఉండాల్సి ఉండగా, ప్రాకారోత్సవం రోజుల్లో మాత్రమే వారిని వినియోగించడం సమంజసం కాదన్నారు. దేవస్థానానికి చెందిన గదుల అద్దెల బకాయిల వసూళ్లు, ఆస్తుల పరిరక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హిందువుల మనోభావాలను గౌరవించి నాయిబ్రాహ్మణులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, రంగారెడ్డి, సురేష్, దశరథ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు విశ్వనాథరెడ్డి, చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

## సీసీ కెమెరాలతో నేరాలకు చెక్ - సాంకేతికతో ప్రజల భద్రత బలోపేతం - డీఎస్పీ మురళి నాయక్

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను శనివారం ఇంటర్ విద్యార్థులు సందర్శిం చారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళి నాయక్ విద్యార్థులకు కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరు, సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలా స్పందిస్తారనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతను సమర్థంగా వినియోగించడం ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని ఆయన వివరించారు. విద్యార్థులు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగా లని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని ఆధునిక సాంకేతిక వ్యవస్థలను విద్యార్థులకు చూపించి వాటి వినియోగంపై వివరించారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా జరిగిందో ఈ సీసీ కెమెరాల ద్వారా చూడవచ్చు అన్నారు. ఈ సీసీ కెమెరాలు ఉండడం వలన ఆకతాయిల అల్లర్లు అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ శ్రీరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం

## ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం

## - ప్రజాదర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ,పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి,సంక్షేమంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసు కుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# 19 ఏళ్లుగా సేవలు.. రెగ్యులరైజ్ చేయాలి

## గురుకుల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి

ప్రజా భూమి తొండూరు జూలై 04 : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2007 నుంచి పనిచేస్తున్న 730 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని సాంఘిక సంక్షేమ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్-ఏపీ విజ్ఞప్తి చేసింది. శనివారం సంఘం ప్రతినిధులు పులివెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డిని తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా కాంట్రాక్టు టీచర్స్ మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జీవో ఎంఎస్ నెం. 59, తేదీ 10-08-2007 ప్రకారం తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇదే నోటిఫికెషన్ ద్వారా నియమితులు అయిన తెలంగాణ కాంట్రాక్టు టీచర్స్ వారు రెగ్యులర్ అయ్యారు. కానీ మన రాష్ట్రం లోని 730 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు అలాగే మిగిలిపోయారు. అందులోను 60 శాతం మంది ఉద్యోగ వయో పరిమితికూడా దాటిపోయారని, ఈ ఉద్యోగాన్నే నమ్ముకొని 17 సంవత్సరాలు ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2007 వరకు 5 సంవత్సరాలు పూర్తి చేసిన కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేశారు. అప్పటి నుంచి మిగిలిన 730 మంది అలాగే ఉన్నారు సోసైటీ లో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా నే ఉన్నారు. తమను వెంటనే రెగ్యులర్ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు టీచర్స్ పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ రెండో విడత కౌన్సిలింగ్

## - ఆర్జీయూకేటి రిజిస్ట్రార్ ఆచార్య అమరేంద్ర కుమార్

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జీయూకేటి యూజీ-26 అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి ఆర్కేవ్యాలి, ఒంగోలు ట్రిపుల్ ఐటీల రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఆర్జీయూకేటి రిజిస్ట్రార్ ఆచార్య అమరేంద్ర కుమార్ వెల్లడించారు. శనివారం ట్రిపుల్ ఐటీ సెంట్రల్ లైబ్రరీలో ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆర్కేవ్యాలి క్యాంపస్ మిగిలిన ఉన్న 8 సీట్లకు ఇద్దరు విద్యార్థులు హజరై అడ్మిషన్లు పొందారు. అలాగే ఒంగోలు క్యాంపస్ మిగిలిన ఉన్న 436 సీట్లకు, 320 మంది విద్యార్థులు హజరై అడ్మిషన్లు పొందారు. మిగిలిన సీట్లకు మూడో విడత కౌన్సిలింగ్ ప్రక్రియ త్వరలోనే ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆచార్య అమరేంద్ర కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేవ్యాలి డైరెక్టర్ జి.విజయ్ ప్రకాష్, ఆయా క్యాంపస్ లో పరిపాలన అధికారులు డా. పి. రవికుమార్, ఎన్. చంద్రశేఖర్, అకాడమీక్ డీన్ రమేష్ కైలాస్, రూపస్ కుమార్, స్టూడెంట్ వెల్ఫేర్ డా. జీ. వెంకటేష్, అసోసియేట్ డీన్లు రాఘవరెడ్డి, నవీన్, ఉదయశ్రీ, హుస్సేన్, తిలక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. దీప్తి, అధికారులు బిన్నీ, ఓబయ్య, కోనప్ప, రాము, భాస్కరయ్య, పెద్దన్న, పిఆర్ఓ డా.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట సమీపంలోని ఏపీఎస్పీ 11వ పోలీసు బెటాలియన్‌లో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ, ఇన్‌చార్జి కమాండెంట్ ప్రభు కుమార్ ఆదేశాల మేరకు జయంతి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సాధన కోసంసాయుధ పోరాటాన్ని ఎంచుకుని ప్రాణ త్యాగం చేసిన మహావీరుడు అల్లూరి సీతారామరాజుదేశభక్తికి చిరస్మరణీయమైన ఆదర్శమని కొనియాడారు. ఆశయాలు, దేశసేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మందగిరి శనీశ్వరునికి విశేష పూజలు.. పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై కనుమలోపల్లి సమీపంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ మందగిరి శనీశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు, తైలాభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం కావడంతో ఒంటిమిట్ట, కడప, నందలూరు, అట్లూరు తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సిద్ధవటం సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ, వివిధ సమస్యల నివారణ, శని దోష పరిహారం కోసం వచ్చిన భక్తులకు తైలాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం రోజంతా భక్తుల రాకపోకలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో విశేష పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై జేఎంజే కళాశాల సమీపంలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం మూలవిరాట్, ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, కుంకుమార్చన, పంచామృత అభిషేకం తదితర ప్రత్యేక సేవలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు డీటీసీ పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ పోలీసు సిబ్బంది, ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దేవుళ్ల విగ్రహాల పేరుతో ప్రభుత్వ భూముల ఆక్రమణ యత్నం

## - ఫిర్యాదుతో రంగంలోకి అధికారులు.. తవ్వకాలకు బ్రేక్




ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కనుమలోపల్లి రెవెన్యూ సర్వే నంబర్ 70/3లో ప్రభుత్వ భూమి, కొండ, పోరంబోకు, వంకలను దేవుళ్ల విగ్రహాల పేరుతో ఆక్రమించేందుకు యత్నించిన ఘటన వెలుగులోకి వచ్చింది. కడప-చెన్నై జాతీయ రహదారిపై శనీశ్వర స్వామి ఆలయం సమీపంలో కడపకు చెందిన ఓ వ్యక్తి జేసీబీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ ఆదేశాలతో సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి తవ్వకాలను నిలిపివేశారు. రెవెన్యూ, అటవీ శాఖల సంయుక్త సర్వే పూర్తయ్యే వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించారు. ఈ విషయంపై వీఆర్వో హరికృష్ణ మాట్లాడుతూ, సర్వే నంబర్ 70/3 భూ వివాదంలో ఉన్నందున తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు పనులు నిలిపివేసినట్లు తెలిపారు. స్థలాన్ని పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

ప్రజాభూమి,పులివెందుల




ఎస్ఐఆర్ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చెయ్యాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి,ఆర్డిఓ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ లు అన్నారు. శనివారం పట్టణంలో ని ఎస్ఐఆర్ కార్యక్రమం పై నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులను మున్సిపల్ స్పెషల్ అధికారి చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల వివరాలు, ఓటర్లు నమోదు వివరాలు, ఓటర్లు నమోదు చేసిన ఫారాలు,ఆన్లైన్ విధానం గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించి, కార్యక్రమమును విజయ వంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజలు కూడా ప్రత్యేక క్యాంపులలో ఎస్ఐఆర్ కార్యక్రమం పై అపోహలు ఉంటే తెలుసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సచివాలయ సిబ్బంది,బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

## -అంగన్వాడి పిల్లలకు నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించాలి

## -ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు మెనూ ప్రకారం క్రమం తప్పకుండా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలి అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశించారు.పట్టణంలోని యర్రగుడిపల్లె--2 లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందుతు న్న సౌకర్యాలు, పౌష్టికాహార పంపిణీ తీరును ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని విద్యార్థుల హాజరు పట్టికను,ఇతర రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం క్రమం తప్పకుండా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు.కేంద్రానికి వచ్చే పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆహ్లాదకరమైన వాతావ రణం కల్పించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు.

# మడిబాక గ్రామం చుట్టు ప్రక్కల పోల్లాల్లో మోటార్ స్టార్టర్ల చోరీకలకలం - కన్నీటి పర్యంతమైన రైతులు

ప్రజాభూమి ప్రతినిధి ఏర్పేడు
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు మండలం మడిబాక గ్రామం చుట్టుప్రక్కల ఉన్న రైతుల పొలాల్లో అమర్చిన విద్యుత్ మోటార్ స్టార్టర్లను గుర్తు తెలియని దుండగులు చోరీ చేయడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే రాత్రి 29 స్టార్టర్లు వరకు చోరీకి గురైనట్లు బాధిత రైతులు తెలిపారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు స్టార్టర్ బాక్సులు ఖాళీగా ఉండడం, విడిభాగాలు పొలంలో చెల్లాచెదురుగా పడి ఉండడం చూసి కన్నీరు పెట్టుకున్నారు. పంటలకు నీరందించే సమయంలో ఈ చోరీ జరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక స్టార్టర్ విలువ రూ.5600 వరకు ఉంటుందని, దీంతో





ఒక్కొక్కరికి వేల రూపాయల నష్టం వాటిల్లిందని వాపోయారు.ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు పెరిగి అప్పుల్లో కూరుకుపోయాం. పంట చేతికొచ్చే సమయంలో స్టార్టర్లు ఎత్తుకెళ్లారు. కొత్తవి కొనే స్థోమత లేదు. పొలం ఎండిపోతే ఏం చేయాలి" అని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.ఇది వరలో చెల్లూరు,వీణ పుత్తూరు లో 15 స్టార్టర్లు దొంగలించబడడం ఈ ఘటన జరిగి 10 రోజులకే ఇలా జరగడం చూసి రైతులు కన్నీటి పర్యంతమైయ్యారు. ఈ ఘటనపై బాధిత రైతులుచరవాణి ద్వారా స్థానికఏర్పేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఒకే రోజు రాత్రి మడిబాక గ్రామంలో 29 స్టార్టర్లు చోరీ కావడంతో ఇది వ్యవస్థీకృత ముఠా పనే అయి ఉంటుందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వ్యవసాయ మోటార్లకు అమర్చే స్టార్టర్ల చోరీలు ఇటీవల పెరిగిపోయాయని, రాత్రి వేళల్లో పోలీసు గస్తీ పెంచాలని, నిందితులను త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని రైతులు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధితిరుపతి,
స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ వి.సి హాల్ నందు ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి అని ఈయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలు, సాహసాలు భావితరాలకు ఆదర్శమని అన్నారు.





సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని తెలిపారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1922--1924 మధ్య జరిగిన రంపా (మన్యం) తిరుగుబాటుకు నాయకత్వం వహించి బ్రిటిష్ పాలనకు సవాలు విసిరారని అన్నారు. గిరిజనుల హక్కులు, అడవి జీవన విధానాల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రజల ప్రేమాభిమానాలను చూరగొన్న ఆయనను "మన్యం వీరుడు" అని గౌరవంగా పిలిచే వారన్నారు. స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. యువత అల్లూరి సీతారామరాజు ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సేవాభావంతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# డాక్టర్ వై ఎస్ ఆర్ ప్రాంతీయ ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ , డా. వై. ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. ధనుంజయ రావు ఆచార్య ఎన్.జి.రంగా, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. పి.వి. సత్యనారాయణ మరియు శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. జె.వి. రమణ ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం, తిరుపతిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం, తిరుపతి (రాయలసీమ జోన్) సహ పరిశోధన సంచాలకులు డా. బి. గోవింద రాజులు మరియు ఆయన శాస్త్రవేత్తల బృందం కొనసాగుతున్న పరిశోధనా కార్యక్రమాలు, నిమ్మ మరియు బత్తాయి పంటల యొక్క నర్సరీ, నాణ్యమైన బత్తాయి రకం 'సాత్గుడి'





యొక్క బడ్ స్టిక్ ఉత్పత్తి కోసం ఏర్పాటు చేసిన స్క్రీన్ హౌస్ సదుపాయం గురించి గౌరవ అతిథులకు వివరించారు. బుడితి రాజశేఖర్ ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం సిబ్బందితో పరస్పరం చర్చించి, డా. వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన బత్తాయి రకం 'సాతుడి' బంగ్నును ఇతర నర్సరీల బడ్లింగ్స్ క్షేత్ర స్థాయిలో తులనాత్మక అధ్యయనం చేయాలని, అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను నర్సరీ వ్యాపార వైపు ప్రోత్సహించాలని సూచించారు. డా. కె. ధనుంజయ రావు గౌరవ ఉపకులపతి, డా. వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నిమ్మ, బత్తాయి పంటలపై పరిశోధన కార్యక్రమాలు చేపట్టాలని శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేశారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్గా అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని నాణ్యమైన నిమ్మ మరియు బత్తాయి మొక్కల ఉత్పత్తిని విస్తరించాలని సూచించారు. అలాగే ఎల్-నినో పరిస్థితుల్లో రైతులకు అవసరమైన సూచనలు అందించాలని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఎస్ పెట్లూరు అధిపతి డా. రామయ్య, ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా. కే.సీ. భాను మూర్తి, డా. యల్, రింజిత్ కుమార్ మరియు డా. యం, సునిల్ కుమార్, అలాగే ఆర్.హెచ్. ఆర్.యస్, మరియు ఆర్. ఏ.ఓ, తిరుపతి బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులతో ముచ్చటించిన రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
శనివారం తిరుపతిలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతోనూ రీడర్స్ తోను ప్రత్యేకంగా సమావేశమైన ఉమ్మడి చిత్తూరు జిల్లా చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి. సమావేశంలో చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆలోచన మేరకు విద్యామంత్రి నారా లోకేష్ గ్రంథాలయాలు పటిష్టపరిచి వాటిని పాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేయాలని లక్ష్యముతో పని చేస్తూ ఉన్నారని చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు అదేవిధంగా సరస్వతి దేవి నిలయాలైన గ్రంథాలయాలను విజ్ఞాన బాండాగరాలగా తీర్చిదిద్ది రీడర్స్ కు కాంపిటేటివ్ విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు ఈరోజు బడ్జెట్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఆన్ డిమాండ్ బుక్స్



ని అందించాలని 15 లక్షల రూపాయల్ని కేటాయించడం జరిగింది వాటికి సంబంధించిన అనుమతులు అంతా కూడా జిల్లా గ్రంథాలయ సంస్థకు రావడం జరిగింది కొద్ది రోజుల్లోనే ఆ యొక్క పుస్తకాలను విద్యార్థులకు అందుబాటు లెక్క తీసుకొస్తామన్నారు ఇక మీకు ఏమన్నా సౌకర్యాలు కావాలన్నా మీ ద్వారా తెలుసుకోవాలని లక్ష్యముతో ఈరోజు ఈ యొక్క ప్రత్యేక సమావేశాన్ని మీతో ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ అన్నారు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యా విద్యార్థులను చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి గ్రంథాలయంలో మీకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి మరి మీకు అన్ని విధాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాలని వారిని అడిగి తెలుసు కున్నారు ప్రతి మూడు నెలలకు ఒకసారి మీతో ప్రత్యేకంగా సమావేశం అవుతున్న విషయాన్ని వారికి తెలియపరిచారు అదేవిధంగా గ్రంథాలయాల్లో మీకు అవసరమైన పుస్తకాలని మీ ద్వారానే తెలుసుకుంటామని కూడా చైర్మన్ అన్నారు పలువురు కామిటేటివ్ ప్రిపేరయ్య విద్యార్థులు వారి ఆలోచనలను చైర్మన్ తో పంచుకున్నారు అదేవిధం గా ఎనిమిదో తారీకు జిల్లా స్థాయి ఉన్నటువంటి బడ్జెట్ సమావేశాల్లో మరో 10 లక్షలు నిధులతో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ఉపయోగపడేటటువంటి పుస్తకాలు కొనుగోలు కూడా ప్రతిపాదించి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కి పంపుతామనే విషయాన్ని తెలియపరుస్తున్నామని చైర్మన్ అన్నారు ఈరోజు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు. మంత్రివర్యులు నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ ని ప్రకటించడం జరిగింది దానిలో పదివేల 160 ఉద్యోగాలని నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో గ్రంథాలయాలు కూడా 100 ఉద్యోగాల్ని ప్రకటించినటువంటి ప్రభుత్వం ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చైర్మన్ అంటూ మరి అటువంటి జాబ్ క్యాలెండర్ ని మీరు సక్రమంగా ఉపయోగించుకొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా గ్రంథాలయాల్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలను ఏర్పాటు చేసే దాంట్లో ముందు ఉంటామనే విషయాన్ని తెలియ పరుస్తున్నామన్నారు అదేవిధంగా గతంలో కూడా గ్రంథాలయాల ద్వారా డీఎస్సీ ఉద్యోగాలు కానిస్టేబుల్ ఉద్యోగాలు గ్రూప్ సర్వీస్ ఉద్యోగాలు పొందినటువంటివారు ఎంతోమంది ఉన్నారనే విషయాన్ని తెలియపరుస్తున్నామన్నారు ఆ విధంగా గ్రంథాలయాలని నిరుద్యోగ యువత విద్యార్థులు ఉపయోగించుకోవాలని చైర్మన్ కోరారు ఈ కార్యక్రమంలో చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు తిరుపతి ప్రధమ శ్రేణి గ్రంథాలయ అధికారి మీనా కుమారి పెద్ద ఎత్తున విద్యార్థులు రీడర్స్ పాల్గొన్నారు.

# రేణిగుంట ప్రభుత్వ పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి
రేణిగుంట.
శనివారం రేణిగుంట బాలురు మరియు బాలికల పాఠశాలల్లోని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు 129వ జయంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ సభల్లో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు




ఓ.వెంకట రమణ మాట్లాడుతూ " మన్యం వీరుడు ఆదివాసుల పాలిట దైవంగా మారిన అల్లూరి సీతారామరాజు సంకల్పాన్ని సాహసాన్ని త్యాగానిరతిని నేడు మనం గుర్తుచేసుకోవడం, ఆచరించడం ఎంతో అవసరం.బ్రిటిషు వలసవాదుల క్రూరదోపిడీ పరిపాలనకు వ్యతిరేకంగా ఆదివాసుల తిరుగుబాటుకు నాయకత్వం వహించి బ్రిటిష్ ప్రభుత్వ నాయకత్వాన్ని గడగడలాడించిన, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. గిరిజనుల చెడు వ్యసనాలను, మద్యంను మాన్పించి చదువు చెప్పించాడు అల్లూరి సీతారామరాజును బందించి కాల్చి తుపాకులతో కాల్చి చంపారన్నారు. మన్యం ప్రాంతాలలో ఆదివాసుల చైతన్యానికి, గిరిజనుల హక్కుల పోరాటాలకు, అనుకూల చట్టాలు రావడానికి కారణమైన,సీతారామరాజు"అనితెలిపారు.ఈ కార్యక్రమంలో బాలురు పాఠశాల హెచ్ఎం శంకరి , సోషల్ టీచర్ ఇమామ్ ఖాన్ గర్ల్స్ హై స్కూల్ తెలుగు టీచర్లు భారతి , ఉమా మహేశ్వరి, జనవిజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కుప్పస్వామి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి: భాస్కర్‌పేట మున్సిపల్ హైస్కూల్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్ప, గైడ్ ఇన్‌చార్జ్ నాగజ్యోతి, రాణి, ఏపీజే అబ్దుల్ కలాం ఓపెన్ ట్రూప్ స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్ అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్ఞానప్ప మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరంలో విశిష్ట పాత్ర పోషించిన మహానాయకుడని, ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.




## వి. బి. జీ. రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవ సభ విజయ సదస్సు కార్యక్రమం ఘనంగా నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి రైల్వేకోడూరు
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేటలో జూలై 2న నిర్వహించిన వి.బి.జి. రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవ సభ విజయవంతమైన సందర్భంగా శుక్రవారం రైల్వే కోడూరు టీడీపీ కార్యాలయంలో విజయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, బీజేపీ నాయకులు గడ్డం చెంగల్ రాజు, సాయం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, సభను చారిత్రాత్మక విజయంగా నిలిపిన రైల్వే కోడూరు ప్రజలకు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే కోడూరు అభివృద్ధికి సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్, పట్టణ అండర్ డ్రైనేజీ వ్యవస్థ, చిట్వేలు ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్ భవనానికి నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. అలాగే రైల్వే కోడూరు--వెంకటగిరి రహదారికి అటవీ అనుమతులు పూర్తి చేసి 2028లోపు పూర్తి చేస్తామని, గాలేరు--నగరి కాలువను పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం నియోజకవర్గానికి గొప్ప వరమని పేర్కొన్నారు.

## టైర్ల షాపుపై దొంగల కన్ను.. నగదు, డీవీఆర్‌తో పరార్ -- రూ.లక్ష మేర నష్టం




ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట
సూళ్లూరుపేట జాతీయ రహదారిపై ఉన్న ఓ టైర్ల దుకాణంలో శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణంలోకి ప్రవేశించిన దుండగులు నగదుతో పాటు సీసీటీవీ డీవీఆర్‌ను కూడా అపహరించారు. దీంతో చోరీకి సంబంధించిన ఆధారాలను చెరిపివేసే ఉద్దేశంతోనే డీవీఆర్‌ను తీసుకెళ్లినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనలో నగదు, డెస్క్‌లో ఉన్న ఇతర సామగ్రి కలిపి సుమారు రూ.లక్ష మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ, అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## రాజముద్రతో కూడిన, పట్టాదారు పాసు పుస్తకం రైతులకుపంపిణీ




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం రేణిగుంట మండలం, జైపాల్యం పంచాయతీ పరిధిలోని, నల్ల పాలెం గ్రామంలో రైతుల మధ్య ఘనంగా నిర్వహించిన రేణిగుంట తాసిల్దారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి చేతుల మీదుగా అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల భూములకు, భద్రతతోకూడిన భరోసా ఉంటుందని తెలిపారు.రీ సర్వే ప్రాజెక్టు వలన రైతుల భూముల యొక్క పాసుపుస్తకాలను , ఎవరు తారుమారు చేయలేరని తెలిపారు.రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బృందమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల తాసిల్దార్ శ్రావణ్ కుమార్, మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, సీనియర్ నాయకులుచెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, మార్కెట్ చైర్మన్ చెంచయ్యనాయుడు , సింగల్ విండో భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు, రైతులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరుగా, రెండేళ్లు విజయవంతంగా,పూర్తి చేసిన డాక్టర్ వెంకటేశ్వర్




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి జిల్లా కలెక్టర్‌గా రెండేళ్ల పాటు విశిష్ట సేవలందించిన డాక్టర్ వి.ఎస్. వెంకటేశ్వర్,ను జిల్లా కలెక్టరేట్ చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, కలెక్టరేట్ సిబ్బంది, రెవెన్యూ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, భావి బాధ్యతల్లోమరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చదువుల యువరాజుకు పట్టాభిషేకం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
బీపీ అగ్రహారం నందు సాధారణమైన మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి లో రెండవ ర్యాంకు సాధించినటువంటి సి ఏ హర్షవర్ధన్ s/o ఆనంద్ ను ఘనంగా సన్మానించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న విద్యాసంస్థలకు మరియు కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చినటువంటి హర్షవర్ధన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులు నిరంతరం భవిష్యత్తుపై కాంక్షతో చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగ అధ్యక్షురాలుగా పి. జ్యోతి



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం
తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం కే కేవీపురం గ్రామానికి చెందిన పంచవతి జ్యోతిని బీసీ మహిళా విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షురాలుగా రాష్ట్ర బీసీ సంఘం నియమించింది. పంచవద్ద జ్యోతిని మండలంలోని బీసీ నాయకులతో పాటు తిరుపతిలోని పలువురు బిసి మహిళలు ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బిసి సంఘం అభివృద్ధికి, వెనకబడిన తరగతుల ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నాకు ఈ పదవి వచ్చినందుకు బీసీ సంఘం నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని బీసీ అభివృద్ధికి నా సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు



# విద్యార్థుల క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న ప్రిన్సిపాల్ రూపాదేవి కి జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నియోజకవర్గం, శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ సెకండ్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ రూపాదేవి జన్మదిన వేడుకలు పాఠశాల ఆవరణలో అత్యంత ఘనంగా, సంతోషకర వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకకు శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం సురేష్ చరవాణి ద్వారా ప్రిన్సిపాల్ రూపాదేవి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఏవో సురేష్ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు వెల్లువెత్తించారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ, రూపాదేవి పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. "ప్రిన్సిపాల్ రూపాదేవి కేవలం ఒక అడ్మినిస్ట్రేటర్ మాత్రమే కాదు, ఒక నిజమైన నాయకురాలు. తమ విధి నిర్వహణలో చూపిస్తున్న అంకితభావం, నిబద్ధత అందరికీ ఆదర్శం. ముఖ్యంగా విద్యార్థులలో క్రమశిక్షణను అలవర్చడంలో ఆమె చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయం" అని ఆయన కొనియాడారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, డ్రైవర్లు, క్లీనర్లు, ఆయాలు, సెక్యూరిటీ గార్డులు మొదలుకొని ప్రతి ఒక్కరినీ ఒక కుటుంబ సభ్యునిలా కలుపుకుని, పాఠశాల ఆవరణం మొత్తాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత క్రమశిక్షణాయుతంగా ముందుకు తీసుకువెళుతున్న తీరు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతోందని ఆయన ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ప్రియమైన ప్రిన్సిపాల్ కి కేక్ కట్ చేయించి, స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాల్గొని, పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రిన్సిపాల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రూపాదేవి సమర్థవంతమైన నాయకత్వంలో శ్రీ చైతన్య స్కూల్ సెకండ్ బ్రాంచ్ మరిన్ని విజయాలు సాధించాలని, ఆమె ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఏజీఎం సురేష్, సిబ్బంది అందరూ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, కుటుంబ సమేతంగా జరిగింది.



# ఓటర్లు ఎన్యూమిరేషన్ ఫారాలు బిఎల్ఓలకు అందజేయాలి -ఏఈఆర్ఓ పులిరాం సింగ్

## గ్రామాలలో విస్తృతంగా సర్ పై అవగాహన, పరిశీలన.





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

గ్రామాలలో ఓటర్లకు బి ఎల్ వో లు ఇచ్చిన ఎన్యూమిరేషన్ పారాలలో పూర్తి సమాచారాన్ని నింపి ఫోటో అతికించి బిఎల్వోలకు అందించి ఓటు హక్కు పొందాలని మండల సహాయ ఎన్నికల అధికారి పులిరాం సింగ్ కోరారు. శనివారం మండలంలోని అనుపల్లె, గోకులాపురం, కొత్త వేపకుప్పం, బొప్పరాజు పల్లి, నూతుగుంటపల్లి గ్రామాలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించి, సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వో లు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ -2026 సర్వేను వేగవంతంగా పారదర్శకంగా నిర్వహించి ప్రగతిని పెంచాలన్నారు. రామచంద్రాపురం మండలంలో 12523 ఎన్యూమిరేషన్ పారాలను సర్ యాప్ లో డిజిటలైజేషన్ చేశామని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో బిఎల్వోలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామం నుండి శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు, మరణించిన, నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 నిర్వహణలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సర్వే నిర్వహించాలన్నారు. తప్పులు తడకలు లేని ఓటర్ల జాబితా తయారు చేయడానికి ఓటర్లు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాల వయసు నిండిన కొత్తవారికి ఓటు హక్కు కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు తొమ్మిది రోజులు మాత్రమే ఉందని. ఓటర్లందరూ ఎన్యుమరేషన్ పారాలను త్వరితగతిన బి ఎల్ వో లకు అందజేయాలన్నారు. బి ఎల్ వో లు ఓటర్ల సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేసి ఓటర్ యొక్క ఓటు హక్కును పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు షాహిజ, గీత, వినీత, అల్లా భాష బండారుపల్లి గీత తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత సమాజమే లక్ష్యం.. గాజులపెళ్లూరులో విస్తృత క్షయవ్యాధి స్క్రీనింగ్ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలో దేశాన్ని క్షయవ్యాధి (టీబీ) రహిత భారతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "టీబీ ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విస్తృత స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆలత్తురు కొత్తకండ్రిగ కనమనంబేడు పెద్దపాళువీడు గాజులపెళ్లూరు గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో 14 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రెండు వారాలకు పైగా దగ్గు జ్వరం కఫంతో పాటు రక్తం పడటం నడిచినప్పుడు ఆయాసం, బరువు తగ్గడం, ఛాతీలో నొప్పి వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని వైద్య అధికారులు సూచించారు. అలాగే బీపీ, మధుమేహం ఉన్నవారు, టీబీ రోగులతో నివసించే కుటుంబ సభ్యులు, మద్యం సేవించేవారు, హెచ్ఐవీ బాధితులు, మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు కూడా ఈ పరీక్షలు చేయించుకోవడం అవసరమని తెలిపారు. గ్రామాలకే ఎక్స్రే వాహనాన్ని తీసుకువెళ్లి, సాంకేతిక నిపుణుల సహాయంతో ఛాతీ ఎక్స్రేలు తీసి టీబీని నిర్ధారిస్తున్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు పూర్తిగా ఉచిత చికిత్స అందించి, వ్యాధి పూర్తిగా నయం అయ్యేలా చర్యలు చేపడుతున్నారు. అలాగే ఇతరులకు వ్యాపించకుండా అవగాహన కల్పిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం గాజులపెళ్లూరు గ్రామంలో ఈ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ రామకృష్ణ పాల్గొని ఎక్స్రే పరీక్షలను పర్యవేక్షించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఎస్ఐ నుంచి ఎస్సైగా నారాయణమూర్తి పదోన్నతి

## సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నారాయణమూర్తికి ఎస్సైగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండల ప్రజలకు ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.ఎన్ కండ్రిగ మండలంలో విధులు నిర్వహించిన కాలంలో నారాయణమూర్తి ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపడంతో పాటు పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని పలువురు కొనియాడారు. పదోన్నతి పొందిన సందర్భంగా శ్రీకాళహస్తి సిఐ, తొట్టంబెడు మండల ఎస్సై శ్రీకాళహస్తి రూరల్ ఎస్సై సహచర పోలీసు సిబ్బంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు ఆయనను పుష్పగుచ్ఛాలతో అభినందించి శాలువాతో సత్కరించారు. ఎస్సైగా కొత్త బాధ్యతల్లో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సహకరించిన ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది మరియు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.




# రాయలసీమ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## -గూడూర్ ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

రాయలసీమ అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడులపై క్యాంప్ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించిన...డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీడియాతో మాట్లాడుతూ..నాడు కరువు కాటకాలు, వలసలంటే గుర్తుకు వచ్చే రాయలసీమ... నేడు పెట్టుబడులు, పరిశ్రమల ప్రధాన కేంద్రంగా రూపాంతరం చెందింది. మా నాయకుని ప్రత్యేక చొరవ, మంత్రి నారా లోకేష్ మిషన్ రాయలసీమ విజన్ ప్రణాళికలు ఈ 24 నెలల పాలనలో సీమ ముఖచిత్రాన్నే మార్చి వేశాయి. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల్లో మూడోవంతు రాయలసీమ ప్రాంతాలకే తరలి రావడం... వచ్చిన ఉద్యోగాల్లో సింహభాగం ఇక్కడి యువతకే ప్రభుత్వం కల్పిస్తోంది. రెండేళ్లలో రాయలసీమకు రూ.4.58 లక్షల కోట్ల పెట్టుబడులు 2.76 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టాం. రాయలసీమ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష ఉక్కు పరిశ్రమకు రూ.16,350 కోట్లతో సిఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. జె ఎస్ డబ్ల్యూ సంస్థ పూర్తి గ్రీన్ ఎనర్జీతో మొదటి దశలోనే రూ.4500 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతంది. 2028 నాటికి పూర్తై రాయలసీమ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు వెళ్తుంది. ఐదేళ్లలో రెండు సార్లు కడప ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసిన గత ముఖ్యమంత్రి కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మించకుండా నేడు క్రెడిట్ చోరీకి పాల్పడడం సిగ్గుచేటు. రాయలసీమను రాయల్ సీమగా మార్చడమే ఎన్డీయే లక్ష్యంగా పాలన సాగిస్తున్నాం. లక్ష కోట్లతో చేపట్ట బోయే మిషన్ రాయలసీమ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కాబోతోంది. రాయల్ ఎన్ ఫీల్డ్, క్యారియర్, ఎల్జీ, రిలయన్స్ సీమకే వచ్చాయి.రాయలసీమను రాయల్ సీమగా మార్చేశాం. అప్పుడు కియా...ఇప్పుడు రాయల్ ఎన్ ఫీల్డ్ కంపెనీని రాయలసీమకు తీసుకొచ్చాం. డ్రిప్ ఇరిగేషన్లో రాయలసీమను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాం. రెండేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులకు రూ.12,484 కోట్లు ఖర్చు చేశాం. కర్నూలు, నంద్యాల జిల్లాల సోలార్, విండ్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నాం.రూ.12 లక్షల కోట్ల బడ్జెట్లో రూ.2 వేల కోట్లు కూడా ఐదేళ్లలో ఖర్చు. చేయలేదు. అనంతపురంలో 6,400 మందికి ఉపాధి ఇవ్వాల్సిన జాకీ దుస్తుల పరిశ్రమ వేరే రాష్ట్రానికి తరలిపోయింది. తిరుపతిలో పెట్టాలనుకున్న రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ మెగా ప్రాజెక్టును రద్దు చేసుకుని, భూములు వెనక్కి ఇచ్చేసింది. అనంతపురంలో కియా కార్ల ప్లాంట్కు విడిభాగాలు అందించే 19 అనుబంధ సంస్థలకు సంబంధించిన యూనిట్లు వెనక్కి వెళ్లాయి. ఇలా ఐదేళ్ల పాలనలో రాయలసీమ అభివృద్ధి కుంటు పడేలా గొడ్డలి పార్టీ పాలన సాగిస్తే... నేడు కూటమి ప్రభుత్వం రెండేళ్ళల్లోనే రాయలసీమ ముఖచిత్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చి వేసింది.

# ఆంధ్రుల ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ప్రతీక అల్లూరి సీతారామరాజు

## టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా 129వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

అల్లూరి త్యాగం, ధైర్యం, దేశభక్తి యువతకు శాశ్వత స్ఫూర్తి -- ముఖ్య వక్త ఆర్. మోహన్‌రావు నాయుడు. స్వాతంత్ర్య సమర చరిత్రలో చెరగని ముద్ర వేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని మన్యం జిల్లా సీతంపేటకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఆర్. మోహన్‌రావు నాయుడు పేర్కొన్నారు. టీటీడీ సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో శనివారం ఉదయం అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో, దేశభక్తి భావాలతో ఘనంగా నిర్వహించారు.





గిరిజన హక్కుల కోసం వీరోచిత పోరాటం

ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న మోహన్‌రావు నాయుడు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులు తీవ్ర దోపిడీ, అణచివేత, అన్యాయాలకు గురయ్యారని తెలిపారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో గిరిజనులకు అండగా నిలిచిన అల్లూరి సీతారామరాజు వారిని ఏకం చేసి, దురలవాట్లకు దూరం చేసి, యుద్ధ విద్యలు, గెరిల్లా పోరాట పద్ధతుల్లో శిక్షణ ఇచ్చి బ్రిటిష్ పాలకులను ధైర్యంగా ఎదుర్కొన్న మహోన్నత నాయకుడని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి ప్రతి యువకుడికి మార్గదర్శకమని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సేవా స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలి – – డిప్యూటీ ఈవో ఆనందరాజు

టీటీడీ సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో శ్రీ ఆనందరాజు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు తన అసమాన త్యాగం, వీరోచిత పోరాటంతో మన్యానికి చిరస్థాయి కీర్తిని తీసుకువచ్చారని అన్నారు. ఆయన సేవా స్ఫూర్తిని ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం గర్వకారణమని తెలిపారు.

ధైర్యసాహసాలకు ప్రతిరూపం చీఫ్ ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు

టీటీడీ చీఫ్ ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సాయుధ పోరాటం ద్వారా మన్యం ప్రజల హక్కులను కాపాడుతూ చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. నేటి యువత ఆయన ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని జీవితంలోని ప్రతి సవాలును ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో నివాళులు

అంతకుముందు టీటీడీ సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అన్నమయ్య విగ్రహానికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పలువురు టీటీడీ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు అల్లూరి జీవితం, దేశభక్తి, స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.

పెద్ద సంఖ్యలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళులర్పించారు.

# వంగవీటి మోహన రంగ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం -- నరేంద్ర దండి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

రాధా రంగ మిత్ర మండలి జిల్లా అధ్యక్షులు బొక్కిసం మునిసుబ్బయ్య ప్రత్యేక ఆహ్వానం మేరకు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా హృదయ నాయకుడు వంగవీటి మోహన రంగ జయంతి వేడుకల్లో పాల్గొనడం నాకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా నరేంద్ర దండి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం వంగవీటి మోహన రంగ జీవితాంతం పోరాడారని కొనియాడారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజల విశ్వాసాన్ని, అపారమైన అభిమానాన్ని సంపాదించి, తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అరుదైన ప్రజానాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పగడాల సుధాకర్, పగడాల ప్రతాప్, కవితా రాణి, పూల కృష్ణయ్య, కోల వెంకటేశ్వర్లు, కె.వి. రమణ, కె. ప్రసాద్, పనపాటి కృష్ణ, శ్రీ ప్రదీప్, అలాగే పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అందరికీ నరేంద్ర దండి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రగిరిలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం..

## 1.33 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలు సేకరణ

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

166-చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక నమూనా సవరణ (సర్) కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 15 నుంచి జూలై 4 ఉదయం 4 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) మొత్తం 1,33,272 ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించినట్లు ఎన్నికల నమోదు అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి తిరుపతి వెల్లడించారు. నియోజకవర్గంలో మొత్తం 3,13,795 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 1.33 లక్షలకు పైగా ఫారాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయబడ్డాయి. మండలాల వారీగా చూస్తే తిరుపతి గ్రామీణ మండలంలో అతి తక్కువగా 42,716, చంద్రగిరిలో 23,526, పాకాలలో 21,772, ఎర్రావారిపాలెంలో 12,116, రామచంద్రాపురంలో 12,523, చిన్నగొట్టిగల్లులో 11,274, తిరుపతి అర్బన్ (భాగం)లో 9,345 ఫారాలు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని ఓటర్లు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు అవసరమైన వివరాలను సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)కి వెంటనే అందజేసి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాను పూర్తి స్థాయిలో ఖచ్చితంగా రూపొందించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# క్షవరవృత్తిదారుడు మహేంద్రను హత్య చేసిన ముద్దాయిని హత్యా నేరం కింద అరెస్టు చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు



ఆంధ్రప్రదేశ్ ప్రజా కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎల్వి సుబ్బయ్య మాట్లాడుతూ క్షవర వృత్తిదారుడైన గుడివాడ మహేద్ర (52)ని అకారణంగా ఒంగోలు నడిబొడ్డున పట్టపగలు కత్తెరతో పొడిచి హత్య చేసిన వడ్డీ వ్యాపారస్తుడైన రామారావును అదుపులోకి తీసుకొని హత్యా నేరం కింద వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలు స్థానిక బస్టాండ్ వద్ద గల శ్రీనివాస హెయిర్ స్టైల్స్ నందు గుడివాడ మహేంద్ర వర్కర్ గా పని చేస్తున్న క్రమంలో ధనిక వర్గ పెత్తందారుడైన వడ్డీ వ్యాపారస్తుడు అహంకారి రామారావు మద్యం సేవించి కటింగ్ చేయమని అడగడంతో ఇప్పుడు చేయలేను తర్వాత రండి అని చెప్పినందున రామారావు ఆగ్రహానికి గురై సెలూన్ లో ఉన్న కత్తెరని తీసుకొని వర్కర్ మహేంద్రని కుతికపై పొడవడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేంద్ర మృతి చెందటమైంది ఈ సంఘటన సభ్య సమాజం జీర్ణించుకోలేని పరిస్థితి ఐనది. ఈ సందర్భంగా ఎల్వి సుబ్బయ్య మాట్లాడుతూఈ హత్యకు కారణమైన రామారావుని హత్య నేరం క్రింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చెయ్యాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రజక ఇతర బీసీ కులాలపై నాయీబ్రాహ్మణ వృత్తి దారులపై యదేచ్ఛగా దాడులు హత్యలు, హత్యాచారయత్నాలు అధికమవుతున్న దృష్ట్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాంటి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వశీ పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ ఎల్.వి సుబ్బయ్య. ( నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు. ఎం గురునాథం.ప్రసాదు) బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ భాస్కర్ గౌడ్ గూడూరు పట్టణ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు జి వెంకటేశ్వరరాజు. గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎం సుబ్రహ్మణ్యం ఈ అమానుషన సంఘటనపై త్రీవంగా ఖండిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం తక్షణను తగు చర్యలు తీసుకొని నాయి బ్రాహ్మణ కులంకీ చెందిన వ్యక్తిపై దాడి చేసి హత్య చేసిన వ్యక్తిపై తక్షణం అరెస్టు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాం.

# సీఎం పవర్ ఇచ్చారు.ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ.

## ఆగిన మట్టి అక్రమ రవాణా తో ఊరువాడా చంద్రబాబుకే జై జై



ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం

అందర్నీ కోఆర్డినేట్ చేసుకొని ముందుకు సాగు ఆదిమూలం... ఎక్కడా చెడ్డ పేరు రాకూడదు.. జిల్లా అధికారులు కూడా చెప్పా.. అంటూ సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం ఆదిమూలంకు పవర్ ఇచ్చారు.. ఇన్నాళ్లు ఆధిపత్య పోరు... వైకాపా నుంచి గోడ దూకి వచ్చిన తో నలిగిపోయి ఇబ్బందులు పడ్డ అనేకమంది టిడిపి శ్రేణులు శనివారం ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడానికి వారి ఇంటి ముందు క్యూ కడుతున్నారు దీనికి తోడు నియోజకవర్గంలో మట్టి మాఫియా ఆగడాలు పెరిగిపోవడం, సీఎం సీరియస్ కావడం మూలంగా నాలుగు రోజులుగా ఎవరి నోట విన్న... చంద్రబాబు పుణ్యం... మట్టి దోపిడీ ఆగింది... జై చంద్రబాబు అంటూ విద్యార్థులు, మహిళలు, ద్విచక్ర వాహన చోదకులు నినాదాలు చేస్తున్నారు. దీనికి తోడు వివాద రహిత ఎమ్మెల్యే ఆదిమూలం కు పవర్ ఇవ్వడం వల్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను పూలమాలలు, సాలువలు వేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు సీఎం ఇచ్చిన ఆదేశాల మేరకు తాను పనిచేస్తానని, టిడిపి కార్యకర్తలు, నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హామీ ఇచ్చారు సత్యవేడు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన తెలియజేశారు.

# ఆదిశంకర (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లో ఆరు రోజుల జావా ప్రోగ్రామింగ్ ఫ్యాకల్టీ రెడీనెస్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగింపు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
ఆదిశంకర (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జూన్ 29 నుండి జూలై 4, 2026 వరకు నిర్వహించిన లిలిఆరు రోజుల "ఫ్యాకల్టీ రెడీనెస్ ప్రోగ్రామ్ ఆన్ జావా ప్రోగ్రామింగ్"లి శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ జావా ట్రైనర్ లిశ్రీ వెల్లైవరణన్లి అధ్యాపకులకు జావా ప్రోగ్రామింగ్ మౌలిక అంశాలు, ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్, ఎక్సెప్షన్ హ్యాండ్లింగ్, కలెక్షన్స్, మల్టీథ్రెడింగ్, ఫైల్ హ్యాండ్లింగ్, ప్రాక్టికల్ కోడింగ్ తదితర అంశాలపై సిద్ధాంతంతో పాటు విస్తృతమైన ప్రాక్టికల్ శిక్షణ అందించారు. అధ్యాపకులు ఆసక్తిగా పాల్గొని వివిధ ప్రోగ్రామింగ్ వ్యాయామాలు, కోడింగ్ అసైన్‌మెంట్‌లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా లిరిజిస్ట్రార్ డా. రాజయ్యలి మాట్లాడుతూ, విద్యా ప్రమాణాల పెంపులో అధ్యాపకుల నిరంతర నైపుణ్యాభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని తరగతి బోధనలో, విద్యార్థుల ప్రాజెక్టుల మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. డీన్, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డా. కె. ధనుంజయలి మాట్లాడుతూ, అధ్యాపకులు అత్యంత క్రమశిక్షణతో, అంకితభావంతో కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు అధ్యాపకుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తాయని, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఎంతో దోహదపడతాయని తెలిపారు. లిడీన్ (అకాడెమిక్స్) డా. బృందాలి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవడం అత్యంత అవసరమన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బోధన సాగించేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. లిప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎ. మోహన్‌లి మాట్లాడుతూ, అధ్యాపకుల వృత్తిపరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం నిరంతరం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు బోధనలో నాణ్యతను పెంపొందించడమే కాకుండా పరిశోధన, ఆవిష్కరణలకు కూడా దోహదపడతాయని అన్నారు. చైర్మన్ డా. వంకి పెంచలయ్యలి తన సందేశంలో అధ్యాపకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని ఆకాంక్షించారు. అధ్యాపకుల అభివృద్ధే విశ్వవిద్యాలయ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఛాన్సలర్ శ్రీమతి వంకి అరవింద తన సందేశంలో అధ్యాపకులందరికీ అభినందనలు తెలియజేస్తూ, జీవితాంతం నేర్చుకునే సంస్కృతిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో పొందిన విజ్ఞానాన్ని విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడానికి వినియోగించాలని ఆకాంక్షించారు. శిక్షకుడు లిశ్రీ వెల్లైవరణన్లి మాట్లాడుతూ, ఆరు రోజుల పాటు అధ్యాపకులు చూపిన ఆసక్తి, క్రమశిక్షణ, నేర్చుకోవాలనే తపన తనను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు. జావా ప్రోగ్రామింగ్‌లో నిరంతర సాధన చేస్తూ ఆధునిక సాఫ్ట్‌వేర్ సాంకేతికతలను అధ్యయనం చేయాలని, విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న అధ్యాపకులు ఇలాంటి ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని విశ్వవిద్యాలయ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వంగవీటి మోహనరంగా ఆశయాలు అన్ని వర్గాలకు స్ఫూర్తి

### పేదల కోసం పోరాడిన ప్రజానాయకుడు - అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, వంగవీటి మోహన రంగా ఒక కులానికి పరిమితమైన నాయకుడు కాదని, అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజానాయకుడని అన్నారు. అట్టడుగు వర్గాలు, కార్మిక లోకం, నిరుపేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు సామాన్య ప్రజలకు ఎంతో భరోసాను కల్పించాయని పేర్కొన్నారు. ఆయన మరణం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రజా ఆందోళనలు అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చకు వచ్చాయని, అది ప్రజల్లో ఆయనకు ఉన్న అపారమైన ఆదరణకు నిదర్శనమని అన్నారు. నేడు మోహనరంగా జీవించి ఉంటే రాష్ట్ర రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగే నాయకుడిగా నిలిచేవారని అభిప్రాయపడ్డారు. ఒక వర్గానికి మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా ఆయన నిలిచారని చెప్పారు. ఆటో, లారీ, రిక్షా కార్మికులు వంటి శ్రమజీవులు స్వచ్ఛందంగా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం, వారి గుండెల్లో మోహనరంగాకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని తెలియజేస్తోందని అన్నారు. మోహనరంగా చూపిన సేవా మార్గంలో నడుస్తూ, అన్ని కులాలు, వర్గాల ప్రజలను కలుపుకొని పేదలకు అండగా నిలవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అంజూరు తారక శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. చంద్రగిరిలో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలం తనపల్లిలోని రఘునాథ్ రిసార్ట్స్‌లో ఉన్న చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే వేదికపై సమస్యలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ ఉద్దేశమని తెలిపారు. గ్రామస్థాయిలో పరిష్కరించగల చిన్నచిన్న సమస్యలను గ్రామ పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రెవెన్యూ సంబంధితంగా ఇప్పటికే న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న కేసులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని అర్జీదారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పారదర్శకంగా సేవలందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్ణ కుప్పం అభివృద్ధికి వేగం.. సీఎం చంద్రబాబు పర్యటనలో పాల్గొన్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



ప్రజా భూమి ప్రతినిధి కుప్పం
స్వర్ణ కుప్పం రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాదరావు పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా కడపల్లెలో పర్యావరణ హితంగా నిర్మించిన నెట్-జీరో ఇళ్లను ముఖ్యమంత్రితో కలిసి పరిశీలించారు. అనంతరం కుప్పం నియోజకవర్గంలో 167 పారిశ్రామిక ప్లాట్లతో సుమారు 44.58 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తదుపరి కుప్పం ప్రాంతీయ అభివృద్ధి సంస్థ నూతన అతిథి గృహాన్ని ముఖ్యమంత్రితో కలిసి ప్రారంభించారు. అలాగే సుమారు రూ. 117.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక కుప్పం ఆర్టీసీ బస్టాండ్, డిపో నిర్మాణ పనులకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి, అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ కేంద్రం మరియు డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్నారు. తదుపరి భారతీయ సాంకేతిక విద్యాసంస్థ కాన్పూర్ ప్రతినిధులు, అధికారులతో కలిసి కుప్పం మాస్టర్ ప్లాన్, స్వర్ణ కుప్పం విజన్--2029పై ముఖ్యమంత్రి నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుప్పంను పారిశ్రామిక, వైద్య, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## శ్రీకాళహస్తిలో విచ్చలవిడిగా చెత్త వేస్తే కఠిన చర్యలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించిన మున్సిపల్ కమిషనర్



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి
శ్రీకాళహస్తి పట్టణంలోని కొన్ని వీధుల్లో వ్యర్థాలను విచ్చలవిడిగా పారబోస్తున్నట్లు మున్సిపల్ అధికారుల దృష్టికి రావడంతో మున్సిపల్ కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కమిషనర్ స్వయంగా సంబంధిత



ప్రాంతాలను పరిశీలించి, అక్రమంగా వ్యర్థాలు పారబోస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. వ్యర్థాల పారబోతను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించిన కమిషనర్, ప్రజలు చెత్తను నిర్ణీత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని, పరిశుభ్రమైన శ్రీకాళహస్తి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## శక్తి యాప్‌తో మహిళలు, యువతకు భద్రతపై అవగాహన

### సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు పోలీసుల సూచనలు





ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు, యువత, చిన్నారుల భద్రతతో పాటు సైబర్ నేరాల నివారణ, సామాజిక చైతన్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో శక్తి టీమ్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ తమీమ్ అహ్మద్, ఎస్ఐ జగన్నాథం రెడ్డి, వన్ స్టాప్ సెంటర్ అధికారులతో కలిసి తిరుపతి తారకరామ నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శక్తి యాప్ వినియోగం, ఈవ్ టీజింగ్ నివారణ, సోషల్ మీడియా దుర్వినియోగం, గుర్తు తెలియని లింకులు, వీడియో కాల్స్, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, మొబైల్ గేమ్స్ వ్యసనం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, టీనేజ్ వయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. అదేవిధంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, చిన్నారుల అపహరణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద ఘటనలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, లక్ష్యంతో కూడిన విద్యాభ్యాసాన్ని అలవర్చుకుని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అధికారులు తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్--112, మహిళల సహాయం కోసం 181, చిన్నారుల రక్షణ కోసం 1098, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను నిర్భయంగా వినియోగించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, శక్తి టీమ్ సభ్యులు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మఠం భూముల ఆక్రమణ ఆరోపణలపై జూలై 7న బహిరంగ సభ

### సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించిన సీపీఎం నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి రూరల్ మండలం గాంధీపురం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్--13లో ఉన్న భూమి ఆక్రమణకు గురైందని ఆరోపిస్తూ, జూలై 7న సాయంత్రం 5 గంటలకు గాంధీపురం సర్కిల్, మహిళా యూనివర్సిటీ రోడ్డులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఎం నాయకులు తెలిపారు. సభకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్. జయచంద్ర మాట్లాడుతూ, హాతీరాంజీ మఠానికి, కొచ్చి శేషగిరిరావుకు మధ్య భూ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో 2014లో 32 మంది గాంధీపురం వాసులు కొనుగోలు చేసిన భూమిని రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి తనదేనంటూ ఆక్రమించి, అక్రమంగా కాంపౌండ్ గోడ నిర్మించారని ఆరోపించారు. ఈ అంశంపై కలెక్టర్, రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మఠం భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని, భూములు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రామసుబ్బారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా హాతీరాంజీ మఠం అధికారులు ముందుకు రావాలని కోరారు. సీపీఎం తిరుపతి రూరల్ కార్యదర్శి కే. సుమన్, నాయకుడు చిన్నబాబు మాట్లాడుతూ, అక్రమంగా నిర్మించారని ఆరోపిస్తున్న కాంపౌండ్ గోడను వెంటనే తొలగించి, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మఠం భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. జూలై 7న నిర్వహించే బహిరంగ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, సుబ్రహ్మణ్యం తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు మహేష్, ఎలుమలై, రమేష్, నరసింహ, రామ, ధరణి, వరమణి, శంకర్, మురుగ, హరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే వ్యాధులకు అడ్డుకట్ట.. టీబీ రహిత భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### -రేణిగుంట నారాయణ జూనియర్ కళాశాలలో ఆరోగ్య శాఖ అవగాహన కార్యక్రమం





ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట
రేణిగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు, మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ బాబు తమ సిబ్బందితో కలిసి రేణిగుంటలోని నారాయణ జూనియర్ కళాశాలలో పరిశుభ్రత, ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్, డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2030 నాటికి దేశాన్ని క్షయవ్యాధి రహిత భారతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమలు చేస్తున్న ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అపరిశుభ్రమైన పరిసరాలు, కలుషిత తాగునీరు, పరిశుభ్రత లేని ఆహారం కారణంగా కలరా, డయేరియా, టైఫాయిడ్, హెపటైటిస్, నులిపురుగుల వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షితమైన తాగునీరు వినియోగించడం, తాజా ఆహారం తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అలవాట్లతో వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం, దగ్గినప్పుడు కఫం పడటం లేదా కఫంలో రక్తం కనిపించడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత పరీక్షలు, మందులు, పోషకాహార సహాయం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకుంటే టీబీని పూర్తిగా నయం చేసుకోవచ్చని చెప్పారు. మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ బాబు ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షిత ఆహారపు అలవాట్లు, టీబీ నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహాయ నర్సు మిడ్‌వైఫ్ నళిని, ఆశా కార్యకర్త ఉష, టీబీ సూపర్వైజర్ యశోద, హెల్త్ అసిస్టెంట్ మునివెంకటప్ప ఆరోగ్య శాఖ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనా అధికారి రాజేష్, సహాయ జనరల్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యవేడులో అక్రమ ఎర్రమట్టి తరలింపుపై గ్రామస్థుల ఆందోళన

### -ముఖ్యమంత్రి ఆదేశాలను ధిక్కరిస్తున్నారంటూ టీడీపీ నాయకుడిపై ఆరోపణలు



ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు
సత్యవేడు నియోజకవర్గంలో అక్రమ ఎర్రమట్టి తవ్వకాలు, రవాణా కొనసాగుతున్నాయంటూ స్థానిక గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల హీరో పరిశ్రమ--2 ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ గ్రావెల్, ఇసుక తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కొందరు వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వరదయ్యపాలెం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్--3 ఇన్‌చార్జి, యువ పారిశ్రామికవేత్తగా చెప్పబడుతున్న ఓ నాయకుడు రికార్డులు లేని భూములను కొనుగోలు చేసి ఎర్రమట్టి తరలింపునకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. చెదులుపాకం, విటయపాలెం ప్రాంతాల్లో భూముల కొలతలు చేపట్టడంతో పాటు ఎర్రమట్టి రవాణాకు టిప్పర్లను సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం లెక్కచేయకుండా అక్రమ మట్టి రవాణాకు ప్రోత్సాహం లభిస్తోందని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టి ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఉన్నత విద్యపై నిర్లక్ష్యం..! -డిగ్రీ అడ్మిషన్లపై నిశ్శబ్దం

## -షెడ్యూల్ కోసం ఎదురు చూపులు... - భవిష్యత్తుపై విద్యార్థుల ఆందోళనలు

## ప్రవేశాలకు గ్రీన్ సిగ్నల్ ఎప్పుడో..- ఆలస్యంతో సీట్లు ఖాళీ అయ్యే ప్రమాదం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్ ఫలితాలు విడుదలై రెండు నెలలు అవుతోంది. ప్రభుత్వం డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ ఇంకా విడుదల చేయలేదు. దీంతో ఎస్కేయూ పరిధిలో 86 డిగ్రీ కళాశాలల్లో మొత్తం సుమారు 35 వేల సీట్లు భర్తీ కావాల్సి ఉంది. గత రెండు సంవత్సరాలుగా డిగ్రీ అడ్మిషన్లో ప్రభుత్వం ఆలస్యంగా నిర్వహిస్తోంది. గత ఏడాది 40కు పైగా కళాశాలల్లో 50 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. ప్రభుత్వం వేగవంతంగా అడ్మిషన్ల కోసం మూడు విడతల కౌన్సెలింగ్ కు కనీసం రెండు నెలల సమయం పడుతుంది. అడ్మిషన్ ప్రక్రియ ఆలస్యం వల్ల విద్యార్థులు, కళాశాలలు రెండూ నష్టపోయే పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోంది. డిగ్రీ ప్రవేశాల విషయంలో ఉన్నత విద్యాశాఖ తీవ్ర జాప్యం చేస్తోంది. గత రెండు సంవత్సరాల నుంచి ఇలా ఆలస్యంగా అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టడంతో అనేక కాలేజీల్లో పదుల సంఖ్యలో సీట్లు మిగిలిపోయాయి. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయ పరిదిలో ఉన్న 83 కళాశాలల్లో సగానికి పైగా కళాశాల్లో 50 శాతం సీట్లు కూడా భర్తీకాలేదు. దీనికి ప్రధాన కారణం అడ్మిషన్లు ఆలస్యం కావడమేనని కళాశాల వర్గాలు ఆవేదన వ్యక్తం చేశాయి. గత రెండు సంవత్సరాల నుంచి తలెత్తిన ఇబ్బందులను కనీసం ఈ ఏడాదైనా ఎదురు కాకుండా ఉండాలంటే వేగంగా అడ్మిషన్లు ప్రక్రియ పూర్తి చేయాలని ఉన్నత విద్యా శాఖకు పలు కళాశాలల ప్రతినిధులు ఇప్పటికే విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఉన్నత విద్యా శాఖ పట్టించుకోనట్టు లేదు. అందుకే 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలై రెండు నెలలు పూర్తి అవుతున్నప్పటికి ఇప్పటి వరకూ డిగ్రీ ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్ కూడా విడుదల చేయలేదు. దీంతో ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీలో చేరాలనుకున్న విద్యార్థులందరూ అయోమయంలో ఉన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలు ఏప్రిల్ నెలలోనే విడుదలయ్యాయి. అయితే నేటికీ డిగ్రీ అడ్మిషన్లు సంగతి ప్రభుత్వం తేల్చక పోవడంతో డిగ్రీలో చేరి చదవాలనుకుంటున్న విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారి ఇప్పటికే విద్యా సంవత్సరం పున్నః ప్రారంభమైంది. గత నెల 12 నుంచి పాఠశాలలు తెరిచారు. ఇంటర్ తరగతులు కూడా గత నెల ఒకటి నుంచే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ అడ్మిషన్లపై ప్రభుత్వం నేటికీ స్పష్టత ఇవ్వలేదు. దీంతో వేలాది మంది విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చి రెండు నెలలు అయినప్పటికీ డిగ్రీ అడ్మిషన్లకి అవకాశం ఇవ్వకపోవడంతో ఇంజనీరింగ్ కాలేజీల మనుగడ కోసమా అనే అనుమానాలను పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవతున్నాయి. ఇప్పటికి షెడ్యూల్ విడుదల చేసిన కౌన్సిలింగ్ ప్రక్రియ మూడు సార్లు జరుగుతుంది. మొదటి కౌన్సిలింగ్ 15 నుంచి 20 రోజులు పడే అవకాశం ఉంది. వారం పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. మరో 10 రోజుల పాటు వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇలా మూడు విడతలుగా అడ్మిషన్ల ప్రక్రియ జరపాల్సి ఉంది. దీనికి 2 నెలలు పైనే సమయం పడనుంది. ఇప్పటికే హిందూపురం, అనంతపురం తదితర ప్రాంతాలల్లో పలు ప్రయివేట్ కళాశాలలు తరగతులు ప్రారంభించేశాయి. ప్రభుత్వం అధికారికంగా అడ్మిషన్లు ప్రక్రియను ప్రారంభించకుండానే ఫీజులు వసూళ్లను కూడా మొదలెట్టాయి. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ లేక పోవడంతో విద్యార్థులు విద్యాసంవత్సరాన్ని కొంత భాగం కోల్పోయే ప్రమాదం ఉంది. చదువులకు దూరంగా ఉండటం వలన చెడు వ్యసనాలకు గురయ్యే ప్రమాదం ఉందంటూ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారైనా అడ్మిషన్లకు సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.






మిగులుతున్న సీట్లు.....

శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో 86 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 73 ప్రైవేటు, 10 ప్రభుత్వ, మూడు అటానమస్ కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల పరిధిలో సుమారు 35 వేలకు పైగా సీట్లు ఉన్నాయి. సాధారణంగా అయితే 60 నుంచి 70 శాతం మేర సీట్లు భర్తీ అవుతుంటాయి. అయితే గడిచిన మూడేళ్ల నుంచి అడ్మిషన్లు పక్రియ ఆలస్యం అవుతుండడంతో భారీగా సీట్లు మిగిలిపోతున్నాయి. గత ఏడాది అడ్మిషన్లు ప్రక్రియను ఆలస్యంగా నిర్వహించడం, మూడు విడతలకు మధ్య ఎక్కువ రోజులు ఖాళీ రావడంతో ప్రవేశాలు మరింత తగ్గాయి. గత విద్యా సంవత్సరం దాదాపు 40 కళాశాలలకు పైగా 50 శాతం సీట్లు కూడా భర్తీకాలేదు. కొన్ని గ్రూపుల్లో అయితే 10 నుంచి 15 మంది మాత్రమే చేరారు. విద్యార్థులు సంఖ్య తగ్గిన అనేక గ్రూపుల్లో అడ్మిషన్లు నిలిపివేయాలని ఆయా కాలేజీలు నిర్ణయించాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది అయినా ప్రవేశాలకు సంబంధించిన ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నత విద్యాశాఖను ప్రైవేటు కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. వేగంగా అడ్మిషన్లు ప్రక్రియను చే పడితే.. ప్రవేశాలు పెరుగుతాయని, తద్వారా కాలేజీల నిర్వహణ సులభతరమవుతుందన్న భావనను వ్యక్తం చేశారు. అయితే కాలేజీల వినతిని ఉన్నత విద్యా శాఖ ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పటికీ ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్ ఇవ్వలేదు. దీంతో గత ఏడాది మాదిరిగానే జాప్యం జరిగే అవకాశం ఉందని వాపోతున్నాయి. షెడ్యూల్ విడుదల చేసిన త రువాత మూడు దశల్లో అడ్మిషన్లు ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం రెండు నెలలు సమయం పడుతుందని, అది కూడా వేగంగా చేస్తేనేనని కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. ప్రవేశాలు కల్పించడం ఆలస్యమైతే సీట్లు భారీగా మిగిలిపోతాయని చెబుతున్నారు. ఆగస్టు నెలలోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేస్తే కొంతలో కొంతైనా మేలు కలుగుతుంద న్న భావనను ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు వ్యక్తం చేస్తున్నాయి. ఉన్నత విద్యాశాఖ ఎప్పటి నుంచి డిగ్రీ ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తుందో చూడాలి.

ప్రైవేట్ కళాశాలలకు పరోక్ష లాభమా..

ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించకపోయినా హిందూపురం, అనంతపురం తదితర ప్రాంతాల్లోని పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఇప్పటికే అడ్మిషన్లు చేపట్టి ఫీజులు వసూలు చేస్తున్నాయి. తరగతులు కూడా ప్రారంభించాయి. దీంతో ప్రభుత్వ కళాశాలల్లో చేరాలనుకున్న విద్యార్థులు ఒత్తిడితో ప్రైవేట్ కళాశాలల్లో చేరాల్సి వస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ జాప్యం ప్రైవేట్ విద్యాసంస్థలకు పరోక్షంగా లాభం చేకూరుస్తోందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మూడు విడతల కౌన్సెలింగ్...

రెండు నెలల సమయం

డిగ్రీ ప్రవేశాలు మూడు విడతల్లో నిర్వహించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపు వంటి ప్రక్రియలకు ప్రతి విడతలో దాదాపు 20 రోజులు పడుతుంది. మొత్తం మూడు విడతలు పూర్తి కావడానికి రెండు నెలలకు పైగా సమయం అవసరం. ఇప్పటికైనా షెడ్యూల్ విడుదల చేసినా అడ్మిషన్లు సెప్టెంబర్ వరకు కొనసాగే పరిస్థితి ఉంది. దీంతో విద్యార్థులు రెండు నుంచి మూడు నెలల బోధనను కోల్పోయే ప్రమాదం నెలకొంది.

ప్రభుత్వం వెంటనే డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల-నాగార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలై రెండు నెలలు పూర్తయినా డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించకపోవడం దురదృష్టకరం. వేలాది మంది విద్యార్థులను అయోమయంలో నెట్టివేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న జాప్యం వల్ల విద్యార్థులు విలువైన విద్యా సమయాన్ని కోల్పోతున్నారు. మరోవైపు ప్రభుత్వ అడ్మిషన్లు ప్రారంభం కాకముందే కొన్ని ప్రైవేట్ కళాశాలలు ప్రవేశాలు చేపట్టి ఫీజులు వసూలు చేయడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం వెంటనే డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేసి, పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించాలి. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

# ప్రతిభను ప్రోత్సహించాలి

## -విద్యాభివృద్ధికి అండగా ఉంటా -డాక్టర్. బి. వెంకటరమణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు బి.వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం నగదు పురస్కారాలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలంటే విద్యతో పాటు విలువలు కూడా అవసరమని సూచించారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన ఉదయ్ కుమార్‌కు రూ.5,000, ద్వితీయ స్థానం పొందిన గౌతమ్‌కు రూ.3,000, తృతీయ స్థానం సాధించిన హరీష్‌కు రూ.2,000 నగదు పురస్కారాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెన్నోబిలం, సహాయ కార్మిక అధికారి ఎన్.వి. రమణారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు సిద్ధగిరి శ్రీనివాస్, ఎం.రామాంజనేయులు, నాగప్ప, బాలకృష్ణ, సువర్చల, అనిత వాణి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

## -మన్యం వీరుడి జయంతి వేడుకల్లో ఎంపీడీవో దామోదరమ్మ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హిందూపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఎంపీడీవో దామోదరమ్మతో పాటు అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో దామోదరమ్మ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలు, పోరాటస్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు. గిరిజనులను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన ఉద్యమం భారత స్వాతంత్ర్య చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిందన్నారు. అల్లూరి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని, యువత దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని అల్లూరి సీతారామరాజు సేవలను స్మరించుకున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## -ధృవీకరణ, డిజిటలైజేషన్‌లో జాప్యానికి తావివ్వొద్దు

## -బీఎల్ఓలకు ఎంపీడీఓ దామోదరమ్మ ఆదేశాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరును ఓటరు జాబితా లో నమోదు చేయాలని హిందూపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ బీఎల్ఓలకు ఆదేశించారు. హిందూపురం మండలంలోని గొల్లాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి, గ్రామంలో అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి ధృవీకరణ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ధృవీకరణ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పరిధిలో పనిచేస్తున్న బీఎల్ఓలకు సహాయంగా అంగన్‌వాడీ కార్యకర్తలను అనుసంధానం చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ పూర్తి చేయాల్సిన లక్ష్యాలను నిర్ణయించి, వాటి ప్రకారం పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను సమీక్షించిన ఆమె, ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల్లో ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్, బీఎల్ఓలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాకాలలో గంజాయి నిర్మూలనపై పోలీసుల ప్రత్యేక డ్రైవ్

## 250 మందికి డ్రగ్ పరీక్షలు.. నలుగురికి పాజిటివ్.. కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి పాకాల

తిరుపతి జిల్లా పోలీసు శాఖ గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి డివిజన్ డీఎస్పీ బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో పాకాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. చిన్న గోవిందు, తిరుచానూరు ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్, చంద్రగిరి ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా పాకాల మండలం దామలచెరువు గ్రామంలోని మాంగో నగర్ ప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి తోటలు, మామిడి పండ్ల వ్యాపారాలకు సంబంధించిన కార్మికులు, లారీ డ్రైవర్లు, లోడింగ్--అన్‌లోడింగ్ కార్మికులు, హమాలీలు, ఇతర శ్రామికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, ఉపాధి, సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాల బానిసత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న కార్మికులు, లారీ డ్రైవర్లకు ప్రత్యేక డ్రగ్ టెస్టింగ్ కిట్లతో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 250 మందికి పరీక్షలు నిర్వహించగా, నలుగురికి గంజాయి వినియోగించినట్లు పాజిటివ్ ఫలితాలు వచ్చాయి. వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి, ఇది మొదటిసారి కావడంతో హెచ్చరికతో విడిచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇకపై గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల అలవాటును పూర్తిగా మానుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. పాకాల ఇన్‌స్పెక్టర్ టి. చిన్న గోవిందు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి విక్రయదారులు, రవాణాదారులు, వినియోగదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా గంజాయి విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే గంజాయి రహిత సమాజాన్ని నిర్మించగలమని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పాకాల మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.





# కడప ఉక్కు జగనన్న హయాంలోనే భూసేకరణ , నీటి కేటాయింపులు

## దేవగుడిలో వైయస్సార్ విగ్రహం పునఃప్రతిష్ట చేస్తాం

## ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం

## పులివెందుల ప్రజా దర్బార్‌లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

కడప ఉక్కు కర్మాగారం కల జగనన్న హయాంలోనే సాకారం అయిందని, దేవగుడిలో తొలగించిన వైయస్సార్ విగ్రహాన్ని తిరిగి నెలకొల్పుతామని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పులివెందులలోని తన నివాస ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కడప ఉక్కు కోసం జగనన్న హయాంలోనే 3000 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి, 2 టీఎంసీల నీటిని కూడా కేటాయించడం జరిగిందని అవినాష్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును తానే తెప్పించానని క్రెడిట్ తీసుకోవడం అశాశ్వతంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం కాదని, ఇది కుట్రల ప్రభుత్వమని విమర్శించారు. ఈ సందర్భంగా దేవగుడి వైయస్సార్ విగ్రహం విషయంపై మాట్లాడుతూ "గుర్తుపెట్టుకోండి దేవగుడిలో మళ్లీ వైయస్సార్ విగ్రహం నిలబెడుతా" అని అవినాష్ రెడ్డి ప్రకటించారు. వైయస్సార్ అభిమానుల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం ఉంటుందని, ప్రజల మనోభావాలను గౌరవిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన వారి వినతులు స్వీకరించి, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు.



# గండిక్షేత్రానికి పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమలోని ప్రసిద్ధ గండిక్షేత్రానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే గండిక్షేత్రానికి చేరుకున్న భక్తులు పాపాగ్ని నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పాపాగ్ని నదిలో స్నానం చేసి శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఆగస్టు నెలలో నిర్వహించే శ్రావణమాస ఉత్సవాలకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి విశ్వనాథ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలిపారు. గండి క్షేత్రం ఆలయ నిత్యాన్నదాన పథకం ద్వారా వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అంధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో శనివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త గౌరిగాళ్ళ ఎర్ర ఓబయ్య 18వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు గౌరిగాళ్ళ పుల్లయ్య వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదా నం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకొని తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో వారి కుమారులు గౌరీగాళ్ళ ఓబులయ్య రాజగోపాల్ పూర్ణ శేఖర్ మోపురి బాబు కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూటర్ ను ఢీ కొట్టిన వాటర్ ట్యాంక్ అక్కడికక్కడే మృతి చెందిన వ్యక్తి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండ సి.రామపురం చుట్టుగుంట వద్ద స్కూటర్‌ను చైతన్య కళాశాల వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటర్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని తిరుపతి ఆటోనగర్ ప్రాంతానికి చెందిన హరి (35)గా పోలీసులు గుర్తించారు. హరి తన స్కూటర్‌పై రామచంద్రాపురం నుంచి వెళుతుండగా, తిరుపతి వైపు నుంచి వస్తున్న కాలేజీ వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే రామచంద్రాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాభూమి
జనరల్
ఆదివారం, జులై 05, 2026


# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించినప్పుడే వారి జీవితాల్లో నిజమైన మార్పులు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు.మచిలీపట్నంలో శనివారం "హైనీ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు.చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం: గత లోపాలను సవరించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యా వ్యవస్థ రూపురేఖలను మార్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.మెరుగైన వసతులతోనే ప్రగతి: కేవలం పాఠాలు చెప్పడమే కాదు.. విద్యార్థులకు అవసరమైన ఆధునిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినప్పుడే వారిలో సృజనాత్మకత పెరుగుతుంది.కృతజ్ఞతలు: సమాజ సేవలో భాగస్వామ్యులవుతూ, పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న "హైనీ ఫౌండేషన్" నిర్వాహకులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఇటువంటి స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయమన్నారు."పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనేదే కూటమి ప్రభుత్వ సంకల్పం."

ఈ కార్యక్రమంలో హైనీ ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు అందుకున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మంత్రికి, ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



మచిలీపట్నంలో హైనీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పాఠశాల సామాగ్రి పంపిణీ

విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం..

విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనే ధ్యేయం



## కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా జె. సత్యవతి బాధ్యతల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ, మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కార్యనిర్వాహక సంచాలకులు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం మచిలీపట్నం కార్యనిర్వాహక సంచాలకులుగా (Executive Director) జె. సత్యవతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డి.కె బాలాజీ, వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నా రు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జె. సత్యవతి కలెక్టర్ కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి, సేవా సహకార సంఘం ద్వారా అందే వివిధ ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా చేరవేసేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.కలెక్టర్ డి.కె బాలాజీ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు అభినందనలు తెలియజేస్తూ, దళిత వర్గాల అభ్యున్నతికి, సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## కృష్ణా వర్సిటీ నూతన భవనానికి 'పింగళి వెంకయ్య' పేరు

### ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ప్రకటన..ఘనంగా అల్లూరి, పింగళిల స్మరణ సభ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా విశ్వవిద్యాలయం (కెయూ) ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల్లో ఒక దానికి జాతీయ పతాక రూపశిల్పి, కృష్ణాజిల్లా ముద్దుబిడ్డ పింగళి వెంకయ్య పేరు పెట్టనున్నట్లు వర్సిటీ ఉపకులపతి (వీసీ) ఆచార్య కె. రాంజీ అధికారికంగా ప్రకటించారు.విశ్వవిద్యాలయ ఎన్‌ఎస్‌ఎస్ (NSS) విభాగం ఆధ్వర్యంలో శనివారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ రాంజీ, ఇద్దరు మహానుభావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ముఖ్య అతిథి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:చిన్న వయసులోనే అజరామర కీర్తి:"బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురొడ్డి పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చాలా పిన్న వయసులోనే ప్రాణత్యాగం చేయడం దేశానికి తీరని లోటు. ఆయన వీరత్వానికి గుర్తుగా ఏపీ ప్రభుత్వం ఒక జిల్లాకు 'అల్లూరి' పేరు పెట్టడం, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడం అత్యంత హర్షణీయం."— ఆచార్య కె. రాంజీ, కెయూ వీసీకృష్ణా జిల్లాకు గర్వకారణం:సాధారణ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే, దేశం గర్వించేలా మువ్వన్నెల జాతీయ పతాకాన్ని రూపొందించిన మహానుభావుడు పింగళి వెంకయ్య అని కొనియాడారు. ఆయన కృష్ణా జిల్లాకు చెందినవారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ నేపథ్యంలోనే వర్సిటీలోని నూతన భవనానికి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఘనంగా నివాళులు..ఎన్‌ఎస్‌ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రావణి అధ్యక్షతన జరిగిన ఈ సభలో తొలుత అల్లూరి, పింగళిల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట నారాయణ స్కూల్ గృహప్రవేశం మహోత్సవం



### పాలు పొంగించిన సామినేని ఉదయభాను , విమల భానుదంపతులు

జగ్గయ్యపేట , ప్రజాభూమి

జగ్గయ్యపేటపట్టణం, విజయవాడ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న నారాయణ స్కూల్ (సీబీయస్ ఈ సిలబస్) భవనంలో శనివారం గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, సామినేని విమల భాను దంపతులు శాస్త్రోక్తంగా పాలు పొంగించి నూతన పాఠశాల భవనంలోకి గృహప్రవేశం చేశారు.నూతన విద్యాసంస్థ ప్రారంభోత్సవ శుభసూచకంగా పాఠశాల ఆవరణలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యువ నేత సామినేని ప్రశాం త్, డాక్టర్ వినూత్న దంపతులు పాల్గొని సత్యనారాయణ స్వామి వారి వ్రతం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సామినేని ప్రసాద్ బాబు పాల్గొన్నారు.జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన సీబీయస్ ఈ విద్యావిధానాన్ని అందించడమే లక్ష్యంగా ఈ నూతన పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు యాజమాన్యం వారు తెలిపారు.



# జగ్గయ్యపేట మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతాం

### జగ్గయ్యపేట 22వ వార్డులో కోటి 55, లక్షల విలువైన అభివృద్ధి పనుల ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి

జగ్గయ్యపేట పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సి పాలిటీగా తీర్చిదిద్దుతామని, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. _జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టంగా 22వ వార్డులో రూ.1,55,10,000 విలువైన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారంఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగో పాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా విచ్చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ , 22వ వార్డు కౌన్సిలర్ గొట్టె నాగరాజు , ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.22వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మురుగు నీటి పారుదల వ్యవస్థ, ప్రజా సౌకర్యాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి పలు అభివృద్ధి పనులు మొత్తం రూ.1,55,10,000 వ్యయంతో పూర్తి చేయబడ్డాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం అని, ప్రతి వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు.ప్రజలు కోరిన ప్రతి అభివృద్ధి పనిని ప్రాధాన్యత ఆధారంగా పూర్తి చేస్తాం. జగ్గయ్యపేట పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మరిన్ని నిధులు తీసుకువచ్చి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. ప్రజల విశ్వాసమే నాకు అతిపెద్ద బలం ఎమ్మెల్యే రాజగోపాల్ పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర గారు మాట్లాడుతూజగ్గయ్యపేట మున్సిపాలిటీ చరిత్రలో ఒకే వార్డుకు రూ.1.55 కోట్లకు పైగా అభివృద్ధి పనులు మంజూరై, పూర్తికావడం ఇదే తొలిసారి. ఈ చారిత్రాత్మక విజయానికి కారణం ప్రియతమ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నాయకత్వం, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం, సేవా తత్వం అని అన్నారు.జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి భారీ నిధులను తీసుకువచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ కి జగ్గయ్యపేట ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. అలాగే ఈ పనుల అమలులో సమర్థవంతంగా పనిచేసిన మున్సిపల్ కమిషనర్ పి.వి.వి. డి. ప్రసాద్ , ఇంజినీరింగ్ అధికారులు మరియు మున్సిపల్ సిబ్బందికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. పట్టణంలోనిప్రతి వార్డును అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని చైర్మన్ రాఘవేంద్ర స్పష్టం చేశారు.మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో మున్సిపల్ శాఖ అత్యుత్తమ ప్రమాణాలతో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసింది. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడానికి మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉంది అన్నారు.22వ వార్డు కౌన్సిలర్ గొట్టె నాగరాజు మాట్లాడుతూ22వ వార్డు ప్రజల తరఫున ఈ అభివృద్ధి పనులను అందించిన ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ (తాతయ్య) కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేశారు. అలాగే ఈ పనుల అమలులో ఎల్లప్పుడూ అండగా నిలిచి, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వార్డు అభివృద్ధికి కృషి చేసిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 22వ వార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజలు అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్ కి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ కి, వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసింహారావు, వార్డు కౌన్సిలర్లు నకరికంటి వెంకట్ , సంగెపు బుజ్జి బాబు, ఈ ద్రి నరసింహారావు,తదితర వార్డు కౌన్సిలర్లు వార్డు ప్రముఖులు , మున్సిపల్ డి ఈ శివ కోటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.



## పదోన్నతులు

### జడ్పీ లో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి మరియు 26 మందికి ఆఫీస్ సబార్డినేట్లకు ల్యాబ్, లైబ్రరీ, రికార్డ్ అసిస్టెంట్ లు గా పదోన్నతి

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి డా.జె అరుణ, ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆనంద్ కుమార్ జిల్లా పరిషత్ పరిధిలో వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న వివిధ స్థాయిలలోని ఉద్యోగులకు గత పది రోజులుగా పెద్ద ఎత్తున ప్రమోషన్లను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈరోజు 2 జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా మరియు 26 మంది అటెండర్లకు ల్యాబ్ రికార్డ్ లైబ్రరీ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఉత్తర్వులు అందజేయడం జరిగింది.





## కొత్తపూడిలో ఉచిత ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ప్రారంభం

### నిర్వాహకుల సేవా సంకల్పం అభినందనీయం

### మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నంరూరల్/ ప్రజాభూమి

ప్రజా సేవే పరమావధిగా గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ముందు కు రావడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కొనియా డారు. మచిలీపట్నం రూరల్ మండలం కొత్తపూడి గ్రామంలో దివంగత చలమలశెట్టి సురేంద్రనాథ్ స్మారకార్థం వారి కుమారులు చలమలశెట్టి అనిల్, చలమలశెట్టి సునీల్ గార్లు గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆర్.ఓ. (R.O.) వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ముఖ్యాంశాలు ఇవే...మంత్రి కొల్లు రవీంద్ర మాటల్లో...సొంత లాభం కొంత మానుకొని పొరుగువానికి తోడుపడమన్న గురజాడ మాటలను నిజం చేస్తూ, తమ తండ్రిగారి జ్ఞాపకార్థం గ్రామానికి ఉచితంగా తాగునీటిని అందించాలని చలమలశెట్టి సోదరు లు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయం.ఈ ప్లాంట్ ద్వారా అందే స్వచ్ఛమైన నీరు కొత్తపూడిలోని ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది.ప్రజా సేవే లక్ష్యంగా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు ముందుకు సాగాలి. స్మరణ: దివంగత చలమలశెట్టి సురేంద్రనాథ్ గారి స్మారకార్థం.నిర్వాహకులు: చలమలశెట్టి అనిల్, చలమలశెట్టి సునీల్.లక్ష్యం: కొత్తపూడి గ్రామ ప్రజలందరికీ ఉచితంగా, నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీటి సరఫరా. నిర్వాహకుల సేవా సంకల్పాన్ని మనస్ఫూర్తిగా అభినందించిన మంత్రి కొల్లు రవీంద్ర.గ్రామస్తుల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ, రూపాయి ఖర్చు లేకుండా స్వచ్ఛమైన నీటిని అందిస్తున్న నిర్వాహకులకు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్,వాలిశెట్టి తిరుమలరావు,పంతం గజేంద్ర, కుంచె నాని దుర్గాప్రసాద్ స్థానిక నాయకులు, జనసేన, టిడిపి కూటమి ముఖ్య నేతలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామ రాజు ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

- జయంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఘనంగా నివాళులర్పించారు.శనివారం ఉదయం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల లు వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరంలో ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు, దేశభక్తి, త్యాగనిరతి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాయని అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం దేశ ప్రజలకు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత అల్లూరి సీతారామరాజు జీవితం నుంచి స్ఫూర్తి పొంది దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

వాయు కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛ మైన గాలి కోసం కృషి చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సైకిల్ పై ప్రయాణించి కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ పి పోతురాజు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి,



కలెక్టరేట్ ఏఓ రాధిక, సూపరింటెండెంట్ నెల్సన్ పాల్, కలెక్టరేట్ తహసిల్దార్ హరనాథ్, డిప్యూటీ తాసిల్దార్ నారాయణ, సుభాష్ తదితర కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళులర్పించారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677

# ఓటర్ల జాబితా సమగ్ర పునశ్చరణకు పౌరులంతా సహకరించాలి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు

**ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ఓటర్లందరితో కూడిన సమగ్ర జాబితా రూపకల్పనకు పౌరులందరూ స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సహకరించి తమ వివరాలను అందజేయాలనిప్రముఖ ప్రవచన కర్త, రాష్ట్ర ప్రభుత్వ "విద్యార్థుల నైతిక విలువల " సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం ఆయన తన గృహాన్ని సందర్శించిన బూత్ స్థాయి అధికారికి వివరాలు నింపిన తమ కుటుంబ సభ్యుల సర్ ఎన్ రోల్ మెంట్ ఫారాలను అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 15వ తేదీన ప్రారంభమైన ఈ ఓటర్ల జాబితాల సమగ్ర పునశ్చరణ మరియు నూతన నమోదు ప్రక్రియ ఈ నెల 14వ తారీకు వరకు కొనసాగుతుందని పౌరులందరూ తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలన్నింటినీ ఎలాంటి దాపరికం లేకుండా స్పష్టంగా అందజేయాలని కోరారు. దీనివల్ల అర్హులైన ఓటర్లను గుర్తించి, పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం అధికారులకు తేలికవుతుందని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పక్కాగా ఉన్నప్పుడే, రేపటి రోజున ఒక మంచి ప్రభుత్వాన్ని, సరైన ప్రజాప్రతినిధులను ఎంచుకునే అవకాశం ప్రజలకు లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ బృహత్తర



కార్యక్రమాన్ని ఒక ప్రధానమైన కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చాగంటి కోటేశ్వరరావు కోరారు. అధికారులు అందజేసిన ఎన్రోల్మెంట్ పత్రాలను సత్వరం పూర్తి చేసి తిరిగి ఇవ్వాలని, 'రేపు, ఎల్లుండి' అని నిర్లక్ష్యం చేస్తూ అధికారులను చుట్టూ తిప్పించకుండా వెంటనే ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. పౌరులు త్వరితగతిన స్పందించి సహకరిస్తేనే, ఎన్నికల సంఘం మరియు అధికారులు ఈ కార్యక్రమాన్ని అనుకున్న సమయానికి విజయవంతంగా పూర్తి చేయగలుగుతారని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగానే తాను కూడా ఈ రోజు తన కుటుంబ వివరాలన్నింటినీ పత్రంలో నమోదు చేసి అధికారులకు అందజేసినట్లు తెలియజేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఈ ప్రక్రియలో పౌరులందరూ తమ వంతు బాధ్యతగా ఎన్నికల సంఘానికి, ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అల్లూరి నేటి తరం యువతకు ఆదర్శం కావాలి : జిల్లా కలెక్టర్

**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమ, త్యాగ నిరతి నేటి తరం యువతకు ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ కోరారు.స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కాకినాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎంపి సానా సతీష్ బాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కౌడా చైర్మన్ తలాటం సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, ప్రజాప్రతినిధులు, క్షత్రియ సమాజ పెద్దలు స్థానిక నాగమల్లితోట జంక్షన్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి



పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ,భారత స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచిత పోరాటాలతో తెల్లదొరల గుండెల్లో నిద్రపోయి, మన్యం ప్రజల హక్కుల కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నిస్వార్థ త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అల్లూరి ఆదర్శంగా సమాజంలో ప్రతి పౌరుడికి హక్కులు కల్పించేందుకు, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాడు అడవులను అల్లూరి ఎలా సంరక్షించారో, నేటి తరం కూడా అదే స్ఫూర్తితో పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. అల్లూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత దేశ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ అల్లూరి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ, గిరిజనుల, ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరి దేశ స్వాతంత్ర్యానికి దిక్సూచిగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అల్లూరి ఆశయాలకు కట్టుబడి ఉందన్నారు. అమరావతిలో అల్లూరి చరిత్రను భావితరాలకు తెలియజెప్పేలా భూమిని కేటాయించడం, అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం'గా నామకరణం చేయడం అల్లూరి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. క్షత్రియ సామాజిక వర్గ సంక్షేమానికి, వారి సామాజిక సేవా కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటోందని, రాజకీయంగా కూడా పెద్దపీట వేస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేసారు. దేశ ప్రజల స్వేచ్ఛ కోసం ప్రణాలర్పించిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు నిరుపమాన త్యాగాన్ని జాతి ఎన్నటికీ మరువదని ఎంపి సానా సతీష్ బాబు, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ వి. సతీష్ కుమార్ స్థానిక నాయకులు, క్షత్రియ అసోసియేషన్ ప్రతినిధులు, నగర ప్రముఖులు, యువత, విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై దుష్ప్రచారాన్ని ఖండించిన జనసేన నేతలు

**ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్నట్లు తమకు అనిపిస్తున్న దుష్ప్రచారాన్ని నూజివీడు జనసేన నాయకులు ఖండించారు. నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణిబాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా బర్మా ఫణిబాబు మాట్లాడుతూ, వైసీపీ నాయకులు మరియు కొందరు సోషల్ మీడియా వర్గాలు గత కొంతకాలంగా కులాలు, వర్గాల మధ్య విభేదాలు సృష్టించే విధంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య బద్ధమైన మార్గాలను అనుసరించాల్సిందే తప్ప, వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని



పేర్కొన్నారు. విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియకుండానే దానిని కులాలకు ఆపాదిస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వైసీపీలోని కొందరు నాయకులు ప్రతి ఘటనను రాజకీయ కోణంలో చూస్తూ, కూటమి ప్రభుత్వం మరియు పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడం పరిపాటిగా మార్చుకున్నారని ఆరోపించారు.ఇటీవల కొందరు వ్యక్తులు కూడా వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఫణిబాబు విమర్శించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఆయన నిర్వహిస్తున్న శాఖ పనితీరు ప్రశంసలు అందుకుంటోందని పేర్కొన్నారు. జనసేన పార్టీ మరియు పార్టీ అధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేస్తే తగిన రాజకీయ ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. జనసేన వీరమహిళ నిట్ల ఉమామహేశ్వరి మాట్లాడుతూ, న్యాయస్థాన తీర్పులను గౌరవిస్తూ హక్కుల కోసం చట్టబద్ధమైన మార్గాల్లో పోరాడాలని అన్నారు.

వ్యక్తిగత దూషణలు, బెదిరింపు వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని పేర్కొన్నారు.నూజివీడు మండల జనసేన పార్టీ ఎస్సీ నాయకుడు మోచర్ల ఎలీషా మాట్లాడుతూ, సమాజంలో విద్వేషపూరిత వ్యాఖ్యలు పెరగడం ఆందోళనకరమని అన్నారు. సమస్యలను శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూజివీడు జనసేన నాయకులు బొబ్బిలి శ్రీకాంత్, వెంకటేశ్వర స్వామి కోవెల చైర్మన్ కస్తూరి రాము , సూరిశెట్టి శివ, వీరయ్య , మోచర్ల ఏలీషా, వీర మహిళలు నెట్ల ఉమామహేశ్వరి, కోట సుజాత, జక్కుల లక్ష్మి తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు..

# డీపీఆర్వోగా పదోన్నతి పొందిన దుర్గాప్రసాద్‌కు జర్నలిస్టుల ఘన సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**

జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో)గా పదోన్నతి పొందిన సి.హెచ్. దుర్గాప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఏలూరు జిల్లా జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. స్థానిక సమాచార శాఖ కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఏలూరు జిల్లాలో సుదీర్ఘకాలంగా సమాచార శాఖలో సేవలందిస్తున్న దుర్గాప్రసాద్ అసిస్టెంట్ పౌర సంబంధాల అధికారి (ఏపీఆర్వో) స్థాయి నుంచి జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో)గా పదోన్నతి పొందడం పట్ల జిల్లా



వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన జర్నలిస్టు నాయకులు, దుర్గాప్రసాద్ ఎల్లప్పుడూ జర్నలిస్టులను కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించారని కొనియాడారు. అర్ధరాత్రి వేళల్లో కూడా జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ, అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, ప్రభుత్వ పథకాల సమన్వయంలో విశేష కృషి చేశారని గుర్తు చేశారు. తన సేవా భావం,అందరితో కలిసిమెలిసి పనిచేసే తీరుతో జర్నలిస్టుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తనపై చూపిన అభిమానానికి జర్నలిస్టులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు ఎప్పటిలాగే అందుబాటులో ఉంటూ, సమాచార శాఖ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎస్ డి జబీర్, వై వి హరీష్, ఏపీబీజేఏ అధ్యక్షులు పి నారాయణ రావు,సీనియర్ జర్నలిస్టులు కే సోమశేఖర్, దర్శి సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్ ప్రతాప్, వి. జయరాం, డి దొరబాబు, సతీష్,కోటే శామ్యూల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గాప్రసాద్ ని ఘనంగా సత్కరించారు.

# పాలకొల్లులో ఘనంగా అల్లూరి జయంతోత్సవం

- ఆక్వా రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు దంపతులకు ఘన సత్కారం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ వర్మ,నిమ్మల

**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతోత్సవం, మరియు ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు సుశీల దంపతులకు ఘన సత్కారం సత్కార కార్యక్రమం శనివారం స్థానిక క్షత్రియ సంక్షేమ పరిషత్తు కళ్యాణ మండపంలో చేకూరి సూరిబాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఏపీ రాష్ట్ర జలవనర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూఅల్లూరి దేశభక్తి అందరికీ ఆదర్శం కావాలి అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా భీమవరంలో ఇరవై అడుగుల అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. పీఎం నరేంద్ర మోడీ రాబోయే కాలంలో దేశాన్ని ప్రపంచ విశ్వగురుగా నిలుపు తారని ఆశ భావం వ్యక్తం చేశారు.అల్లూరి సీతారామరాజు జీవితం అందరికీ ఆదర్శంగా కావాలన్నారు. ఆయన పోరాట పటిమని పెంపొందించుకుంటూ దేశభక్తి, ఆయన త్యాగం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పాలకొల్లులో మంత్రి నిమ్మ ల రామానాయుడు ప్రజా సేవలో మొదటి ర్యాంక్ పొందారని సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా చెప్పారు అని తెలిపారు. గాంధీ భగవాన్ రాజు కష్టాల్లో ఉన్నవారిని సైతం ఆదుకుంటూ, మరో వైపు ఆక్వా రైతులకు పెద్ద ఎత్తున అండగా నిలుస్తున్నారు అని తెలిపారు. ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు త్యాగాలను పోరాటాలను భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ఆయన స్ఫూర్తి ప్రతి గ్రామానికి ఇంటింటికి తెలియజేయాలని ఉద్దేశంతో 125వ జయంతి 125 రోజులు చేసామని తెలిపారు. ఆయన విగ్రహాన్ని పాలకొల్లు నడిబొడ్డున మాజీ ఎంపీ అశోక్ గజపతిరాజు చే ప్రారంభించడం జరిగిందన్నారు తన గెలుపులో క్షత్రియుల ప్రధాన పాత్ర ఎంతో ఉందని తెలిపారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ కాస్మో కల్చరల్ క్లబ్ ద్వారా ఎన్నో సేవలందించడం అభినందనీయమన్నారు. గాంధీ రాజు కష్టపడి పనిచేసే వ్యక్తిని ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ అడ్డు పడే మనస్తత్వం కల వ్యక్తి అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఆక్వా రైతులకు అండగా ఉంటుందని, ఆక్వా రైతులకు ఎన్నో రాయితీలు కల్పించడం జరిగిందని అదేవిధంగా రైతులకు మినిమం సపోర్ట్ ప్రైస్ ఇచ్చే విషయం సాధ్యాసాధ్యాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మాజీ మంత్రి కనుమ బాపిరాజు మాట్లాడుతూ బ్రిటిష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు జయంతి రోజున రైతుల కోసం కష్టపడే గాంధీ రాజు దంపతులకు సన్మానం జరగడం అభినందనీయమన్నారు. ఆక్వా రైతులకు మినిమం సపోర్ట్ ప్రైస్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మంత్రి రామానాయుడు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ అల్లూరి సేవలకు గుర్తుగా మంత్రి నిమ్మల నేతృత్వంలో పట్టణ నడిబొడ్డులో అల్లూరి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, చేగొండి హరిరామ జోగయ్య సూచన మేరకు అల్లూరి సీతారామరాజు పేరు పై ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రితో పాటు మొదటి నుంచి కూడా జి



రామలక్ష్మణుల కలిసిమెలిసి ఉండడం జరుగుతుందని భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగుతామని తెలిపారు. అల్లూరి స్ఫూర్తిగా సేవా కార్యక్రమంలు మరింత విస్తరిస్తూ ముందుకు పోతామన్నారు.

గాంధీ భగవాన్ రాజు, సుశీల దంపతులకు ఘనసత్కారం:: అల్లూరి సీతారామరాజు జయంతోత్సవం సందర్భంగా ఆక్వా రైతు రాష్ట్ర సంఘ అధ్యక్షుడు, కాస్మో కల్చరల్ క్లబ్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, సుశీల దంపతులను కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అదేవిధంగా వచ్చిన ముఖ్య అతిథులను కూడా సత్కరించి, అల్లూరి సీతారామరాజు కాపర్ విగ్రహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, బిజెపి నాయకుడు ఉన్నమట్ల కపర్ధి, జనసేన నాయకుడు బోనం చినబాబు, ఎం తులసి రాంబాబు, కె. వి. కృష్ణ వర్మ, కె. వి రామకృష్ణంరాజు, వివి సోమరాజు, బిహెచ్ విశ్వనాథరాజు, సిహెచ్ వెంకటేశ్వర వర్మ, డిటిడిసి బాబు, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, ఆర్ సత్యనారాయణ రాజు, పి సత్యనారాయణ రాజు, కె రఘురాం కృష్ణంరాజు, ఆర్ రామరాజు, కెవి సీతారాం, చెగొండి సూర్య ప్రకాష్, కారుమూరు నరసింహారావు, తదితరులు పాల్గొని మాట్లాడారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం రవాణాపై విజిలెన్స్ దాడి

### 2570 కేజీల బియ్యం, మినీ వ్యాన్ స్వాధీనం – ఇద్దరు అరెస్టు.



**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముఠాపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడి చేసి భారీగా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ సీఐ నాగ వెంకటరాజు తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం, రెవెన్యూ అధికారులతో కలిసి ఆలమూరు మండలం మోదుకుర్రు––నర్సిపూడి రహదారిపై తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఓ మినీ వ్యాన్‌ను ఆపి పరిశీలించగా, అందులో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 50 బస్తాల్లో ఉన్న 2,570 కేజీల రేషన్ బియ్యం గుర్తించారు. సుమారు రూ.1,18,220 విలువైన బియ్యంతో పాటు మినీ వ్యాన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నాయుడు సత్య వెంకట శ్రీనివాస్, మచ్చా రాముడు అనే ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ నాగ వెంకటరాజు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం, వాహనం, నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఆలమూరు పోలీసులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. పేదల కోసం ఉద్దేశించిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం శోభనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయవాడకు చెందిన విశ్రాంత పోస్టుమాన్ రామచంద్రరావు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత 20 సంవత్సరాలుగా పాఠశాలలకు విద్యా సామగ్రి అందిస్తూ సేవలం దిస్తున్న రామచంద్రరావును ఎస్ఎంసీ చైర్మన్ దాసరి రామ్‌ప్రసాద్, ఉపాధ్యాయురాలు సుధారాణి ప్రధానోపాధ్యాయురాలు యామినీ కృష్ణప్రియ కృతజ్ఞతలు తెలిపారు.

## ఫెర్రీ వేలంపాట 8వ తేదీకి వాయిదా



**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం ఫెర్రి రేవు వేలంపాట ఈనెల ఎనిమిదో తేదీ వాయిదా పడింది. ఫెర్రీ రేవు వేలంపాట కోసం అబ్బిరాజుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం మధ్యాహ్నం ఈ ఓపిఆర్డి, ఇంచార్జ్ ఎంపీడీవో జెడివి ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అయితే పంటి డిపాజిట్, అడ్వాన్స్ అగ్రిమెంటు ఇవ్వాలని అధికారులు షరతు విధించారు. దీంతో వేలం పాటకు ఎవరు ముందుకు రాలేదు. దీంతో వేలంపాటఈ నెల ఎనిమిదో తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపిడిఓ ప్రసాద్ ప్రకటించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార శాఖ ఏలూరు జిల్లా సహకార అధికారి అరిమల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, భారత సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా నూజివీడు విభాగ సహకార అధికారి రవికుమార్ సూచనలతో శనివారం ఆగిరిపల్లి మండలంలోని ఆగిరిపల్లి, ఈదులగూడెం, సూరవరం, అడవినెక్కలం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులకు "గ్రామీణ పేదరిక నిర్మూలనలో సహకార సంఘాల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహకార ఇన్‌చార్జి శ్రీకృష్ణ, ఆగిరిపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ పలగాని గంగాధర్, ఉపాధ్యాయులు, మండలంలోని సహకార సంఘాల సీఈవోలు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని కనసానపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్ఐ నాయక్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.10,600 నగదును స్వాధీనం చేసుకున్నామని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

## రేవుపాట కాలపరిమితి ముగిసినా ఆగని పడవల అక్రమ రాకపోకలు

–లక్షల రూపాయలు ప్రభుత్వా ఆదాయానికి గండి






ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఫెర్రీ గోదావరి రేవు వేలంపాట కాల పరిమితి ముగిసినదని, మళ్ళీ వేలం పాట పెట్టేవరకు ప్రయాణికులను చేరవేసే పడవలు/లాంచీలు ప్రయాణాలు అనుమతించబోమని పశ్చిమ గోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం గ్రామపంచాయతీ అధికారులు ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ కొందరు అనధికారికంగ లాంచీల ద్వారా ప్రయాణికులను చేరవేస్తున్నారు. దీనివల్ల ఫెర్రీ ఆదాయం ప్రభుత్వానికి రాకుండా గండి పడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫెర్రీ వేలం పాట గడువు జూన్ 30 తో ముగిసింది. 30 వ తేదీ కి ముందే వేలంపాట పెట్టాల్సి ఉన్న నాలుగో తేదీ వరకు నిర్వహించలేదని పలువురు నుంచి విమర్శలు వెళ్ళు వెత్తు తున్నాయి . నాలుగో తేదీని కూడా వేలంపాటకు ఎవరూ రాలేదు.. ఇదే పరిస్థితి కొనసాగితే లక్షలాది రూపాయలు ప్రభుత్వం కు నష్టం వచ్చే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. కావున వెంటనే ఫెర్రీ వేలం పాట తక్షణమే నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి




ఆగిరిపల్లి మండలంలోని సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే సాధారణ టీకాల కార్యక్రమంలో భాగంగా శనివారం అర్హులైన చిన్నారులకు ధనుర్వాతం, న్యుమోనియా, విరేచనాలు, తట్టు, రూబెల్లా, జపనీస్ మెదడు వాపు వంటి వ్యాధులు రాకుండా నివారణ టీకాలు వేశామని వైద్యాధికారి డాక్టర్ మంజులాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన 55 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. అలాగే సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలు వర్షాకాలంలో జ్వరం, విరేచనాలు, వాంతులు, దగ్గు, జలుబు వంటి కాలానుగుణ వ్యాధుల లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు. నివారణ చర్యలు పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ మంజులాదేవి పేర్కొన్నారు.

## జనసేన పార్టీ పదవుల కోసం దరఖాస్తుల వెల్లువ

- రామచంద్రపురం ఇంచార్జీ పదవికి నాగేంద్ర దరఖాస్తు.
- పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణకు విశేష స్పందన.



కాజులూరు

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పించే లక్ష్యంతో చేపట్టిన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే అమలాపురం పార్లమెంటు పరిధిలోని పార్టీ పదవుల కోసం ఆశావాహులు వేలాది మంది తమతమ అర్హతకు మించి వేలాది దరఖాస్తులు పార్లమెంటు ఇంచార్జీ పంచకర్ల రమేష్ బాబుకు అందజేశారు. అయితే శనివారం సాయంత్రంతో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ముగియనున్న నేపథ్యంలో శనివారం ఒక్కరోజే బారులుతీరి దరఖాస్తులు ఇచ్చేందుకు పోటీపడ్డారు. ఈనేపథ్యంలో అమలాపురం పార్లమెంట్ పరిధిలో అమలాపురం ఎర్రవంతెన సమీపంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి తమ దరఖాస్తులను అందజేశారు. దీంతో పదవుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గంటల తరబడి క్యూలలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే మళ్ళీ ఆదివారం సాయంత్రం వరకు గడువు పొడిగించడంతో మరింతమంది ఆశావాహులు పెరగనున్నారు. ఇది ఇలా ఉండగా కాజులూరు మండలం బందనపూడి గ్రామ మాజీ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ కుమారుడు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ భారీస్థాయిలో తన అనుచరులతో వాహనాలు మీద తరలి వెళ్ళారు. దీంతో అమలాపురం తరలి వెళ్లిన వాహనాలకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, రామచంద్రపురం ఇంచార్జీ పోలిశెట్టి చంద్ర శేఖర్, జనసేన యువనేత నాగేంద్ర ప్రసాద్ ఫోటోలతో ఉన్న జనసేన జెండాలు ఇక్కడ సూపరులను ఆకట్టుకున్నాయి . దీంతో అమలాపరం పార్లమెంట్ ఇన్చార్జి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు నాగేంద్ర ప్రసాద్ తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పదవికి తాను దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అయితే తనకు పదవి ముఖ్యం కాదని తమ అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో తాను దరఖాస్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం తనకు అవకాశం కల్పిస్తే తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయసాధకోసం తనవంతుగా పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు అంకితమై పనిచేస్తానని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు.

## స్వామి వివేకానంద బోధనలు మానవాళికి మార్గదర్శకం

### మంత్రి సుభాష్ వాసంశెట్టి సత్యం



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

భారత ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, యువతకు శాశ్వత స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా మంత్రి సుభాష్ వాసంశెట్టి సత్యం స్థానిక శివాలయం వీధిలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాకుండా, యువశక్తిని మేల్కొలిపిన మహత్తర జాతీయవేత్త అని కొనియాడారు. ఆయన బోధించిన దేశభక్తి, సేవాభావం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మానవతా విలువలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించవద్దు అనే స్వామి వివేకానంద సందేశం ప్రతి యువకుడికి జీవితాంతం స్ఫూర్తిగా నిలుస్తుందని మంత్రి అన్నారు. యువత తమలోని అపారమైన శక్తిని గుర్తించి, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

భారతీయ సంస్కృతి, సనాతన విలువలను ప్రపంచ వేదికపై గర్వంగా చాటిన మహనీయుడిగా స్వామి వివేకానంద చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని మంత్రి తెలిపారు. ఆయన ఆశయాలను అనుసరిస్తూ సేవా భావంతో, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, ఎస్ కె పీ పీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గణేష్ శర్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కట్ట నాగేశ్వరరావు, దంగేటి గౌరీ శంకర్, అల్లం శ్రీను, దిగుమర్తి వీరబాబు, ఏసుదాసు, వాసంశెట్టి చంద్రశేఖర్, బొండా వెంకన్న, బొండా వెంకట నరసింహ నాయుడు, రవ్వా భూషణం తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి ఆశయాలు చిరస్మరణీయం

### రంగాకు మంత్రి సుభాష్ ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

దివంగత ప్రజానేత వంగవీటి మోహనరంగా 79వ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలో వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడిన ధైర్యవంతుడైన నాయకుడిగా వంగవీటి మోహనరంగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల పట్ల అంకితభావం, నిబద్ధత, సేవా తపన కలిగిన నాయకుడిగా వంగవీటి మోహనరంగా పేరు చిరకాలం గుర్తుండిపోతుందని మంత్రి అన్నారు. యువత సమాజ సేవలో ముందుండి, ప్రజల కోసం పనిచేయాలనే స్ఫూర్తిని ఆయన జీవితం అందిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వంగవీటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## నాటే ప్రతీ మొక్క సృష్టికి ఊపిరే.-సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఈ సృష్టిని కాపాడే పనిలో భాగంగా మన చేతులతో నాటే ప్రతి మొక్క భావితరాలకు ఒక జీవం ఊపిరి ఆశ వంటిదని సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికారిక ఆదేశాలు మేరకు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కోర్టు ప్రాంగణం పరిసర ప్రాంతంలో ఆయన న్యాయ వాదులుతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, ఏ డీజే కోర్టు ఏవో బి.రామారావు. రామచంద్రపురం బార్ అసోసియేషన్, అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు, నీలం మధుసూదనరావు సహాయ కార్యదర్శి కె.వి సత్యవాణి స్పోర్ట్స్ అండ్ కల్చర్ కార్యదర్శి వెలగల నరేందర్ కుమార్ రెడ్డి మాజీ అధ్యక్షులు పిల్లి మురళీ మోహన వెంకటరమణ కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాదు సీనియర్ న్యాయవాదులు సూరంపూడి గంగాధరం, కముజు సూర్యనారాయణ, దొమ్మలపాటి సత్యనారాయణ, భరత్, విటల్,మహిళా న్యాయవాదులు పి జానకి, డి.దుర్గ భవాని, నందిక కళ్యాణి, ఆనాల దుర్గ భవాని, వనిత పాల్గొన్నారు

## జెండా ఆవిష్కరణలో కోలంక సోసైటి అధ్యక్షులు వెంకట నరసింహా నాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కోపరేటివ్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో కాకినాడ డిసీసీబి వద్ద నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కోలంక సొసైటీ చైర్మన్ బొండా వెంకట నరసింహ నాయుడు హాజరయ్యారు. గతనెల 29 నుంచి ఈ నెల 6. తారీకు వరకు నిర్వహించే కోఆపరేటివ్ వారోత్సవాలు జరుపుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ కోపరేషన్ సెంట్రల్ గవర్నమెంట్ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా శనివారం కాకినాడ డిసిసిబి కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న,డిసిసిబి సిఈఓ ప్రవీణ్,డి సి ఓ శ్రీనివాస్ రెడ్డి డిసిసిబి సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మంత్రి సుభాష్ భూమిపూజ.



ప్రజా భూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో రూ.73.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో రహదారుల అభివృద్ధి, పట్టణ సుందరీకరణలో భాగంగా సెంట్రల్ డివైడర్ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం వంటి ప్రజలకు ఉపయోగపడే ఐదు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గత రెండేళ్లలో రామచంద్రపురం పట్టణంలో రూ.50 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ఆర్ రాజు, మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, అధికారులు కూటమి పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నూజివీడులో బజాజ్ ఎలక్ట్రికల్ చేతక్ షోరూమ్ ప్రారంభించిన డీఎస్పీ

## ప్రజాభూమి నూజివీడులో బజాజ్ ఎలక్ట్రికల్ చేతక్ షోరూమ్ ప్రారంభించిన డీఎస్పీ



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

పర్యావరణ అనుకూల రవాణా రంగాన్ని మరింత వేగవంతం చేసే దిశగా, వరుణ్ మోటార్స్ పనిచేస్తుందని నూజివీడు డిఎస్పి ప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం నూజివీడు పట్టణంలో గల బాలానగర్లో వరుణ్ బజాజ్ చేతక్ ఎలక్ట్రికల్ వాహన షోరూంను డిఎస్పీ చేతుల మీదుగా వరుణ్ బజాజ్ సంస్థ లాంఛనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, ప్రైవేట్ లిమిటెడ్, నూజివీడులో తన సరికొత్త, ప్రత్యేకమైన చేతక్ ఎలక్ట్రిక్ షోరూము అధికారికంగా ప్రారంభించిందని న్నారు. ఈ అత్యాధునిక సదుపాయం ఈ ప్రాంతంలోని పర్యావరణ స్పృహ కలిగిన ప్రయాణికులకు ఎలక్ట్రిక్ వాహన ప్రియులకు సరికొత్త ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించడానికి వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడింది. బజాజ్ సంస్థకు చెందిన ఐకానిక్ బ్రాండ్, చేతక్ ఎలక్ట్రిక్ యొక్క క్లాసిక్ మరియు మోడ్రన్ వాహనాల శ్రేణిని ఇక్కడ ప్రదర్శించనున్నారు.

ప్రారంభోత్సవ వేడుక ముఖ్యాంశాలుఈ కార్యక్రమానికి పలువురు విశిష్ట అతిథులు, కంపెనీ యాజమాన్యం మరియు ఆటోమొబైల్ ప్రియులు హాజరయ్యారు:ముఖ్య అతిథి: శ్రీ కె వి వి ఎన్ వి ప్రసాద్ , డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీ ఎస్పీ) – వీరు ఈ నూతన సదుపాయాన్ని అధికారికంగా ప్రారంభించారు. అతిథులుగా రవితేజ (సేల్స్ ఏరియా సేల్స్ మేనేజర్ – ఏపీ )సుధీర్ (సర్వీస్ ఏరియా సేల్స్ మేనేజర్ – ఏపీ )వరుణ్ మోటార్స్ సీనియర్ లీడర్ షిప్ కె వి రామారావు (బిజినెస్ హెడ్ కృష్ణా ఉ పశ్చిమ గోదావరి) శ్రీ డి సుధాకర్ (జనరల్ మేనేజర్ సేల్స్– చేతక్ కృష్ణా పశ్చిమ గోదావరి డివిజన్) జయ విజయ్ (జనరల్ మేనేజర్ సర్వీస్ కృష్ణా బజాజ్ చేతక్)ఈ విస్తరణ ఆంధ్రప్రదేశ్ పర్యావరణ అనుకూల హరిత రవాణాను వేగవంతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు." శ్రీ వి ప్రభు కిషోర్ (చైర్మన్) ఉ శ్రీ వరుణ్ దేవ్ (మేనేజింగ్ డైరెక్టర్), వరుణ్ గ్రూప్ఈ విస్తరణ ఆంధ్రప్రదేశ్ పర్యావరణ అనుకూల హరిత రవాణాను వేగవంతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. వి ప్రభు కిషోర్ (చైర్మన్) ఉ శ్రీ వరుణ్ దేవ్ (మేనేజింగ్ డైరెక్టర్),ప్రజల సందర్శనార్థం అధికారికంగా తెరవబడింది. హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా ప్రతినిధులు, ఆటోమొబైల్ జర్నలిస్టులు, డిజిటల్ క్రియేటర్లు మరియు స్థానిక ప్రజలకు వరుణ్ గ్రూప్ మరియు చేతక్ నూజివీడు బృందం తమ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తోంది. మనమందరం కలిసి హరిత భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్న వేళ, మీ అపారమైన మద్దతు మరియు ఉనికి ఈ మైలురాయిని నిజంగా గుర్తుండిపోయేలా చేశాయి. మీకు అత్యుత్తమ ఎలక్ట్రిక్ మొబిలిటీ అనుభవాన్ని అందించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాము. ఈ రోజే మా షోరూమ్ని సందర్శించండి, మాతో కలిసి హరిత భవిష్యత్తు వైపు ప్రయాణించండనీ షోరూం సిబ్బంది కోరారు. నూజివీడు పర్యావరణ అనుకూల రవాణా రంగాన్ని మరింత వేగవంతం చేసే దిశగా, వరుణ్ మోటార్స్ పనిచేస్తుందని నూజివీడు డిఎస్పి ప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం నూజివీడు పట్టణంలో గల బాలానగర్లో వరుణ్ బజాజ్ చేతక్ ఎలక్ట్రికల్ వాహన షోరూంను డిఎస్పీ చేతుల మీదుగా వరుణ్ బజాజ్ సంస్థ లాంఛనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, ప్రైవేట్ లిమిటెడ్, నూజివీడులో తన సరికొత్త, ప్రత్యేకమైన చేతక్ ఎలక్ట్రిక్ షోరూము అధికారికంగా ప్రారంభించిందని న్నారు. ఈ అత్యాధునిక సదుపాయం ఈ ప్రాంతంలోని పర్యావరణ స్పృహ కలిగిన ప్రయాణికులకు ఎలక్ట్రిక్ వాహన ప్రియులకు సరికొత్త ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించడానికి వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడింది. బజాజ్ సంస్థకు చెందిన ఐకానిక్ బ్రాండ్, చేతక్ ఎలక్ట్రిక్ యొక్క క్లాసిక్ మరియు మోడ్రన్ వాహనాల శ్రేణిని ఇక్కడ ప్రదర్శించనున్నారు.

ప్రారంభోత్సవ వేడుక ముఖ్యాంశాలుఈ కార్యక్రమానికి పలువురు విశిష్ట అతిథులు, కంపెనీ యాజమాన్యం మరియు ఆటోమొబైల్ ప్రియులు హాజరయ్యారు:ముఖ్య అతిథి: శ్రీ కె వి వి ఎన్ వి ప్రసాద్ , డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీ ఎస్పీ) – వీరు ఈ నూతన సదుపాయాన్ని అధికారికంగా ప్రారంభించారు. అతిథులుగా రవితేజ (సేల్స్ ఏరియా సేల్స్ మేనేజర్ – ఏపీ )సుధీర్ (సర్వీస్ ఏరియా సేల్స్ మేనేజర్ – ఏపీ )వరుణ్ మోటార్స్ సీనియర్ లీడర్ షిప్ కె వి రామారావు (బిజినెస్ హెడ్ కృష్ణా ఉ పశ్చిమ గోదావరి) శ్రీ డి సుధాకర్ (జనరల్ మేనేజర్ సేల్స్– చేతక్ కృష్ణా ఉ పశ్చిమ గోదావరి డివిజన్) జయ విజయ్ (జనరల్ మేనేజర్ సర్వీస్ కృష్ణా బజాజ్ ఉ చేతక్)ఈ విస్తరణ ఆంధ్రప్రదేశ్ పర్యావరణ అనుకూల హరిత రవాణాను వేగవంతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు." శ్రీ వి ప్రభు కిషోర్ (చైర్మన్) శ్రీ వరుణ్ దేవ్ (మేనేజింగ్ డైరెక్టర్), వరుణ్ గ్రూప్ఈ విస్తరణ ఆంధ్రప్రదేశ్ పర్యావరణ అనుకూల హరిత రవాణాను వేగవంతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. వి ప్రభు కిషోర్ (చైర్మన్) ఉ శ్రీ వరుణ్ దేవ్ (మేనేజింగ్ డైరెక్టర్),ప్రజల సందర్శనార్థం అధికారికంగా తెరవబడింది. హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా ప్రతినిధులు, ఆటోమొబైల్ జర్నలిస్టులు, డిజిటల్ క్రియేటర్లు మరియు స్థానిక ప్రజలకు వరుణ్ గ్రూప్ మరియు చేతక్ నూజివీడు బృందం తమ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తోంది. మనమందరం కలిసి హరిత భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్న వేళ, మీ అపారమైన మద్దతు మరియు ఉనికి ఈ మైలురాయిని నిజంగా గుర్తుండిపోయేలా చేశాయి. మీకు అత్యుత్తమ ఎలక్ట్రిక్ మొబిలిటీ అనుభవాన్ని అందించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాము. ఈ రోజే మా షోరూమ్ని సందర్శించండి, మాతో కలిసి హరిత భవిష్యత్తు వైపు ప్రయాణించండనీ షోరూం సిబ్బంది కోరారు.